తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM fb.com/vaartha

నల్లగొండ

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

5-10-2022 బుధవారం సంపుటి : 28
సంచిక : 246, పేజీలు : 10+4 వెల : 6.50







# నేడే బిఆర్ఎస్ ఆవిర్భావం



## జాతీయ రాజకీయాల్లోకి కెసిఆర్ ఎంట్రీ

### తెలంగాణ భవన్‌లో నేతలతో విస్తృత భేటీ

### కొత్త పార్టీ జెండా, అజెండా ఖరారు

### హాజరవుతున్న కుమారస్వామి, ప్రభృతులు

### తమిళనాడు నుంచి వచ్చిన ఎంపి, ఎమ్మెల్యేలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్4:** తెలంగాణలో అధికార గులాబి పార్టీలో బుధవారం కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. ఉద్యమ పార్టీగా ఆవిష్కరించిన టిఆర్ఎస్ దసరా పర్వదినాన జాతీయ రాజకీయాల్లో ప్రవేశంచనుంది. దసరా రోజున మధ్యాహ్నం టిఆర్ఎస్‌ను పేరుతో జాతీయ పార్టీగా మార్చేందుకు రంగం సిద్దవమైంది. ప్రస్తుతం ఉన్న టిఆర్ఎస్ పార్టీ పేరును భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్)గా మారుస్తూ అధికారికంగా ప్రకటన వెలువడనుంది. ముహూర్తం ప్రకారం మధ్యాహ్నం 1.19 నిమిషాలకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేతుల మీదుగా నూతన పార్టీ పేరు ఖరారు కానుంది. బిఆర్ఎస్ పేరు ప్రకటనకు ముందు ≫2



## శుభాకాంక్షలు

విజయదశమి పర్వదినం సందర్భంగా
మా పాఠకులు, ప్రకటనకర్తలు,
ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు
శుభాకాంక్షలు

-డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు**

దసరా పండుగ సందర్భంగా బుధవారం 'వార్త' కార్యాలయానికి సెలవు. గురువారం సంచిక వెలువడదు. పునర్దర్శనం ఏడవ తేదీ శుక్రవారం.

### అవార్డులు పొందిన మున్సిపాలిటీలకు

# రెండేసి కోట్లు

### జపాన్, సింగపూర్‌లకు స్టడీటూర్లు

### పురపాలక మంత్రి కెటిఆర్



**హైదరాబాద్, అక్టోబరు 4 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అద్భుతంగా పురోగతి సాధిస్తున్న గ్రామాలు, పట్టణాలను ప్రోత్సాహించాల్సిన బాధ్యత మనపై ఉందని రాష్ట్ర పురపాలక, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. మంగళవారం ఎంసిహెచ్ఆర్‌డిలో స్వచ్ఛ్ సర్వేక్షణ్ అవార్డులు-2022 సాధించిన పురపాలికల ప్రజాప్రతినిధులు, కమిషనర్ల అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి కెటిఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ స్వచ్ఛ్ సర్వేక్షణ్ అవార్డులు సాధించిన వారిని అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో మరింత ముందుకు పోవాలన్నారు. దేశంలో అత్యధికంగా అవార్డులు సాధించి రెండవ స్థానంలో తెలంగాణ నిలిచిందన్నారు. ఈ అవార్డులు సాధించేందుకు కింది స్థాయిలో ఉన్న పారిశుధ్య కార్మికురాలి నుంచి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వరకు అందరూ కలిసి ఒకే రకమైన ఆలోచన విధానంలో పనిచేయడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. జాతీయ స్థాయిలో ఇంత గొప్ప గుర్తింపు లభించిందన్నారు. 20 ఉత్తమ్ గ్రామల్లో 19 తెలంగాణాలోనే ఉన్నాయని కేంద్రం చెబుతుందన్నారు. పట్టణాలకు అవార్డులు ప్రకటిస్తే దేశంలో రెండో స్థానంలో తెలంగాణలో నిలిచింది. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లోకెల్లా అత్యుత్తమైన రాష్ట్ర తెలంగాణ కేంద్రమే చెబుతుందన్నారు. కానీ ఇక్కడ పరిపాలన సరిగా లేదని అబద్దాలు చెబుతుంది కూడా కేంద్రంలోని నాయకులే అన్నారు. ఇలాంటి అర్ధరహిత విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఒకవైపు అవార్డులు, రివార్డులతో పాటు ప్రజలు ప్రశంసలు వస్తున్నాయన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల విధులను నిర్ణయించడం, నిధులు మంజూరు చేయడం వల్లనే ఇంత ప్రగతి సాధ్యమైందన్నారు. ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీలో నర్సరీ ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఈ రోజు తెలంగాణలో పట్టణాలు, గ్రామాలు గొప్పగా మారాయన్నారు. స్థానిక సంస్థలు 50శాతం రిజర్వేషన్ వల్ల ఎంతో మంది అద్భుతమైన మహిళా నాయకులు ≫2

### 'మునుగోడు'ను

# జల్లెడ పట్టండి

### ఉప ఎన్నికల తర్వాత టిఆర్ఎస్ ఔట్

### ఓటుకు రూ.30వేలిచ్చి గెలవాలని కెసిఆర్ కుట్ర

### టెలికాన్ఫరెన్స్‌లో బండి సంజయ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్4:** మునుగోడు ఉప ఎన్నికల తర్వాత టిఆర్ఎస్ కనుమరుగు కాబోతుందని, బిజెపి గెలుపు ఎప్పుడో ఖాయమైందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా మునుగోడు ఉప ఎన్నికపై చర్చ జరుగుతోందని, ఓటుకు రూ.30వేలు పంచి గెలవాలని టిఆర్ఎస్ చూస్తోందని ఆరోపించారు. మునుగోడు ఎన్నికల నేపథ్యంలో పార్టీ నేతలను సన్నద్ధం చేసే క్రమంలో బండి సంజయ్ మంగళవారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. మునుగోడు ఎన్నికల స్టీరింగ్ కమిటీ చైర్మన్ వివేక్ వెంకటస్వామి,పార్టీ రాష్ట్ర ≫2


Azadi Ka Amrit Mahotsav

అందరికీ నమ్మకమైన సులభ సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ



"ఆరోగ్యవంతమైన భారతదేశం కోసం స్వాతంత్రోత్సవ అమృత కాలంలో అందరికీ అత్యుత్తమ చికిత్సపై భరోసా కల్పించాలన్నది దేశ సంకల్పం. అందుకే నేటి భారత ప్రభుత్వ ఆరోగ్య నినాదం అందరికీ ఆరోగ్యం."

- నరేంద్ర మోదీ

**అందరికీ ఆధునిక ఆరోగ్య సదుపాయాలు**

- ఎనిమిదేళ్లలో 'ఎయిమ్స్'ల సంఖ్య 8 నుంచి 23కి పెరిగింది; వైద్య కళాశాలలు 387 నుంచి 648కి పెరిగాయి; వైద్య విద్య సీట్లు 82 వేల నుంచి 1.6 లక్షలకు పెరిగాయి.
- జాతీయ వైద్య కమిషన్ ఏర్పాటుతో వైద్యరంగానికి ఎంతో ప్రయోజనం కలిగింది.
- గ్రామాలు, పట్టణాల్లో లక్షలాది ఆరోగ్య-శ్రేయో కేంద్రాల ప్రారంభంతో పౌరులకు ఆరోగ్య సంరక్షణ సౌలభ్యం కలిగింది.

**అందరికీ సులభతర చికిత్స-అందుబాటు ధరలలో మందులు**

- ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జనారోగ్య యోజన ద్వారా ఏటా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల దాకా ఉచిత చికిత్సతో 50 కోట్ల మందికి పైగా పేదలు లబ్ధి పొందుతున్నారు.
- దేశంలో 8700లకు పైగా జనౌషధి కేంద్రాల నుంచి ప్రజలకు అందుబాటు ధరలలో నాణ్యమైన మందులు; కొన్నేళ్లుగా ఆపన్నులకు రూ.15000 కోట్ల దాకా ఆదా

**వ్యాధి నిరోధక, సంపూర్ణ ఆరోగ్య సంరక్షణపై దృష్టి**

- సంప్రదాయ చికిత్స పద్ధతులు, యోగా ద్వారా ఆరోగ్యకర జీవనశైలికి ప్రోత్సాహం; పరిశోధన-ఆవిష్కరణలకు ఈ రంగంలో సమగ్ర పెట్టుబడులు
- కొళాయి నీటి కనెక్షన్లు, వంటగ్యాస్, మరుగుదొడ్లు, పరిశుభ్రతలకి ప్రాధాన్యతనిస్తూ వ్యాధుల భారం తగ్గింపు; లక్షల మందికి ప్రాణరక్షణ

**దేవభూమి హిమాచల్‌లో ప్రపంచస్థాయి మౌలిక ఆరోగ్య సౌకర్యాల కల్పన**

**బిలాస్‌పూర్‌లోని 'ఎయిమ్స్'ను జాతికి అంకితం చేయనున్న ప్రధాని నరేంద్ర మోదీ**

హిమాచల్‌ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్‌లో 2022 అక్టోబరు 5న 11:30 గంటల నుంచి



CBC 22201/13/0127/2223



మంగళవారం జమ్మూలోని వైష్ణోదేవి మందిరంలో ప్రత్యేక పూజలు చేస్తున్న కేంద్రమంత్రి అమిత్‌షా

# నేడే బిఆర్ఎస్ ఆవిర్భావం

≫టిఆర్ఎస్ పార్టీ విస్తృత సమావేశంలో ఆమోదం పొందనుంది. దసరా పండుగ రోజు ఉదయం 11 గంటల లోపే నిర్దేశిత సమయానికి జిల్లాల నుంచి పార్టీ నేతలు,మంత్రులు,ఎంపీలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, డిసీసీబీ, డిసీఎం ఎస్, గ్రంథాలయ సంస్థల చైర్మన్లు తదితరులంతా ప్రగతి భవన్‌కు చేరుకోనున్నారు.మునుగోడు ఉప ఎన్నిక నోటిఫికేషన్ వెలువడినందున కొం సందిగ్ధత ఏర్పడగా.. దాని ప్రభావం పార్టీ సర్వసభ్య సమావేశంపై ఉండదని కెసిఆర్ తమ పార్టీ నేతలకు స్పష్టం చేశారు. నిర్దేశిత సమ యానికి తెలంగాణ భవన్‌కు చేరుకోవాలని సూచించారు. టిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం కోసం సభ్యులైన 283 మందిని ఆహ్వానించారు. ఈ సమావేశంలో జాతీయ పార్టీ ఏర్పాటుపై కెసిఆర్ ప్రసంగిస్తారు. టిఆర్ఎస్ పార్టీకి జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశం కల్పిస్తూ మధ్యాహ్నం 1.19 ముహూర్తానికి ఆయన జాతీయ పార్టీ ఏర్పాటుపై కీలక ప్రకటన చేస్తారు. టిఆర్ఎస్ పేరు మార్చి జాతీయ పార్టీగా రూపాంతరం చేస్తూ ఏకవాక్య తీర్మానం చేస్తారు. దీన్ని సభ్యుల మద్దతు అనంతరం ఆమోదిస్తారు. అనంతరం పార్టీ ఆశయాలు,లక్ష్యాలను వివరిస్తారు.జెండాను విడుదల చేస్తారు. జాతీయ పార్టీ ప్రకటన వెలువడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా సంబురాలు చేయాలని టిఆర్ఎస్ అధిష్ఠానం శ్రేణులకు సూచించింది. ర్యాలీలు,ప్రదర్శనలు, బాణ సంచాల పేలుళ్లలో ఉత్సవాలు నిర్వహించాలని నిర్దేశించింది. అన్ని జిల్లాలు,నియోజకవర్గ కేంద్రాల్లోనూ వేడుకలు జరపనున్నారు. తెలంగాణ భవన్ వద్ద బిఆర్ఎస్ పేరుతో పలు చోట్ల ఫ్లెక్సీలను ఎమ్మెల్యే దానం నాగేందర్ ఏర్పటు చేయించారు. నూతన పార్టీ ఆవిష్కరణ సందర్భంగా టిఆర్ఎస్‌కు చెందిన నేతలందరితో పాటు పొరుగు రాష్ట్రాలకు చెందిన రాజకీయ పార్టీల నేతలు కూడా హాజరు కానున్నారు. జెడీఎస్ నేత,కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి హాజరు కానున్నారు. ఆయన ఒక రోజు ముందే ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు చేరుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి,మాజీమంత్రి రేవన్న తదితర జెడీఎస్ నేతలకు బేగంపేట్ విమానాశ్రయంలో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కెటిఆర్ ఘనస్వాగతం పలికారు. కెటిఆర్ వెంట ఎమ్మెల్యే బాల్క సుమన్, ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్‌తో పాటు పలువురు నేతలు ఉన్నారు. కేసిఆర్ దసరా పండుగ రోజు ప్రకటించబోయే జాతీయ పార్టీ కార్యక్రమంలో కుమారస్వామి పాలు పంచుకోనున్నారు.ఈ ఏడాడి సెప్టెంబర్ 11వ తేదీన సిఎం కెసిఆర్‌తో కుమారస్వామి ప్రగతి భవన్‌లో సమావేశమై దేశ రాజీయాలపై సుదీర్ఘంగా చర్చించిన సంగతి తెలిసిందే. కెసిఆర్‌కు ఉన్న అపార అనుభవం ప్రస్తుతం పరిస్థితుల్లో దేశానికి ఎంతో అవసరమని కుమారస్వామి అభిప్రాయపడిన విషయం విధితమే. సకల వర్గాలతో కలిసి ముందకు సాగి, శాంతియుతంగా ఉద్యమించి తెలంగాణను సాధించి.. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను కెసిఆర్ నెరవేరుస్తున్నాని కొనియాడారు. దేశ రాజకీయాల్లో ప్రత్యామ్నాయ వేదిక ఏర్పాటులో కెసిఆర్ క్రియాశీలక భూమిక పోషించాలని కోరారు. ఇందుకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని కుమారస్వామి నాడే ప్రకటించారు. తమిళనాడుకు చెందిన విడుత్తలై చిరుత్తైగల్ కట్టీ(వీసీకే) అధినేత,ఎంపీ తిరుమావలవన్ కూడా హాజరు కానున్నారు. తమిళనాడులో దళిత ఉద్యమ పార్టీగా పేరున్న వీసీకే ఒక ఎంపీ, నలుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌కు ఆయన హైదరాబాద్ చేరుకోగా, టిఆర్ఎస్ ఎమ్మెల్యేబ బాల్క సుమన్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిలు ఘన స్వాగతం పలికారు. మరో 3 పార్టీల నేతలు కూడా హాజరయ్యే అవకాశం ఉందని టిఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. కొన్ని ఎపార్టీలో నూతనంగా ఏర్పడే బిఆర్ఎస్‌లో విలీనమవుతాయని నాయకులు తెలిపారు. పార్టీ ప్రకటన తర్వాత మధ్యాహ్నం 3 గంటలకు సిఎం కెసిఆర్ మీడియా సమావేశం నిర్వహించే అవకాశం ఉంది.

# జల్లెడ పట్టండి

≫ ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.మనోహర్‌రెడ్డి ఈ టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. బిజెపి దమ్ము ఏంటో చూపించే అవకాశం మనకు ఈఎన్నిక ద్వారా మరోసారి వచ్చిందని, ఇది మనందరికి పరీక్షా సమయం అని తెలిపారు. మీరంతా ఉప ఎన్నిక పూర్తయ్యేంత వరకు బిస్తర్ సర్దుకుని మునుగోడులోనే మకాం వేయండి,ప్రతి ఒక్క ఓటర్‌ను పోలింగ్ బూత్ వరకు రప్పించి పువ్వు గుర్తుకు ఓటేయించండి' అని పార్టీ నేతలకు ఆయన పిలుపునిచ్చారు.

దాదాపు 40 నిమిషాలపాటు జరిగిన ఈ సమావేశంలో తొలుత వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ సర్వేలన్నీ బిజెపి గెలుపు ఖాయ మని స్పష్టం చేస్తున్నాయన్నారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ మునుగోడులో పార్టీ బలోపేతం కోసం మనోహార్‌రెడ్డి చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందించారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బిజెపిపై నమ్మకంతో రాజీనామా చేసిన నేపథ్యంలో పార్టీ గెలుపే లక్ష్యంగా మనోహార్ ఎంతగానో కష్టపడుతున్నారని కొనియాడారు.

అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ... 'మునుగోడు ఉప ఎన్నికల ఫలితాలు దేశ భవిష్యత్‌ను నిర్ణయించబోతోందని, అన్ని సర్వేలు బిజెపి గెలుస్తుందని చెబుతున్నాయని పేర్కొన్నారు.కెసిఆర్ మాత్రం ఓటుకు రూ. 30వేలు ఇచ్చి గెలవాలని కుట్ర చేస్తున్నారని,ఇది మనందరికీ పరీక్షా సమయమని, ఎన్నికయ్యే వరకు అప్రమత్తంగా ఉందామని పిలుపునిచ్చారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీల్చడానికి టిఆర్ఎస్ కుట్ర చేస్తోందని,అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీకి నిధులిస్తోందని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీలు సహా అన్ని పార్టీలకు టిఆర్ఎస్ ఆర్థిక సాయం చేస్తోందన్నారు. కెసిఆర్ ఎన్ని కుట్రలు చేసినా ఎంత డబ్బు ఖర్చు చేసినా ప్రజల ఆశీర్వాదం, అమ్మవారి క్రుప బిజెపిపై ఉందన్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాల సమయంలో వచ్చిన ఎన్నికల్లో గెలుపు బిజెపిదేనన్నారు. గతంలో దుబ్బాక, హుజురాబాద్‌లో బిజెపి కార్యకర్తలు తిండి తిప్పలు లేకుండా కష్టపడి పనిచేయడం వల్లే బిజెపి గెలిచిందన్నారు.

మునుగోడులోనూ తాడోపేడో తేల్చుకుందామని,ప్రతి కార్యకర్త మునుగోడులో మకాం వేయాలని కోరారు. మునుగోడు ఉప ఎన్నికల ఫలితాల తర్వాతే బిజెపి కార్యకర్తలకు అసలైన దసరా,దీపావళి పండుగ రాబోతుందని పేర్కొన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:04/10/22

DAY - SINGAM SERIES Dr No:155
1st Prize Rs.100000/- 239945
2nd Prize Rs.7000/- 61510
3rd Prize Rs.3500/-
03940 16673 21272 60790 67727
75472 78324 85385 95798 98596
4th Prize Rs.200/-
0464 0787 2654 2686 3419 6029 7489
7770 9452 9892
5th Prize Rs.100/-
0994 2767 4419 5986 6836 7207 7718
9154 9459 9894
6th Prize Rs.50/-
0000 1044 2201 4446 6102 7437 8960
0050 1070 2327 4464 6212 7438 9025
0149 1078 2379 4610 6346 7473 9131
0152 1260 2437 4724 6406 7501 9456
0227 1271 2441 4852 6423 7602 9474
0315 1342 2452 4887 6442 7779 9526
0322 1386 3192 5173 6479 7800 9624
0420 1612 3330 5241 6634 8012 9696
0427 1637 3347 5493 6966 8296 9749
0452 1656 3489 5517 7001 8471 9817
0459 1674 3539 5525 7188 8477
0701 1806 3610 5540 7189 8524
0829 1987 4165 5576 7217 8593
0983 2035 4279 5592 7300 8785
1006 2112 4293 6020 7431 8899

DAY - KUIL SERIES Dr No:155
1st Prize Rs.100000/- 158596
2nd Prize Rs.7000/- 33631
3rd Prize Rs.3500/-
05329 16873 44145 54378 60205
60839 66877 74144 75284 86213
4th Prize Rs.200/-
0989 1501 1582 2540 3372 4870 5261
5349 7533 7859
5th Prize Rs.100/-
1427 2613 6596 7263 7414 7825 8257
8390 8480 8519
6th Prize Rs.50/-
0165 1519 2745 3950 5689 6637 8477
0188 1592 2967 4068 5725 6668 8711
0257 1719 3089 4087 5726 6697 8901
0334 1758 3136 4359 5764 6779 9097
0553 1773 3218 4506 5778 6895 9303
0631 1857 3436 4643 5784 7146 9496
0653 1940 3452 4854 5822 7176 9560
0873 2059 3453 4955 5947 7391 9782
0955 2161 3494 5145 5963 7549 9895
0988 2236 3537 5165 6153 7892 9988
1065 2291 3603 5202 6193 8085
1124 2298 3851 5269 6262 8147
1335 2300 3862 5314 6359 8226
1386 2309 3947 5430 6413 8333
1516 2728 3948 5644 6489 8458

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:04/10/22

DAY - ROSA SERIES Dr No:155
1st Prize Rs.100000/- 718120
2nd Prize Rs.7000/- 13703
3rd Prize Rs.3500/-
01181 03686 04892 24584 40010
55610 55917 73578 80143 98972
4th Prize Rs.200/-
0875 2295 3985 4809 5512 6223 6860
8353 9624 9892
5th Prize Rs.100/-
0956 3508 4037 4840 5521 5757 7231
8520 8582 9743
6th Prize Rs.50/-
0195 1320 2730 4627 6614 7724 9177
0443 1324 2787 4690 6660 7819 9247
0480 1611 2845 4758 6725 7927 9395
0546 1623 2850 4888 6727 8425 9606
0681 1751 3052 5184 6731 8449 9616
0787 1763 3082 5210 7012 8678 9697
0797 1876 3188 5447 7077 8706 9713
0887 1897 3376 5724 7200 8728 9852
0918 2111 3541 5765 7255 8774 9897
0975 2161 3601 5807 7396 8955 9920
1016 2393 3743 5896 7485 8979
1194 2394 3762 6049 7521 9080
1266 2437 3822 6068 7546 9119
1279 2441 4284 6361 7569 9156
1286 2602 4386 6559 7665 9172

DAY - DEER SERIES Dr No:155
1st Prize Rs.100000/- 966784
2nd Prize Rs.7000/- 73219
3rd Prize Rs.3500/-
00537 17738 31025 46689 49232
57972 64348 65967 92761 97944
4th Prize Rs.200/-
1822 3448 3927 4930 7246 7268 7631
8332 9058 9515
5th Prize Rs.100/-
2997 3178 3528 4675 5132 5150 5895
6439 7932 9172
6th Prize Rs.50/-
0017 1637 3495 5460 6483 7678 9359
0042 1769 3672 5473 6550 8013 9375
0313 1877 3736 5500 6654 8161 9576
0530 1898 3745 5573 6721 8236 9597
0535 2025 3784 5608 6809 8253 9629
0603 2285 3828 5668 6882 8294 9663
0623 2330 3961 5849 6936 8392 9829
0711 2493 4003 5868 6981 8399 9885
0838 2501 4099 5886 7082 8404 9986
0966 2629 4383 5887 7094 8524 9988
1196 2878 4521 5938 7221 8655
1298 3126 4790 5958 7234 9126
1429 3127 4944 6062 7393 9206
1449 3221 5101 6261 7402 9224
1570 3407 5384 6344 7561 9277

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:04/10/22

DAY - THANGAM SERIES Dr No:155
1st Prize Rs.100000/- 882238
2nd Prize Rs.7000/- 87348
3rd Prize Rs.3500/-
09395 48457 52335 62141 69301
73565 75542 79549 88715 95642
4th Prize Rs.200/-
0438 1158 1797 2527 3135 3416 4068
6228 6503 7475
5th Prize Rs.100/-
0988 1197 2506 3524 4150 5757 6828
8147 8314 8852
6th Prize Rs.50/-
0106 1195 2326 3886 6026 7877 9268
0194 1303 2347 3915 6067 7934 9275
0231 1484 2417 3922 6131 8040 9405
0320 1560 2529 4290 6324 8088 9514
0337 1751 2687 4922 6585 8323 9682
0368 1767 2759 5136 6682 8463 9754
0391 1772 2982 5273 6707 8485 9757
0596 1791 3066 5530 6715 8515 9827
0696 1956 3081 5554 6817 8519 9846
0698 1963 3171 5558 6928 8652 9983
0724 2047 3351 5728 7004 8832
0780 2151 3370 5760 7282 8869
0997 2254 3645 5953 7352 9071
1095 2279 3728 5963 7677 9215
1133 2313 3885 5968 7754 9221

DAY - VAIRAM SERIES Dr No:14
1st Prize Rs.50000/- 492417
2nd Prize Rs.7000/- 80795
3rd Prize Rs.3500/-
09085 17691 41511 42143 48794
51824 63145 74203 90228 92984
4th Prize Rs.200/-
1914 5249 6020 6686 7017 7382 7816
8109 8732 9725
5th Prize Rs.100/-
0013 1905 2995 3819 4067 4510 6079
7196 8875 9534
6th Prize Rs.50/-
0148 1689 3007 4533 5608 7206 8940
0164 1714 3264 4545 5634 7219 9115
0165 1769 3368 4648 5730 7457 9203
0238 1835 3491 4666 5754 7500 9249
0443 1907 3504 4746 6140 7651 9332
0561 1942 3551 4788 6272 7797 9447
0582 2053 3579 4824 6434 7887 9485
0679 2355 3597 4997 6516 7933 9588
0778 2376 3708 5235 6692 8050 9759
0803 2387 3772 5272 6805 8065 9837
0885 2591 3842 5321 6860 8172
1340 2668 3990 5550 6988 8461
1379 2798 4010 5573 6996 8636
1406 2828 4231 5589 7055 8643
1662 2952 4445 5606 7105 8818

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:04/10/22

DAY - NALLANERAM SERIES Dr No:155
1st Prize Rs.50000/- 523310
2nd Prize Rs.7000/- 01223
3rd Prize Rs.3500/-
00619 01104 23343 23681 37880
45914 47589 70493 89619 93647
4th Prize Rs.200/-
0823 2212 2277 2600 4582 7953 8436
9219 9301 9736
5th Prize Rs.100/-
1007 1091 1652 1737 3259 4326 4923
7720 7951 9517
6th Prize Rs.50/-
0030 1615 2994 4608 6411 7528 8993
0054 1709 3140 4615 6415 7571 9175
0219 1870 3370 4815 6473 7580 9186
0235 2177 3426 5064 6487 7669 9210
0394 2192 3522 5228 6692 7715 9429
0446 2243 3644 5265 6716 7932 9577
0523 2247 3667 5358 6730 7957 9745
0605 2336 3677 5365 6744 7984 9766
0750 2414 4019 5430 6753 8004 9808
0778 2482 4212 5444 6957 8021 9868
0822 2605 4312 5534 7028 8023
1159 2616 4377 5591 7070 8200
1225 2706 4448 5880 7262 8213
1318 2842 4527 5923 7341 8679
1519 2893 4585 6272 7446 8894

DAY - MANI SERIES Dr No:14
1st Prize Rs.50000/- 198333
2nd Prize Rs.7000/- 83306
3rd Prize Rs.3500/-
08880 19799 28193 30821 34962
40139 50050 53708 67864 90868
4th Prize Rs.200/-
0044 2515 3538 3584 4940 5186 6465
8133 9720 9729
5th Prize Rs.100/-
0208 0663 0974 1458 1982 3693 4150
4327 5024 7701
6th Prize Rs.50/-
0021 1375 2894 4571 5389 7102 8208
0024 1547 3222 4596 5394 7150 8235
0080 1599 3232 4627 5415 7414 8254
0143 1757 3308 4642 5635 7442 8743
0222 1808 3319 4825 5920 7455 8756
0223 1864 3434 4991 5921 7510 8848
0249 1878 3599 5004 5972 7532 8872
0270 2172 3711 5037 6135 7592 9155
0358 2207 3880 5049 6173 7700 9338
0359 2284 3957 5060 6301 7720 9985
0475 2293 4032 5136 6540 7727
0480 2400 4033 5274 6654 7773
0849 2409 4038 5283 6808 7822
1219 2486 4086 5306 6927 7862
1247 2759 4283 5320 7011 8203

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:04/10/22

DAY - KUMARAN SERIES Dr No:155
1st Prize Rs.50000/- 382821
2nd Prize Rs.7000/- 79325
3rd Prize Rs.3500/-
00302 00928 14803 30936 53191
57159 60665 62721 64505 90553
4th Prize Rs.200/-
0208 2700 2918 3870 5875 7240 8555
8864 8871 9468
5th Prize Rs.100/-
0321 0341 1813 3130 3443 5139 5243
6167 6938 8102
6th Prize Rs.50/-
0016 1831 2811 4372 5755 7313 9088
0143 1895 2818 4480 5796 7338 9147
0145 1944 2875 4502 5923 7387 9257
0190 1955 2999 4523 5981 7446 9420
0312 2020 3031 4668 6817 7599 9430
0583 2152 3175 4700 6835 7644 9463
0817 2172 3372 4801 6899 7651 9470
0859 2185 3803 4872 6939 7709 9521
0952 2200 3930 5149 7006 7795 9614
1048 2217 3974 5276 7016 7892 9984
1089 2338 4033 5336 7153 8086
1338 2490 4191 5544 7154 8183
1430 2509 4206 5601 7195 8215
1489 2579 4230 5666 7245 8316
1586 2618 4371 5736 7299 8330

DAY - VISHNU SERIES Dr No:155
1st Prize Rs.50000/- 836174
2nd Prize Rs.7000/- 43626
3rd Prize Rs.3500/-
12969 30790 34493 34747 36068
60603 65733 69634 70957 86054
4th Prize Rs.200/-
0226 0467 1603 1837 1897 2465 5584
5721 6548 8299
5th Prize Rs.100/-
0003 0689 2355 4604 5860 5899 7774
9289 9555 9625
6th Prize Rs.50/-
0068 1679 2590 4322 6348 7766 9062
0232 1719 2604 4328 6665 7815 9328
0295 1907 2605 4346 6751 7844 9426
0463 2053 2629 4795 6958 8054 9508
0855 2071 2636 4904 7048 8095 9598
0967 2122 2682 4906 7161 8195 9663
0969 2238 2825 4933 7222 8303 9775
1043 2274 2909 4968 7309 8364 9898
1057 2351 3106 5254 7377 8572 9915
1163 2419 3182 5408 7481 8588 9955
1218 2475 3453 5596 7509 8632
1389 2506 3549 5984 7543 8672
1442 2532 4017 6067 7566 8853
1538 2538 4090 6178 7569 8927
1628 2569 4301 6276 7674 9014

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:04/10/22

SWARNALAXMI SERIES Dr No:155
1st Prize Rs.50000/- 169604
2nd Prize Rs.7000/- 71754
3rd Prize Rs.3500/-
14536 25401 25824 36322 47711
58925 69122 71311 82600 93329
4th Prize Rs.200/-
1519 3846 4225 4444 4695 5082 6293
8762 8957 8994
5th Prize Rs.100/-
0898 1152 2207 4370 4542 4878 5544
8183 8188 9545
6th Prize Rs.50/-
0229 1796 3834 4715 5954 7712 8897
0280 1813 4021 4804 6173 7768 9173
0285 2083 4027 4850 6400 7857 9230
0403 2344 4157 4861 6700 7923 9315
0666 2606 4229 4965 6742 8038 9526
0669 2759 4274 5108 6947 8062 9674
0676 2916 4281 5124 7034 8207 9680
1077 2996 4285 5175 7068 8235 9863
1090 3042 4451 5342 7086 8295 9904
1221 3215 4457 5416 7259 8371 9916
1224 3231 4534 5542 7453 8499
1314 3330 4670 5677 7568 8518
1563 3349 4671 5732 7656 8568
1718 3444 4694 5843 7683 8645
1755 3471 4708 5917 7702 8847

DAY - LION SERIES Dr No:14
1st Prize Rs.50000/- 479504
2nd Prize Rs.7000/- 46965
3rd Prize Rs.3500/-
13666 24208 24927 35133 46365
57950 68254 79606 81569 92306
4th Prize Rs.200/-
0628 0966 1008 1708 4283 4522 5272
6101 7898 8138
5th Prize Rs.100/-
0219 1465 1854 2427 2550 2737 3173
4699 6460 9361
6th Prize Rs.50/-
0242 1167 2473 4082 5367 7247 9251
0314 1190 2502 4125 5466 7257 9347
0423 1323 2813 4179 5594 7547 9376
0635 1351 3112 4188 5762 7590 9485
0775 1388 3258 4189 5794 7724 9543
0777 1430 3405 4536 5945 7732 9702
0783 1437 3677 4654 6012 7931 9713
0824 1464 3710 4682 6065 8164 9911
0827 1599 3763 4749 6286 8447 9926
0842 1778 3772 4756 6379 8468 9975
0925 1971 3844 4783 6798 8494
0931 2079 3846 4799 6856 8497
0944 2268 3880 4884 6979 8594
0974 2288 4066 5108 7107 8838
1115 2442 4078 5135 7123 9071

# రాష్ట్రంలో తాజా కేసులు 74

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్4:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 46 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,38,182పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 7796 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,77,07,677మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,33,486 మంది కోలుకోగా (99.44శాతం) మంగళవారం 98 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 585కు చేరింది. మంగళవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 46 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# భౌతికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

## క్వాంటంమెకానిక్స్‌పై పరిశోధనలు

### అవార్డుకు ఎంపికైన జాన్ ఎఫ్ క్లాసర్, ఆంటోన్ జెలింగర్, అలెన్ ఆస్పెక్ట్

**స్టాక్‌హోం :** 2022 సంవత్సరానికి భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతికి ముగ్గురిని ఎంపిక చేశారు. భౌతికశాస్త్రంలోని పలు అంశాలపై జరిపిన పరిశోధనలకుగాను అలెన్ ఆస్పెక్ట్, జాన్ ఎఫ్ క్లాసర్, ఆంటోన్ జీలింగర్‌లకు ఈ అత్యున్నత పురస్కారం దక్కింది. స్టాక్‌హోంలోని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఈ అవార్డుకు ఎంపికైనవారి పేర్లను మంగళవారం ప్రకటించింది. ఫోటానులలో చిక్కుముడులు, బెల్ అసమానతల సిద్ధాంతంలో ఉల్లంఘనలు, క్వాంటమ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో వీరు జరిపిన పరిశోధనలను గుర్తించి ఈ బహుమతికి నోబెల్ కమిటీ ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ఈ అవార్డుకు ఎంపికైనవారిలో ఒకరైన ఆంటోన్ జీలింగర్ మాట్లాడుతూ ఓ గంట క్రితం నేను ఎంపికైనట్లు కాల్ వచ్చింది. ఇప్పటికీ నేను ఆ షాక్ నుంచి బయటపడలేదు. అయితే, ఇది పాజిటివ్ షాక్ అంటూ తన సంతోషాన్ని మీడియాతో పంచుకున్నారు. గతేడాది కూడా భౌతికశాస్త్రంలో ఈ అవార్డు కోసం ముగ్గురు శాస్త్రవేత్తలను ఎంపిక చేశారు. ఆ బహుమతిలో సగాన్ని జార్జియో పారిసీకి, మిగతా సగాన్ని సుకురో మనాబో, క్లాస్ హాసిల్‌మన్‌లకు పంచారు. సంక్లిష్టమైన భౌతిక వ్యవస్థలపై విశ్లేషణలు చేసినందుకు గతేడాది నోబెల్ బహుమతిని వారికి అందించారు. వారి పరిశోధనల వల్ల పర్యావరణంలో వస్తున్న మార్పులను మరింత స్పష్టంగా అర్థం చేసుకునేందుకు వీలు కలిగింది. ఈ ఏడాది ఇప్పటికే వైద్య రంగంలో నోబెల్ బహుమతిని ప్రకటించారు. ఆ వరుస క్రమంలో బుధవారం రసాయనశాస్త్రం, గురువారం సాహిత్యం, శుక్రవారం ప్రపంచ శాంతికి కృషి చేసినవారిని, అక్టోబర్ 10న అర్థశాస్త్రంలో ఎంపికైనవారి పేర్లను ప్రకటిస్తారు. ఈ అవార్డులను ఈ ఏడాది డిసెంబర్ 10న విజేతలకు అందజేస్తారు.

# మున్సిపాలిటీలకు రెండేసి కోట్లు

≫ పురపాలికలు నాయకత్వం వహిస్తున్నారన్నారు. అద్భుతమైన పురోగతిని సాధిస్తున్న గ్రామాలు, పట్టణాలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉందన్నారు. జాతీయ స్థాయిలో స్వచ్ఛ్ సర్వేక్షణ్ అవార్డులు సాధించిన 19 పురపాలికలకు రూ.2కోట్ల చొప్పున ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. ఈ నిదులను ప్రత్యేకంగా పారిశుధ్యం కోసం వినియోగించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అవార్డులు సాధించిన ఈ 19 పురపాలికలకు చెందిన చైర్‌పర్సన్లు, కమిషనర్లను, అదనపు కమిషనర్లను స్టడీ టూర్‌కు పంపించి మరిన్ని ఉత్తమ పద్ధతులపై అధ్యయనం చేసేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. ఇందులో పదిమందిని ఎంపిక చేసి జపాన్, సింగపూర్‌కు పంపిస్తామన్నారు. పట్టణాలను ప్రజలు మాది అని భావించినప్పుడే అవి అద్భుతంగా అభివృద్ధి సాధిస్తాయన్నారు. ఆ దిశగా ప్రజలు భాగస్వామ్యాన్ని పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

**అన్ని పురపాలికల్లో 10 పాయింట్ ప్రోగ్రాం**

వెజ్ అండ్ నాన్ వెజ్ మోడల్ మార్కెట్స్, వైకుంఠదామం, డంప్‌యార్డుల బయోమైనింగ్, మాస్టర్‌ప్లాన్, మోడర్ ధోభిఘాట్, టిఎస్‌బిపాస్, మానవ వ్యర్థాల ట్రీట్‌మెంట్ ప్లాంట్, గ్రీన్ బడ్జెట్ వంటి 10 లక్ష్యాలను సాధించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. పారిశుధ్యం సరిగ్గా అమలు చేస్తే అవార్డులు అవే వెతుక్కుంటూ వస్తాయన్నారు. ఎక్కడ పారిశుధ్య కార్మికులకు 12వేలకు తక్కువ జీతం ఉండరాని, ఈ విషయం గమనించాలని, వారికి రక్షణ సామాగ్రిని అందించాలన్నారు. వార్డు అఫీసు వ్యసస్థను ఏర్పాటు చేస్తామన్నారు. 3700 వార్డు ఆఫీసర్ల నియామకం చేస్తున్నామన్నారు. ఖాళీలు లేకుండా మున్సిపల్ సిబ్బంది నియామకం చేస్తుందన్నారు. గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పుపై స్పందిస్తామన్నారు. పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణపై మంత్రి సమగ్రంగా సమాచారం అందిస్తామని ట్రిబ్యునల్‌కు కొంత సమాచార గ్యాప్ ఉన్నట్లు ఉందన్నారు. మానవ వ్యర్థాల ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను అన్ని పురపాలికల్లో ఏర్పాటు చేస్తున్నామని, దీంతో అనేక యుఎల్‌బిలకు ఓడిఎఫ్++ ర్యాక్ దక్కిందన్నారు. ప్రతి యేటా ఇంక్‌వాష్ అనే కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. దీని ద్వారా స్టార్టప్‌లకు సపోర్టు చేస్తున్నామన్నారు. పురపాలిక గ్లామర్ డిపార్ట్‌మెంట్ కాదని, ఎంత పనిచేసినా ప్రజల నుంచి ప్రశంసలు దక్కడం సవాలే అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా స్తానిక సంస్థల కోసం అదనపు కలెక్టర్ వ్యవస్థ ఉందన్నారు.



మంగళవారం న్యూఢిల్లీలో స్వచ్ఛతావీర్‌లను సత్కరిస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

# రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్4:** రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ధర్మ స్థాపనకు నిదర్శనంగా, విజయాలను అందించే విజయ దశమిగా దసరా పండుగను దేశ వ్యాప్తంగా జరుపుకుంటామని సిఎం కెసిఆర్ అన్నారు. దసరా రోజున శుభసూచకంగా పాలపిట్టను దర్శించి పవిత్రమైన జమ్మిచెట్టుకు పూజలు చేసే సాంప్రదాయం గొప్పదన్నారు. జమ్మి ఆకును బంగారంలా భావించి పంచుకొంటూ పెద్దల ఆశీర్వాదాలను అందుకుంటూ, అలయ్ బలయ్ తీసుకొంటూ ప్రేమాభిమానాలను చాటుకోవడం దసరా పండుగ ప్రత్యేకత అని సిఎం అన్నారు. అనతికాలంలోనే అభివృద్ధిని సాధించి రాష్ట్రాన్ని ముందంజలో నిలిపిన తెలంగాణ పాలన, దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. తెలంగాణ స్ఫూర్తితో దేశం ప్రగతిబాటలో నడువాలని సిఎం ఆకాంక్షించారు. విజయానికి సంకేతమైన దసరా నాడు తలపెట్టిన కార్యాలన్నీ ఫలించాలని సిఎం కెసిఆర్ ప్రార్థించారు. విజయ దశమి స్ఫూర్తిని కొనసాగిస్తామని అన్నారు. ప్రజలందరూ సుఖ శాంతులతో వర్థిల్లాలని దసరా సందర్భంగా సిఎం కెసిఆర్ కోరుకున్నారు.

# జమ్మూకాశ్మీర్ జైళ్ల డిజి హేమంత్ లోహియా దారుణ హత్య

**శ్రీనగర్:** జమ్మూకాశ్మీర్ జైళ్లశాఖ డైరెక్టర్ జనరల్ హేమంత్ లోహియా సోమవారం రాత్రి దారుణ హత్యకు గురయ్యారు. ఇంట్లో పని చేసే వ్యక్తి ఆయన గొంతుకోసి హత్యగావించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అమిత్‌షా అక్కడ పర్యటిస్తున్న సమయంలో ఈ హత్య జరగడం సంచలనం సృష్టించింది. హేమంత్ లోహియా 1992 బ్యాచ్‌కి చెందిన ఐపిఎస్ అధికారి. సోమవారం రాత్రి ఆయన జమ్మూ శివారులోని తన నివాసంలోనే అనుమానాస్పదస్థితిలో మరణించారు. ఆయన ఇంట్లో పని చేస్తున్న యాసిర్ లోహర్ (36) ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. హేమంత్ మృతదేహాన్ని పరిశీలించినపుడు గొంతు కోసిన ఆనవాళ్లతోపాటు ఒంటిపై కాలిన గాయాలున్నట్లు పోలీసులు గర్తించారు. గొంతు కోసిన తర్వాత ఆయన మృతదేహాన్ని మంటల్లో కాల్చేయాలని యత్నించినట్లు తెలుస్తోంది. మృతదేహాన్ని శవపరీక్ష కోసం పంపారు. హేమంత్ హత్య కేసులో నిందితుడు యాసిర్‌ను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. సోమవారం రాత్రి నిర్వహించిన గాలింపులో అతణ్ని కన్హాచాక్ ప్రాంతంలో పట్టుకున్నామని తెలిపారు. హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. యాసిర్ గత ఆరు నెలలుగా డిజి హేమంత్ ఇంట్లో పని చేస్తున్నాడు. యాసిర్ డైరీని పోలీసులు గుర్తించారు. అందులో అతడు రాసిన రాతలు అతని మానసిక స్థితిని తెలియజేస్తున్నాయని పోలీసులు తెలిపారు. అతడు దుందుడుకుగా ప్రవర్తించేవాడని, డిప్రెషన్‌లో ఉన్నాడని దర్యాప్తు అధికారి ఒకరు తెలిపారు. ఆ డైరీలో హిందీ పాటలు ఉన్నాయని, అందులో ఒకటి నన్ను మరిచిపో పేరిట రాసి ఉందన్నారు.' ఓ మరణమా నా జీవితంలోకి రా..ప్రస్తుతం నేను నాకు నచ్చని జీవితం జీవిస్తున్నాను. జీవితం అంటే విషాదం' అంటూ అతడు డైరీలో రాసుకున్నాడు. మరోవైపు హేమంత్ హత్యకు తమదే బాధ్యత అని లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థకు అనుబంధంగా పని చేస్తున్న పీపుల్స్ యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ ప్రకటించింది.

## వారం - వర్జ్యం

**5-10-2022 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం,
దక్షిణాయనం, ఆశ్వయుజ మాసం,
శుక్ల పక్షం, కార్తి హస్త
దశమి ఉ.10-47; శ్రవణం రా.09-07
వర్జ్యం రా.12-52 ల 02-22
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** దేవాలయాలు సందర్శిస్తారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు. వాహన యోగం.

**వృషభం:** బాల్య మిత్రులను కలుసుకుంటారు. శుభ వార్తలు వింటారు.

**మిథునం:** సాహితీ చర్చలు ఫలిస్తాయి. నూతన వాహనం కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

**సింహం:** చిరు వ్యాపారులకు లాభం. స్త్రీలకు శుభ యోగం.ఆకస్మిక ధన యోగం.

**కన్య:** ఎదురు చూస్తున్న శుభ వర్తమానం వింటారు. వ్యాపారులకు బాగుంటుంది.

**తుల:** ఉత్సాహంగా గడుస్తుంది. సాహితీ మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** వివాదాలకు దూరంగా వుండటం శ్రేయస్కరం. స్త్రీలకు శుభదాయకం.

**ధనుస్సు:** తీర్థ యాత్రలు చేస్తారు. విద్యార్థులకు బాగుంటుంది.

**మకరం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం. చిరు వ్యాపారులకు లాభాలుంటాయి.

**కుంభం:** స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మీనం:** శుభ కార్యాలకు హాజరవుతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## వారం - వర్జ్యం

**6-10-2022 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం,
దక్షిణాయనం, ఆశ్వయుజ మాసం,
శుక్ల పక్షం, కార్తి హస్త
ఏకాదశి ఉ.08-28; ధనిష్ఠ రా.07-37
వర్జ్యం రా.2-26 ల 03-57
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి. స్థిరాస్తులు కొనుగోలు.

**వృషభం:** బ్యాంకు రుణాలు మంజూరు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం. భూ తగాదాలు తీరుతాయి.

**కర్కాటకం:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు. గృహ ప్రాప్తి.

**సింహం:** చిరకాల కోరిక తీరుతుంది. బాల్య మిత్రులకు ఆర్థిక సహాయం చేస్తారు.

**కన్య:** వృద్ధాశ్రమాలకు శాయశక్తులా చేయూతనందిస్తారు. చర్చలు ఫలిస్తాయి.

**తుల:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. ఆకస్మిక ప్రయాణ సూచనలున్నాయి.

**వృశ్చికం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**ధనుస్సు:** భూ తగాదాలు తీరుతాయి. అకారణంగా మానసిక ఆందోళన చెందుతారు.

**మకరం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. ధన లాభం.

**కుంభం:** ఉద్యోగులకు అదనపు బాధ్యతలు. తీర్థ యాత్రలు చేస్తారు.

**మీనం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థులకు శుభ యోగం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఇద్దరు సిఐల ప్రేమాయణం

## రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న భర్త సిఐ

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** సమాజంలో చెడు మార్గంలో దారి తప్పిన యువతను చక్కదిద్దాల్సిన బాధ్యత గల హోదాలో ఉన్న పోలీస్ డిపార్ట్ మెంట్‌కు చెందిన మహిళా సిఐ మరో సిఐతో ప్రేమాయణం నడిపిన సంఘ టన హన్మకొండ జిల్లాలో సంచలనం సృషించింది. ధర్మాన్ని న్యాయాన్ని రక్షించాల్సిన పోలీసులు వారు. భర్త సైతం సిఐగా విధులు నిర్వహి స్తున్నారు. గత కొంతకాలంగా పోలీస్ శాఖలోని సిఐడి విభాగంలో పని చేస్తున్న ఒక మహిళా సిఐ ఇంటికి అదే విభాగంలో పనిచేస్తున్న సిఐ వెళ్లగా లేడి సిఐగా భర్త కూడా సిఐగానే విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం రోజు విషయం తెలుసుకున లేడి సిఐ భర్త ఇద్దరిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని పోలీసులకు అప్పచెప్పిన సంఘటన హన్మకొండ నగరంలోని రాం నగర్‌లో జరిగింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు సుబేదారి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం హన్మకొండ రాంనగర్‌కు చెందని ఓ మహిళా సీఐ వరంగల్ సిఐడి కార్యాలయంలో విధులు నిర్వహిస్తుంది. అక్కడే బలబద్ర రవి అనే మరో ఇన్‌స్పెక్టర్ అదే సిఐడి విభాగంలో పనిచేస్తున్నారు. వీరిద్దరి మధ్య గత కొంతకాలంగా స్నేహం పెరిగి ప్రేమగా మారి ఒకరింటికి మరొకరు వెళుతూ బహిరంగంగానే ప్రేమాయణాన్ని కొనసాగిస్తున్నారు. కాగా అనుమానం వచ్చిన లేడి సిఐ భర్త మహబూబాబాద్ జిల్లాలో రూరల్ సిఐగా విధులు నిర్వహిస్తున్నారు. కాగా భర్త సిఐకి అనుమానం వచ్చి వారి పద్దతిని మార్చుకోవాలని చెప్పినప్పటికి వారిరువురు పద్దతి మార్చుకోపోగా వారి వివాహేతర సంబంధాన్ని అలాగే కొనసాగిస్తుం డటంతో వారి ఇరువురిపైన నిఘా పెట్టిన సీఐ రవి మంగళ వారం విషయం తెలుసుకొని వారి ఇరువురిని పట్టుకొని సుబేదారి పోలీసులకు అప్పగించారు. మహిళా సిఐ భర్త రవి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సుబేదారి సిఐ పేర్కొన్నారు. తన ఇంటికి అనుమతి లేకుండా తరుచూ వస్తూ తన భార్యను వలలో వేసు కొన్నట్లు ఫిర్యాదులో సదరు సిఐ పేర్కొన్నారు. కాగా ఈ మేరకు 448, 506 సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసినట్లు సుబేదారి పోలీసులు తెలిపారు.

# డేటింగ్ యాప్ పేరిట అమాయకులకు టోకరా

## సిసిఎస్‌కు చిక్కిన కేటుగాడు

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** డేటింగ్ యాప్ పేరిట అమాయ కులను ముంచుతున్న ఢిల్లీకి చెందిన ఓ కేటుగాడిని సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్ దీనికి సంబం ధించిన వివరాలను మంగళవారం మీడియాకు వెల్లడించారు. ఢిల్లీకి చెందిన అరుణ్ అనే వ్యక్తి డేటింగ్ యాప్‌ను నెలకొల్పి దేశ వ్యాప్తంగా అనేకమందిని ముంచాడు. నగరంలోని పద్మారావు నగర్‌కు చెందిన ఓ వ్యక్తి ఈ యాప్ ఉచ్చులో దిగి డబ్బులు పోగొట్టుకున్నాడు. దీనిపై బాధితుడు సిసిఎస్‌లో ఫిర్యాదు చేయగా ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన సైబర్ క్రైం పోలీసులు నిందితుడిని ఢిల్లీలో అరెస్టు చేసి మంగళవారం హైదరాబాద్‌కు తరలించి ఇక్కడి కోర్టులో హాజరుపరిచి చంచల్‌గూడ జైలుకు రిమాండుకు తరలించారు,

# గుజ్జర్లు, బకర్వాల్‌లు, పహారీలకు ఎస్‌టి హోదా

## త్వరలో కల్పిస్తామన్న అమిత్‌షా

## జమ్మూకాశ్మీర్‌లో పర్యటిస్తున్న కేంద్ర హోంమంత్రి

**రాజౌరి, అక్టోబరు 4:** జమ్మూకాశ్మీర్ పర్యటనలో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కీలక ప్రకటన చేశారు. గుజ్జర్లు, బకర్వాల్‌లతోపాటు పహారీ సామాజిక వర్గానికి త్వరలోనే ఎస్‌టి హోదా కల్పిస్తామని అమిత్‌షా హామీ ఇచ్చారు. ఈ వర్గాలవారికి విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని స్పష్టం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ ఏర్పాటు చేసిన జస్టిస్ శర్మ కమిషన్ సిఫారసులమేరకు ఈ కోటా అమలు చేస్తామని తెలిపారు. ఈ మూడు వర్గాలవారు ఎవరి వాటాను వారు పొందుతారని తెలిపారు. మంగళవారం రాజౌరిలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో అమిత్‌షా ప్రసంగించారు.



2019లో అధికరణం 370ని రద్దు చేయడంతో జమ్మూకాశ్మీర్‌లోని అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు అందించేందుకు మార్గం సుగమమైందన్నారు. చట్టపరమైన ప్రక్రియ పూర్తి కాగానే ఆయా వర్గాల ప్రజలు రిజర్వేషన్లు పొందుతారన్నారు. పహారీలకు రిజర్వేషన్ అమలైతే..ఒక భాష మాట్లాడే వర్గానికి దేశంలో రిజర్వేషన్లు కల్పించడం ఇదే మొదటి సంఘటన అవుతుంది. అందుకోసం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో రిజర్వేషన్ల చట్టాన్ని సవరించాల్సి ఉంటుంది.

ఈ సందర్భంగా అమిత్‌షా తన ప్రసంగంలో స్థానిక పార్టీల నేతలకు పరోక్షంగా చురకలంటించారు. గతంలో జమ్మూకాశ్మీర్ రాష్ట్రంగా ఉన్నపుడు కేవలం మూడు రాజకీయ కుటుంబాలే పాలించేవని విమర్శించారు. ఇప్పుడు పంచాయతీలు, కౌన్సిళ్లకు ఎన్నికలు జరుపుతున్నందున 30 వేలమంది వద్దకు అధికారం చేరిందన్నారు. ఇంతకుముందు జమ్మూకాశ్మీర్‌కు పంపిన డబ్బంతా కొందరే దోచుకున్నారు. కానీ,ఇప్పుడు ప్రజల సంక్షేమం కోసం ఆ నిధులు ఖర్చవుతున్నాయన్నారు. ప్రధాని మోడీ తీసుకుంటున్న పటిష్ట చర్యల వల్ల ఉగ్రవాదుల దాడులు తగ్గుముఖం పట్టాయన్నారు. గతంలో ఏడాదికి సగటున 1200 మంది భద్రతా సిబ్బంది చనిపోయేవారని, ఇప్పుడు ఆ సంఖ్య 136కు తగ్గిందన్నారు. స్వాతంత్ర్యానంతరం జమ్మూకాశ్మీర్‌కు 2019 వరకు రూ.15000 కోట్ల పెట్టుబడులు మాత్రమే రాగా, ఈ మూడేళ్ల కాలంలో పారిశ్రామిక పెట్టుబడులు రూ.56,000 కోట్లు వచ్చాయని అమిత్‌షా తెలిపారు. రాజౌరి బహిరంగసభలో పాల్గొనడానికి ముందు వైష్ణోదేవి ఆలయాన్ని అమిత్‌షా సందర్శించారు. బుధవారం బారాముల్లాలో నిర్వహించే ర్యాలీలో పాల్గొననున్నారు.

# నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించిన కేంద్రం

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** అసలే పండుగ రోజులు, ఆపై పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో సతమతమవుతున్న సామాన్యులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తాజాగా వంట నూనెల దగ్గర నుండి ఉల్లిపాయల వరకూ 11 రకాల నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించింది. ఈ నిత్యావసర వస్తువులు 2 నుండి 11 శాతం మేర తగ్గాయి. ఏ ఏ వస్తువుల ధరలు ఎంత మేరకు తగ్గాయనేది వివరిస్తూ కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు. సెప్టెంబర్ నెలలో ఉన్న రేటు, ఇప్పుడు ఉన్న రేటు, తగ్గింపు శాతాన్ని అందులో వివరించారు. పామాయిల్ 11 శాతం తగ్గించడంతో 132 రూపాయల నుండి 118 రూపాయలు, వనస్పతి నెయ్యి 6 శాతం మేర 152 రూపాయల నుండి 143 రూపాయలకు, సన్‌ఫ్లవర్ ఆయిల్ 6 శాతంగా 176 రూపాయల నుండి 165 రూపాయలు, సోయాబీన్ ఆయిల్ 5 శాతం మేర 156 రూపాయల నుండి 148 రూపాయలు, ఆవ నూనె 3 శాతం మేర 173 రూపాయల నుండి 167 రూపాయలు, వేరుశెనగ నూనె 2 శాతంగా 189 రూపాయల నుండి 185 రూపాయలు, ఉల్లిపాయలు 8 శాతంగా కిలో 26 రూపాయల నుండి 24 రూపాయలు, బంగాళదుంప 7 శాతం 28 రూపాయల నుండి 26 రూపాయలు, పప్పుదినుసులు 4 శాతం 74 రూపాయల నుండి 71 రూపాయలు, మసూర్‌దాల్ 3 శాతంగా 97 రూపాయల నుండి 94 రూపాయలు, మినపప్పు 2 శాతం చొప్పున 108 రూపాయలు ఉండగా అది 106 రూపాయలకు తగ్గింది.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన ఎర్రచందనం స్మగ్లర్లు

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** ఎపిలోని కడప జిల్లాకు చెందిన ఎర్ర చందనం స్మగ్లర్లు సిటీ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 75 లక్షల రూపాయల విలువ చేసే 500 కిలోల ఎర్ర చందనం దుంగలను జప్తు చేశారు. నగర సాయుధ బలగం (సిఎఆర్) జాయింట్ సిపి కార్తికేయ దీనికి సంబంధించిన వివరాలను మంగళవారం మీడియాకు వెల్లడించారు. కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన షేక్ అబ్దుల్లా (42) ఎర్ర చందనం స్మగ్లర్ల ముఠాకు నాయకుడు. కొన్నేళ్ల క్రితం ఇతను ఐస్ క్రీం వ్యాపారం చేసి భారీగా నష్టపోయాడు. దీని తరువాత రియల్ ఎస్టేట్ వ్యాపారంలో దిగినా పెద్దగా ప్రయోజనం లేకుండా పోయింది. దీ ంతో ఎర్ర చందనం దుంగల స్మగ్లింగ్‌లో దిగి దండిగా సంపాదించాల ని అనుకున్నాడు.

ఇలా అనుకున్నదే తడవుగా కడప జిల్లా మైదుకూరుకు చెందన రవిచంద్రతో మా ట్లాడి తనకు ఎర్ర చందనం దుంగలను సమకూర్చాలని కోరాడు. రవిచంద్ర రైతుగా వుండడంతో పాటు ఎర్ర చందనం స్మగ్లర్‌గానూ వున్నాడు. షేక్ అబ్దుల్లా కోరిన వెం టనే రవిచంద్ర అతనికి 500 కిలోల ఎర్ర చందనం దుంగలను సమకూర్చాడు.

దీని తరువాత షేక్ అబ్దుల్లా ప్రొద్దుటూరుకు చెందిన ముజహిద్దీన్ (41)తో మాట్లాడి తన వద్ద వున్న ఎర్ర చందనం దుంగలను ఎక్కడైన భద్ర పరిచేందుకు స్థలం చూపాలని కోరాడు. ఇందుకు కమీషన్ ఇస్తానని హామీ ఇచ్చాడు. దీని తరువాత ముజహిద్దీన్ షేక్ అబ్దుల్లా వద్ద వున్న 500 కిలోల ఎర్ర చందనం దుంగలను కల్వకుర్తిలో వున్న ఇనాయత్ ఖాన్ (44) వద్ద నిలువ వుంచాడు.

దీంతో పాటు ఈ సరుకును మంచి ధరకు అమ్మేందుకు కస్టమర్లను చూడాలని కోరాడు. ఈ క్రమంలోనే ఇనాయత్ ఖాన్ స్నేహితుడు నాగర్ కర్నూలుకు చెందఇన అబ్దుల్ ఖాదర్ (42) రంగంలో దిగాడు.

వాస్తవానికి ఈ ఎర్ర చందనం దుంగలను రవిచంద్ర కడపలోని లంకమల్ల రిజర్వ్ ఫారెస్ట్ నుంచి కొందరు స్మగ్లర్ల నుంచి ఖరీదు చేశాడు. కాగా అబ్దుల్ ఖాదర్, ఇనాయత్ ఖాన్‌లు నగరంలోని కంచన్‌బాగ్ పోలీసు స్టేషన్ పరిధిలో ఈ దుంగల విక్రయం కోసం కొందరితో బేరాలు చేయసాగారు.

దీనిపై సమాచారం అందుకున్న దక్షిణ మం డల టాస్క్‌ఫోర్స్ పోలీసులు, అటవీ శాఖ అధికారులతో కలిసి మొదట అబ్దుల్ ఖాదర్, ఇనాయత్ ఖాన్‌లను అదుపులోకి తీసుకుని విచారించగా మొత్తం బండారం ర ట్టయ్యింది. ఈ క్రమంలో రవిచంద్ర మినహా మిగతా అందరు అరెస్టయ్యారు. వీరి వద్ద నుంచి కల్వకుర్తిలో దాచి వుంచిన 500 కిలోల ఎర్ర చందనం దుంగలను జప్తు చేశారు. వీటి విలువ 75 లక్షల రూపాయలు వుంటుంది. నిందితు లను తదుపరి విచారణ నిమిత్తం కంచన్‌బాగ్ పోలీసులకు అప్పగించారు. ఈ సమావేశంలో టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



స్మగ్లర్ల వద్ద పట్టుబడిన ఎర్ర చందనం దుంగలను పరిశీలిస్తున్న సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ జాయింట్ సిపి కార్తికేయ, టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి తదితరులు

# పిజి వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 4:** రాష్ట్రంలోని పీజీ వైద్య విద్య కోర్సుల్లో యాజమాన్య కోటాలో ప్రవేశాలకు గాను ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదుకు కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. జాతీయస్థాయి అర్హత పరీక్ష నీట్ పీజీ-2022లో అర్హత సాధించిన అభ్యర్థులు పీజీ డిప్లొమా, డిగ్రీ సీట్లకు నమోదు చేసుకోవాలన్నారు. యాజమాన్య కోటాలో సీట్ల భర్తీకి అభ్యర్థుల నుంచి ఆన్ లైన్‌లో దరఖాస్తులను ఈ నెల 5వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 12వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించనున్నారు. నిర్దేశిత దరఖాస్తు పూర్తి చేయడంతోపాటు అబ ్యర్థులు సంబంధిత సర్టిఫికేట్లను స్కాన్‌చేసి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

ఆన్‌లైన్‌లో సమర్పించిన దరఖా స్తులు, సర్టిఫికేట్లను యూనివర్సిటీ పరిశీలించిన అనంతరం తుది మెరిట్ జాబితాను విడుదల చేస్తారు. ప్రవేశాలకు సంబంధించి అర్హత ఇతర సమా చారం కోసం యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో సంప్రదించాలని యూనివర్సిటీ వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి.



# రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు లోటే లేదు

## ఎపి ఉప ముఖ్యమంత్రి ముత్యాలనాయుడు

**మొగల్తూరు- ప్రభాతవార్త :** రాష్ట్రం లోటు బడ్జెట్‌లోవున్నా అభివృద్ధి సంక్షేమం అమలుకు నిధులు కేటాయించడంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముందు వరుసలోవున్నారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పంచాయితీ రాజ్ గ్రామీణావృద్ధి శాఖామాత్యులు బూడి ముత్యాలనాయుడు అన్నారు. మంగళవారం మొగల్తూరు మండలం, కొత్తపాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా రూ.40లక్షలు విలువతో వెంప ఆర్ అండ్ బి రోడ్డు నుండి కొత్తపాలెం ఎస్‌సి కాలనీ వరకూ నూతనముగా నిర్మించిన రహదారిని ఆయన ప్రారంభించారు. రూ.40లక్షలుతో నూతనముగా నిర్మించిన సచివాలయం, రూ.21.80లక్షలుతో నిర్మించి రైతు భరోసా కేంద్రం, రూ.17.50లక్షలుతో వైఎస్సార్ హెల్త్ కీనిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తపాలెంలో గడపకు గడపకూ తిరుగుతూ ప్రభుత్వం చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రతీ ఇంటికీ అందుతున్నాయా లేదా అని ఆరా తీసారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు మాట్లాడుతూ ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.

# సిద్ధిధాత్రి అలంకరణలో అమ్మవారి దర్శనం

## ఆకట్టుకుంటున్న అలంకారాలు

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా నవరాత్రి మహోత్సవాల్లో అలంకారాలు ఆకట్టుకుంటున్నాయి. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని బొమ్మలకొలువులో సిద్దిధాత్రి అలంకరణలో జ్ఞానప్రసూనాంబికదేవి దర్శనం, జ్ఞాన ప్రసూనాంబదేవి, బొమ్మల కొలువు అనుబంధ ఆలయాలైన ముత్యాలమ్మ అలయం ఏడుగంగమ్మలు నిల్చుస్థలం, శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయాల్లో అలంకారాలు పోటీలు నిర్వహిస్తున్నారు.ఏడు గంగమ్మల ఆలయంలో, ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారికి సిద్దధాత్రి అలంకారంలో ఇట్టే ఆకట్టుకుంది. కాగా నవమి సందర్భంగా అమ్మవారి ఆలయాల్లో అలంకారాలు ఆకట్టుకుంటుండగా మహిళలు విశేష సంఖ్యలో హాజరై నోములు నోచుకున్నారు.అమ్మవారిని చూపరుల్ని ఇట్టే ఆకట్టుకునే రీతిలో తీర్చి దిద్దుతున్నారు. కనకాచలంపై రోజు రోజుకు మహిళా భక్తుల సంఖ్య పెరుగుతుంది. నవమి సందర్భంగా వేకువ జాము నుంచి మహిళలు మొక్కులు తీర్చుకొనుటకు కొండపైకి వెళుతూ కనబడ్డారు. ఇక ఆలయంలో బొమ్మల కొలువు, కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న అలంకారాలు కన్నులు మిరుమిట్లు గొల్పుతుంది. ఆలయంలో మహానవమి సందర్భంగా దుర్గాదేవి అలంకారాలో ఆకట్టుకుంది. బొమ్మల కొలువులో సిద్దిదాత్రి దేవిగా దర్శనమిచ్చారు. రాత్రి అమ్మవారిని ఎంతో చక్కగా మహిషాసుర మర్ధిని అలంకారంలో ఆలయంలో లోపు బాలజ్ఞానాంబిక ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. అక్కడ నైవేద్యాలు, దీపారాధన నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని పలు దుకాణ దారులు తమ దుకాణాలకు నవమి పూజలు జరిపారు.

# భక్తి శ్రద్ధలతో శివయ్య ఆయుధ పూజ

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 4 ప్రభాతవార్తః:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం శాస్త్రోక్తంగా భక్తి శ్రద్దలతో ఆయుధ పూజల్ని నిర్వహించారు. ఆలయ డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి పర్యవేక్షణలో కార్యక్రమాల్ని నిర్వహించారు. ప్రతి ఏడాది ఆలయంలోని ఆకాశ వినాయక ఆలయానికి సమీపంలోని నిత్యకళ్యాణోత్సవం మండపం వద్ద ఆయుధ పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో ఇక్కడ పూజలకు వాడే వస్తువులు, పూజా సామగ్రి, అలాగే ఉత్సవ మూర్తులును ఏర్పాటు చేసారు. ఇక్కడ హోమాలు ఏర్పాటు చేసారు. పౌరోహితులు శాస్త్రోక్తంగా స్థానిక సంప్రదాయం మేరకు పూజలు నిర్వహించారు. దసరా నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆయుధ పూజల్ని నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో ఈ ఏడాది ఆయుధ పూజలకు కొత్త ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యులు మున్నారాయల్,డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో వేద పండితులు వేద మంత్రాల్ని పఠిస్తుండగా ఆలయ అభిషేక గురుకుల్ నిరంజన్ గురుకుల్ పూజలు నిర్వహించారు. అలంకార కవచాల్ని చక్కగా స్వామి రూపంలో రూపొందించారు. వేదపండితులు వేద మంత్రాల్ని పఠిస్తుండగా స్వామి నాధన్ పూజలు నిర్వహించి హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఉప ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదపండితులు విశ్వనాథ్ శర్మ, అవినాష్‌శర్మ, శ్రీనివాస్‌శర్మ, శివప్రసాద్ అర్ధగిరి, సూపరిం టెండెంట్ అయ్యన్న, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, బోర్డు సభ్యుడు మున్నారాయల్ పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో గన్‌తో హల్‌చల్

- బహిరంగంగానే సెటిల్‌మెంట్.. వినకపోతే ఆయుధంతో బెదిరింపులు
- తెరవెనుక రాజకీయ నేతల అండదండలు.. పోలీసులపై అసభ్యపదజాలం

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలో గన్‌కల్చర్ రోజు రోజుకు పెరిగిపోతుంది. గన్ లైసెన్స్ జారీ ప్రక్రియలో రాజకీయ నాయకులు, బినామీలకు వెన్నుదండగా నిలుస్తున్నారు. రాజకీయ నాయకుల చీకటి వ్యాపా రులకు, బినామీలు పెట్టుకుని ఏకంగా లైసెన్స్ గన్నులతో సెటిల్‌మెంట్ చేపిస్తున్నారు. ఇటీవల హుజురాబాద్‌లో బహిరంగ ప్రదేశాల్లో గన్‌తో కనిపించి హల్‌చల్ చేసిన ఘటన మరవక ముందే మరో సంఘటన చోటుచేసుకుంది. హుజురాబాద్‌లో సాక్షాత్తూ సోమవారం ఏసిపి కార్యాలయం ఓ వైపు... సెటిల్‌మెంట్ మరో వైపు... కూతవేటు దూరంలో ఉన్న సీడ్ మిల్లు యజమానిని గన్‌తో బెదిరింపులకు పాల్పడ్డారు. హుజురాబాద్‌లోని ఓ భూ పంచాయితీ విషయంలో సీడ్ మిల్లు యజమానిని టిఆర్‌ఎస్ నాయ కులు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసు కుంది. ఈ పంచాయితీని స్థానిక ఏసిపి కార్యాలయం వద్దకు తీసుకెళ్ళగా భూవివాదాన్ని కోర్టులో పరిష్కరిం చుకోవాలని ఇరువురికి సూచించారు. దీంతో అక్కడే టిఆర్‌ఎస్ నాయకులు లైసెన్స్ లేని గన్‌లతో సీడ్ మిల్ యజమానిని బెదిరించడం కలకలం సృష్టించింది. ఇటీవల లైసెన్స్ గన్‌తో ప్రచారమైన ఓ వ్యక్తితో పాటు కొన్ని రోజుల క్రితం ఓ మర్డర్ కేసులో ఉన్న మరో నలుగురు వ్యక్తులు ఏసిపి కార్యా లయంలో బెదిరిస్తున్నప్పటికి పోలీసులు ప్రేక్షక పాత్రకే పరిమితం అవ్వ ల్సి వచ్చింది.





మీడియాతో మాట్లాడుతున్న మర్రి వెంకట్‌స్వామి

ఈ విషయం సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో పోలీ సుల చేసేది ఏమిలేక సదురు నాయకులపై కేసు నమోదు చేసినట్లు సమా చారం. హుజురాబాద్ ఏసిపి కార్యాలయంలో పోలీసులపై కూడా వీరు దురు సుగా ప్రవర్తించడానికి అధికార పార్టీ నాయకుల అండదండలే కారణమని స్పష్టం అవుతుంది. గన్ లైసెన్సుల జారీలో రాజకీయ నేతలు కీలకపాత్ర పోషిస్తున్నారు.

**హుజురాబాద్‌ను ఫ్యాక్షన్ ప్రాంతంగా మారుస్తున్నారు**

కరీంనగర్ జిల్లాలో రోజురోజుకు గన్ కల్చర్ పెరిగిపోతుందని, హుజురాబాద్ ప్రాంతాన్ని ఫ్యాక్షన్ ప్రాంతంగా మారుస్తున్నారని సిపిఐ నాయకులు మర్రి వెంకట స్వామి ఆరోపించారు. కరీం నగర్ పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... హుజురాబాద్ నియోజకవర్గంలో హుజురాబాద్ మినహా జమ్మికుంట, వీణవంక, కమలాపూర్, ఇల్లందకుంట మండలాల్లో గన్నులతో బెదిరింపులు చేస్తూ సెటిల్‌మెంట్లు చేస్తున్నారని ఆయన అన్నారు. లైసెన్స్ గన్నులతో పాటు ఎటువంటి అనుమతులు లేకుండా తుపాకులను వినియోగిస్తు న్నారని ఆయన తెలిపారు. హుజు రాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలోనే ఈ కార్యక్రమాలు జరుగుతు న్నాయని ఆయన ఆరోపించారు. హుజురాబాద్ ప్రాంతాన్ని ఒక ఫ్యాక్షన్ ప్రాంతంగా మార్చేందుకు కౌశిక్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇటీవల ఈటల రాజేందర్ ఈ విషయంపై మాట్లాడినప్పటికి కరీంనగర్ సిపి సత్యనారాయణ హుజురాబాద్ నియోజకవర్గంలో ఇద్దరికి మినహా ఎటువంటి గన్ లైసెన్స్‌లు ఇవ్వలేదని తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులని, ఫ్యాక్షన్ రాజకీయాలకు ఈ ప్రాంతంలో చోటు లేదని ఆయన అన్నారు.

**ఆయుధాలను ఎవరు ఉపయోగించలేదు : ఎసిపి వెంకట్ రెడ్డి**

హుజురాబాద్ నియోజకవర్గంలో ఏ ఒక్కరు ఎటువంటి మరుణాయుధాలతో బెదిరింపులకు పాల్పడలేదని ఏసిపి కోట్ల వెంకట్ రెడ్డి తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం అని ఆయన అన్నారు. ఒకవేళ ఎవరైనా లైసెన్స్ గన్నులు వాడి చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడిన, అనుమతులు లేకుండా గన్స్ కొనుగోలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాని ఆయన స్పష్టం చేశారు.

# ఆలమూరు వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ పదవికి యనమదల రాజీనామా

**ఆలమూరు, అకో్టబర్ 4, ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ పదవికి రాజీనామా ప్రకటిస్తున్నట్లు యనమదల నాగేశ్వరరావు తెలిపారు. అయితే తన వ్యక్తిగత కారణాల దృష్ట్యా రాజీనామా ప్రకటిస్తున్నానని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని ఆయన అన్నారు. జిల్లాలో శెట్టిబలిజ సామాజిక వర్గం నుండి బలమైన వ్యక్తిగా పార్టీలో కొనసాగుతున్న యనమ దల తన పదవికి రాజీనామాకు గల కారణాలను తెలియపర్చలేదు. యనమదల రాజీనామా కొత్తపేట నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.

# శ్రీవారి దర్శనంలో ఎపి మంత్రి చెల్లుబోయిన

**తిరుమల,అక్టోబర్ 4 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని మంగళవారం ఉదయం రాష్ట్రమంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాల ముగింపువేళ శ్రీవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. తొలుత ఆలయంలో ధ్వజస్తంభం మొక్కారు. ఆనంద నిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని, ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఓ ధర్మారెడ్డి శ్రీవారి ప్రసాదాలను,చిత్ర పటాన్ని అందించారు.

# ఆంధ్రా క్రికెట్ టీం ఫీల్డింగ్ కోచ్‌గా అంబాజీపేట అబ్బాయి

**అంబాజీపేట,అక్టోబర్ 04, ప్రభాతవార్త:** అంబాజీపేటకు చెందిన నిమ్మకాయల శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ క్రికెట్ టీం ఫీల్డింగ్ కోచ్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన సీఈఒ ఎం.వి.శివారెడ్డి నుండి మంగళవారం ఉత్తర్వులు వచ్చాయని శ్రీనివాస్ తెలిపారు. క్రీడలంటే మక్కువ...క్రికెట్ అంటే ప్రాణం..క్రీడాకారుల కుటుంబం నుండి వచ్చిన శ్రీనివాస్ క్రీడాకారులను తయారుచేసే స్థాయికి ఎదిగారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే అతిపెద్ద క్రీడాస్థలం కలిగిన హైస్కూల్‌గా పేరుగాంచిన అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నపాఠశాల క్రీడా మైదానంలో క్రికెట్ బ్యాట్‌తో సిక్సర్‌ల మోత మ్రోగించి, బాల్‌తో వికెట్‌లను చెల్లాచెదురు చేసి, ఫీల్డింగ్‌లో గోడ కట్టే తమ స్నేహితుడు ఆంధ్రా క్రికెట్ టీం ఫీల్డింగ్ కోచ్‌గా ఎంపిక కావడంతో అంబాజీపేటలో క్రీడాభిమానులు, స్థానికులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. నిమ్మకాయల శ్రీనివాస్ క్రికెట్‌లో అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్రస్థాయి క్రీడాకారుడుగా ఎదిగారు. జిల్లా, రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో ఎన్నో విజయాలను సొంతం చేసుకున్నారు. అంబాజీపేటలో నిర్వహించిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా క్రికెట్ సబ్ సెంటర్‌లో కోచ్‌గా వ్యవహరించి ఎంతోమంది విద్యార్థులను తన శిక్షణతో క్రికెట్ క్రీడాకారులుగా తయారుచేసారు. ఈ నెల 11 నుంచి 22 వరకు చెన్నై, ఇండోర్‌లలో జరిగే సయ్యద్ ముస్తాక ఆలీ టీ20 క్రికెట్ పోటీలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ క్రికెట్ జట్టుకు ఫీల్డింగ్ కోచ్‌గా శ్రీనివాస్ వ్యవహరించనున్నారు. ఈ టోర్నీలో దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన క్రికెట్ టీంలు పాల్గొంటాయని తెలిపారు. 2005లో ఏపీ రంజీ క్రికెట్ జట్టులో ప్రాబబుల్స్‌కు ఎంపికైన శ్రీనివాస్ వివిద రాష్ట్రాలలో జరిగిన క్రికెట్ పోటీలలో ఆంధ్రా జట్టు తరుపున ప్రాతినిధ్యం వహించారు. 2014 నుండి కడప జిల్లాలోని ఏసీఏ అకాడమీ కోచ్‌గా వ్యవహరిస్తున్న శ్రీనివాస్ తాజాగా మంగళగిరి అకాడమీకి బదిలీ అయ్యారు. రాష్ట్ర అండర్-14 క్రికెట్ జట్టుకి రెండుసార్లు, అండర్-16 జట్టుకు ఒకసారి కోచ్‌గా వ్యవహరించారు. తనను ఆంధ్రా క్రికెట్ టీం కోచ్‌గా అవకాశం కల్పించిన ఆంధ్రా క్రికెట్ అసోసియేషన అధ్యక్షులు శరత్ చంద్రారెడ్డి, ట్రెజరర్ గోపీనాథ్‌రెడ్డి, సీఈఓ ఎం.వి.శివారెడ్డిలకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ క్రికెట్ టీం ఫీల్డింగ్ కోచ్‌గా శ్రీనివాస్ ఎంపిక పట్ల తూర్పుగోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేసారు.



వార్త


జీవితంలోని బరువు బాధ్యతల్ని ఆనందంతో సహించడం నేర్చుకోవాలి.

-రోస్‌పాల్

# దేవుళ్ల సొమ్ముకే కన్నాలు!

భారతీయ సంస్కృతికి మారుపేరుగా భక్తివిశ్వాసాలకు నిలయాలుగా ప్రజాదరణ పొంది ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొందిన దేవాలయాలు రానురాను దీనావస్థకు చేరుకుంటున్నాయి. అన్నీఉన్నా అల్లుడినోట్లో శని అన్నట్లు ఎంతో విలువైన ఆస్తిపాస్తులున్నా నిత్యపూజలకు నోచుకోక, దీపంపెట్టే దిక్కులేక కళాహీనంగా మిగిలిపోతున్నాయి. జీర్ణావస్థకు చేరుకుంటున్నాయి. మరొకపక్క ఆదాయం ఉన్న దేవాలయాల్లో అవినీతి, అవకతవకలు రాజ్యమేలుతున్నాయి. రాజకీయ అవసరాల కోసం దేవుడిని, దేవాలయాలను, దైవభక్తిని దుర్వినియోగం చేసే దుష్ట సంప్రదాయం ఆరంభమైనప్పటి నుండి దేవాలయ వ్యవస్థ పతనం మొదలైందని చెప్పొచ్చు. పవిత్రమైన హిందూ దేవాలయ వ్యవస్థలో రాజకీయ జోక్యం రోజురోజుకు పెరిగిపోతున్నదని, దీనిని నియంత్రించాల్సిన అవసరం ఉందని గతంలో హైదరాబాద్‌లో జరిగిన హిందూ ధర్మాచార్యుల సభ తీవ్రఆందోళన వ్యక్తం చేసింది. దేవాలయాలపై వచ్చే ఆదాయం దైవప్రచారానికి, ధార్మిక కార్యక్రమాలకు వినియోగించాలని పలువురు మఠాధిపతులు ఎంతోకాలంగా డిమాండ్ చేస్తూనే ఉన్నారు. దేవాలయ ఆస్తులు కాపాడడానికి ఒక ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందని కూడా ప్రజాస్వామ్యవాదులు అభిప్రాయపడుతున్నారు. మొన్న హైదరాబాద్ నడిబొడ్డులో కూకట్‌పల్లి వైజంక్షన్ వద్ద ఉన్న దాదాపు రూ.15వేలకోట్ల విలువ చేసే భూమి రాష్ట్ర దేవాదాయశాఖ పరిధిలోని ఉదాసీన్ మఠానికి చెందిందేనని గత నెల పద్నాలుగున దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు వెల్లడించింది. ఇక తెలుగురాష్ట్రాల్లో ఎన్నో దేవాలయాలకు చెందిన వేలాది ఎకరాల భూములు నేటికీ ఇతరుల ఆధీనంలోనే ఉన్నాయి. గతంలో ఎన్నోవిదేశీ దాడులు ఎదుర్కొని మరెన్నో ఆటుపోట్లను తట్టుకున్న దేవుళ్లు ఇప్పుడు స్వజనుల దోపిడీని నివారించలేకపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో కోట్లాది రూపాయల విలువైన ఆస్తులున్నా నిత్యపూజలు అందుకోలేని దేవుళ్లు ఎందరో ఉన్నారు. తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ముప్పైఆరువేలకు పైగా ఉన్న దేవాలయాల్లో పది శాతం తప్ప ప్రతిరోజూ పూజలు జరిగే ఆలయాలు లేవని చెప్పొచ్చు. ఆస్తులను స్వాహాచేయడమే కాదు వందలాది సంవత్సరాల చరిత్రగల అపురూప శిల్పకళాఖండాలున్న దేవాలయ ప్రాంగణాల్లో విగ్రహాలను పెకిలించుకుపోతున్నారు. గుప్తనిధుల కోసం మరొకపక్క తవ్వకాలు జరిగిపోతున్నాయి. ఈ ముఠాలు అప్పుడప్పుడు పోలీసులకు పట్టుబడినా నామమాత్రపు చర్యలు తీసుకొని చేతులు దులుపుకోవడంతో అవి నిరాటంకంగా సాగిపోతున్నాయి. ఇంత జరుగుతున్నా దేవుళ్లను, దేవుళ్ల ఆస్తులను కాపాడాల్సిన దేవాదాయశాఖ పట్టించుకోకపోవడం బాధాకరం. వారికి జీతభత్యాలపై ఉన్న శ్రద్ధ దేవుళ్ల ఆస్తులపై ఉండడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో దేవాలయాల భూములు ఎన్ని? వాటిపై రావాల్సిన ఆదాయం ఎంత? ఎంత వస్తున్నది? ఎవరి ఆధీనంలో ఉన్నాయి? తదితర వివరాలు స్పష్టంగా ఇంత వరకు దేవాదాయ శాఖ వద్దలేవనే చెప్పొచ్చు. దేవాలయాల ఆస్తులను ఆక్రమించుకొని అనుభవిస్తున్న వారిని ఎందుకు తొలగించలేకపోతున్నారు? న్యాయపరంగా ఎందుకు దశాబ్దాల తరబడి జాప్యం జరుగుతున్నది? తదితర అంశాలు పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. ఇదేకాదు భక్తులు సమర్పించుకునే కోట్లాది రూపాయల కానుకలు కూడా కొన్నిచోట్ల పక్కదారి పడుతున్నాయనే ఆరోపణలున్నాయి. దేవుళ్ల హుండీలకు కూడా కన్నాలు పెడుతున్నారు. ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్న తిరపతి వెంకన్న కూడా ఈ అవినీతిపరుల నుంచి తప్పించుకోలేకపోతున్నారు. పేరుకే అది స్వతంత్ర ప్రతిపత్తి సంస్థ. వాస్తవంగా అధికారంలో ఉన్న నాయకులు ఏది ఆదేశిస్తే అది జరగాల్సిందే. అధికారులతో ఇలా ఈ ప్రమాదం ఉంటుందని, దేవుని ఆస్తులు కాపాడేందుకు భక్తులు సమర్పించుకునే ప్రతిపైసా సద్వినియోగం చేసేందుకు ఎంతో ముందుచూపుతో మనపెద్దలు ధర్మకర్తల వ్యవస్థను ఏనాడో ఏర్పాటు చేశారు. ఎలాంటి జీతభత్యాలు లేకుండా లాభాపేక్ష లేకుండా దేవుని సేవలో తరించాలనుకునే ఆశయాలు ఉన్నవారిని భూవిరాళాలు సమర్పించుకున్నవారిని ధర్మకర్తలుగా నియమించారు. భక్తివిశ్వాసాలతో సత్ప్రవర్తనతో ప్రజలకు ఎంతో ఆదర్శంగా అనుకరణీయంగా ఉండేవారు. పంచాయతీరాజ్ వ్యవస్థ వచ్చిన తర్వాత గ్రామ రాజకీయాలు చోటుచేసుకోవడంతో ఆప్రభావం దేవాలయ వ్యవస్థపైపడింది. ధర్మకర్తల మండళ్లు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారిపోయాయి. వ్యక్తిగత గుణగణాలు, దైవచింతన వంటి ఉత్తమగుణాలను పరిగణనలోకి తీసుకోకుండా తమ అనుయాయులను పార్టీ కార్యకర్తలను, ధర్మకర్తల మండలిలో నింపడమే పనిగా నిర్ణయాలు తీసుకోవడం ప్రారంభమైనప్పటి నుంచి ఆలయ వ్యవస్థ భ్రష్టుపట్టింది. పదవులు ఉపయోగించుకొని దేవుళ్ల సొమ్మును స్వాహా చేసిన పెద్దలు ఎందరో ఉన్నారు. ఇప్పటికైనా పాలకులు విజ్ఞతతో ఆలోచించాలి. దేవాలయాలకు ధర్మకర్తలను నియమించేటప్పుడు వ్యక్తిగత చరిత్రను, సేవాధర్మనిరతిని పరిగణనలోకి తీసుకోవాలి. ఆలయ ఆస్తులను పరిరక్షించే ఉద్యమంలో భాగస్వాములు అవుతారన్న విశ్వాసం ఉన్నవారిని ధర్మకర్తలుగా నియమిస్తే కొంతలో కొంతవరకైనా దేవుళ్లకు, దేవాలయాలకు, ఆస్తులకు రక్షణ ఏర్పడుతుంది. ఇదే పరిస్థితి కొనసాగితే తాము భక్తితో సమర్పించుకుంటున్న కానుకలు సద్వినియోగం కావడం లేదని ప్రజల్లో అనుమానాలు ఏర్పడితే ఎటువైపు దారితీస్తుందో పెద్దలు ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి.

బలహీనులు అదృష్టాన్ని నమ్ముకుంటే బలవంతులు కృషిని నమ్ముకుంటారు.



ఎమర్సన్

సహనం కోల్పోవడం అన్నది యుద్ధంలో ఓడిపోవడమే అవుతుంది.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### వ్యవసాయరంగాన్ని ప్రోత్సహించాలి

కరోనాతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుదేలైంది. పుండు మీద కారం చల్లినట్లు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వల్ల ఎరువులు, ఇంధన ధరలు పెరిగాయి. వాతావరణ మార్పులు, అధిక జనాభా, భూసారం తగ్గిపోవడం, సాగుభూమి తగ్గడం, నదులు ఎండిపోవడం తదితర కారణాలవల్ల ప్రపంచం ఆహార సంక్షోభ కోరల్లో చిక్కుకున్నది. వ్యవసాయాన్ని ప్రోత్సహించి అధిక దిగుబడులు సాధించడమే దీనికి పరిష్కారం. ప్రపంచంలో అమెరికాతర్వాత ఇండియాలోనే అధికంగాసాగు భూమి ఉన్నది. అయితే వ్యవసాయరంగాన్నివసతుల కొరత వెంటాడుతూనే ఉన్నది. ఆహార సంక్షోభ ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో వ్యవసాయాన్ని ప్రభుత్వం లాభసాటిగా మార్చాలి. రాయితీ ధరలకువిత్తనాలు,ఎరువులు,విద్యుత్, వ్యవసాయ పనిముట్లు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తేవాలి. విత్తనాలు,ఎరువుల్లో నకిలీల బెడదను తొలగించాలి. పంట మార్పిడి విధానాన్ని ప్రోత్సహించాలి. యువత వ్యవసాయాన్ని వృత్తిగా ఎంచుకునేలా ప్రోత్సహించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అమ్మఒడితో ఏమి సాధించారు?

పిల్లలందరూ బడికివస్తారు. నిరక్ష్యరాస్యత రూపుమాపవచ్చునన్న ఆశయంతో అమ్మఒడి పథకం తీసుకువచ్చి ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి పథకం వర్తిస్తుందని నమ్మబలికి అధికారంలోకి వచ్చాక అది ఒకరికే పరిమితం చేశారు. రకరాల ఆంక్షలు పెట్టి చాలా మందిని అనర్హులుగా చేశారు. మరోవైపు తగినంత మంది ఉపాధ్యాయులను నియమించకుండా ఏవేవో సాకులతో చాలా బడులను మూసివేవారు. ఆంగ్లంలో బోధన నిర్బంధంచేయడం మరో తప్పిదం. ఫలితంగా లక్షలాది మంది విద్యార్థులు బడికి రావడం మానేశారు. ఇక అమ్మఒడి పథకంతో ప్రభుత్వం సాధించిందేమిటి?

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### రోడ్డు ప్రమాదాలకు సెల్‌ఫోన్ కారణం

రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కాలంలో జరుగుతూ ఉన్న అనేక రోడ్డు ప్రమాదాలకు కారణం అధికంగా సెల్‌ఫోన్ వాడుతూ వాహనాలునడపడం ప్రమాదాలకు కారణాలుగా సర్వేలు చెబుతున్నాయి. సంబంధిత అధికారులు పెనాల్టీలు విధించకపోవడం, ట్రాఫికు సిగ్నల్ వద్ద కూడా ఫోన్ మాట్లాడినా జరిమానా విధించకపోవడం అలాగే రోడ్లమీద నడిచే పాదచారులు కూడా సెల్‌ఫోన్ మాట్లాడుతూ కూడా ప్రమాదాలకు గురవుతున్నారు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### అలంకారప్రాయంగా బస్టాండ్లు

రాష్ట్రంలో పలు ఆర్టీసీబస్టాండ్లు బస్సులు రాక అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. లక్షలాది రూపాయల వ్యయం చేసిబస్టాండ్ల నిర్మాణంచేపట్టినా అక్కడికి బస్సులు నడవకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. తగినన్ని ప్లాట్ ఫారాలు, కూర్చునేందుకు కుర్చీలు, మరుగుదొడ్లు ఉన్నప్పటికీ బస్సులులోపలికి రావడంలేదు. దీంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు ముఖ్యంగా మహిళలు, వృద్ధులు బస్సుల కొరకురోడ్లపైనేనిరీక్షిస్తూఅవస్థలుపడాల్సి వస్తుంది. మధ్యాహ్నం, రాత్రివేళల్లో లగేజీలతో బస్సుల కొరకు గంటల సమయం వేచి ఉంటూ ఇబ్బందిపడుతున్నారు. అన్ని వసతులు ఉన్నప్పటికీ బస్సులు మాత్రం బస్టాండ్లలోకి ఎందుకు నడవడం లేదో ఎవరికీ అర్థంకావడం కాదు. ఆర్టీసీ అధికారులు అన్ని బస్టాండ్లలోకి బస్సులు నడిపే విధంగా చర్యలు తీసుకోవాలి.

- చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### విష సంస్కృతిని అంతం చేయాలి

మాదకద్రవ్యాల సమస్య నేడు దేశవ్యాప్తంగా విస్తరించి ఉంది. ఈ సమస్య రోజురోజుకూ తీవ్రతరమై యువతరాన్ని నిర్వీర్యం చేస్తోంది. విద్యార్థులుసైతం ఈ మాదకద్రవ్యాల ఊబిలో చిక్కుకొని జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఈ మహమ్మారిని అరికట్టలేకపోతే కరోనాలా విజృంభించి మానవజాతి పతనానికి దారితీస్తుంది. మత్తుపదార్థాలను వ్యాపారులు సొమ్ము చేసుకుంటుంటే దీన్ని వాడుతున్నవారు మాత్రంజీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. ముందు స్వర్గంలాంటి తియ్యటి అనుభవాన్ని కలగచేసిచివరికి నరకకూపీలోకి దిగబడిపోవడం జరుగుతుంది. మనిషిని నిస్సత్తువ ఆవహిస్తుంది. అర్థంకాని ఆందోళన, భయంచోటుచేసుకుంటాయి. అస్థిరమైన ఆలోచనలు, పిచ్చిపిచ్చి ఊహలు, ఉన్మాదం ప్రకోపించినవికృత చేష్టలు సర్వసాధారణమై చివరికి మరణానికి చేరువ చేస్తుంది. ఇప్పటికైనాప్రభుత్వాలు స్పందించి మాదకద్రవ్యాల సమస్య గురించి విద్యార్థులు, ప్రజలలో అవగాహన కలిగించాలి.

-కాయలనాగేంద్ర, హైదరాబాద్

### పార్టీలు మారడం సమంజసంకాదు

ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీల హయాంనుంచి కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకుని ఉండి కుడి భుజాలుగా వ్యవహరించి పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడి సేవ చేసిన గులాంనబీ ఆజాద్, కెప్టెన్ అమరీందర్‌సింగ్, కపిల్ సిబాల్ వంటి వారు పార్టీమారటం, సొంత పార్టీ పెట్టుకోవడం సమంజసంగా లేదు. ఈ వయసులో వారు సాధించేది ఏదీ ఉండదు.

-బి.పెంటయ్య, హైదరాబాద్

# మెదళ్లను ఇగ్నైట్ చేసే 5-జి

ప్రపంచం గర్వించదగ్గ ఈ టెక్నాలజీ ప్రదర్శనకు విద్యార్థులు, ఔత్సాహికులు, స్టార్టప్ గ్రూపులు తిలకించి స్ఫూర్తిపొంది తమదైన ముద్రతో సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని ప్రధాని ఆకాంక్షించారు. చరిత్రలో అత్యంత కీలకమైన ఈ ఘట్టం ఆరంభంతో ఆకాశమేహద్దుగా సరిహద్దుల్ని చెరిపేస్తూ సాహసం చేసే స్వాప్నికులకు 5-జిసరికొత్త టూల్‌గా ఉబికి వచ్చింది. ఇదికేవలం వినోదవాహిక, ఆనందాన్ని ఆస్వాదించేందుకు ఉపకరించేది కాదని, అందరి మెదళ్లను ఇగ్నైట్ చేసే సరికొత్త సర్వీసుగా స్వీకరించాలి. అ విద్య, అజ్ఞానం, అనారోగ్యాన్ని తరిమేసేందుకు ఉపయోగపడే వజ్రాయుధంగా భావించాలి. అప్పుడేదాని ప్రయోజనం నెరవేరుతుంది. మానవాళి మరింతముందుకు కదులుతుంది.



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

దేశంలో సరికొత్త విప్లవాత్మక సన్నివేశం ఆవిష్కృతమైంది. 5-జి మొబైల్ సర్వీసుల శకం ఆరంభమైంది. ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల దేశ రాజధానిలో 6వ ఇండియన్ మొబైల్ కాంగ్రెస్-22 సమ్మేళనంలో భాగంగా చారిత్రాత్మకమైన ఈ స్వదేశీ పరిజ్ఞాన 5-జి సర్వీసులను లాంఛనంగా ప్రారంభించారు. తొలుత హైదరాబాద్‌తోసహా 13 ప్రధాన నగరాల్లో వెంటనే సర్వీసులు ప్రారంభం కాగా, వచ్చే ఏడాది చివరి నాటికి విడుతల వారీగా దేశం నలుమూలలకు సేవలు విస్తరించనున్నాయి. అనంత అవకాశాలు, అద్భుత మార్గాలు, అత్యాధునిక పద్ధతులకు మాధ్యమంగా నిలచిన 5-జి మన మెదళ్లను ఇగ్నైట్ చేసే సరికొత్త ఆయుధం. మరో డిజిటల్ విప్లవం అంటే అతిశయోక్తి అవదు. 4వ పారిశ్రామిక విప్లవం ఇప్పుడు ఓ కీలక దశకు చేరింది. అనేకానేక ఎమర్జింగ్ టెక్నాలజీలకు ఇది ఊతం కానున్నది. కృత్రిమ మేధ, రోబోటిక్స్, మెషన్ లెర్నింగ్, బ్లాక్‌చైన్, డ్రోన్లు, ఐఓటి లాంటి సమస్త ఆధునిక ఆవిష్కరణల గతిని మార్చబోతోంది. ఇక సామాన్యుడి సాధికారత సురక్షితం కానున్నది. విద్య,వైద్యం, వ్యవసాయం, కుటీర పరిశ్రమలు, రవాణా, లాజిస్టిక్ ఒకటేమిటి గ్రామీణ, పట్టణ, నగరమన్న తేడా లేకుండా దేశ ప్రజలందరి జీవితాలు ఉజ్వలంగా వెలుగొందడానికి ఉపకరించే జ్ఞాన దివిటీ ఇది. ఈ దివిటీ జ్వాజ్వల్యమానంగా వెలిగేందుకు స్టార్టప్‌లు, అనేక స్వదేశీ సంస్థలు అహోరాత్రులు శ్రమించాయి. విదేశాలపై ఆధారపడకుండా సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్‌కు రూపకల్పన చేసి, ఆవిష్కరించిన ఘనత మన వారిదే. దీనితో భారత సత్తువ-సత్తా ఏమిటో మరోసారి ప్రపంచానికి తెలిసింది. భారత ఆర్థిక శక్తి ద్విగుణీకృతం కావడానికి దోహదపడనున్న 5-జి అందరిలో ఆశలు రేపుతోంది. స్వావలంబన దిశగా దేశం అడుగులు వేసేందుకు మార్గం మరింత సుగమం అయింది. ఆత్మనిర్భర్ భారత్ నినాదమిప్పుడు తారక మంత్రంలా పనిచేస్తోంది. ఉత్ప్రేరకంగా నిలుస్తోంది. 5-జి ఆవిష్కరణ సందర్భంగా పాల్గొన్న ప్రముఖ పారిశ్రామికవేత్తలు ముకేశ్ అంబానీ, సునీల్ మిత్తల్, కెఎం బిర్లా తదితరులు ఈ నినాద ప్రాశస్త్యాన్ని ప్రశంసించారు. శ్లాఘించారు. తదనుగుణంగా తమ కార్యాచరణ ఉంటుందని పేర్కొన్నారు. ఈ వాతావరణమిప్పుడు దేశం నలుమూలలకు విస్తరిస్తోంది. 5-జి ప్రభావం భూమిపైనే కాక అంతరిక్షంలోనూ ప్రభావం చూపనున్నది. ఇస్రో కార్యక్రమాలకు, ఉపగ్రహాల ప్రయోగానికి, వాటి నియంత్రణకు, నిరంతర పర్యవేక్షణకు ఈ రంగంలో సరికొత్త




ఆవిష్కరణలకు సైతం 'ఇంధనం'లా ఇది ఉపకరించనున్నది. జీవనాడిగా పనిచేయనున్నది. అందుకే ఈ శతాబ్దం మనదేనని నిపుణులు విజ్ఞులు నినదిస్తున్నారు. 2-జి, 3-జి, 4-జి టెక్నాలజీ ప్రారంభ రోజుల్లోభారత్ కొంత వెనుకబడినా 5-జిలోమాత్రం ముందున్నామని సగర్వంగా చెబుతున్నారు. డిజిటల్ ఇండియా అన్న పథకం కేవలం ప్రభుత్వ పథకంగా కాక అందరి పథకంగా భావించి పని చేస్తుండటంతో ఈ విజయపరంపర కొనసాగుతోంది. మొబైల్ ఫోన్ల తయారీలో దేశం ఇప్పుడు ప్రపంచంలో రెండవ స్థానానికి చేరుకుంది. దశాబ్దం క్రితం దేశంలో కేవలం రెండు మొబైల్ తయారీ సంస్థలుండగా, వర్తమానంలో ఆ సంఖ్య రెండు వందలకుపైగా ఉంది. గణనీయంగా ఎగుమతులు సైతం జరుగుతున్నాయి. ఈ పరిశ్రమకు సంబంధించిన 'ఎకోసిస్టమ్' బలపడింది. సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్‌లోనూ కొత్త తరాలు స్టార్టప్స్ అద్భుతాలను ఆవిష్కరిస్తున్నాయి. ఈ 'దృశ్యం' ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. దీని ఆనవాలు మొబైల్‌కాంగ్రెస్ -22 సందర్భంగా ఏర్పాటు చేసిన టెక్నాలజీ ప్రదర్శనంలో దర్శనమిచ్చింది. ప్రధాని మోడీ ఈ ప్రదర్శనను ప్రారంభించి ఆయా సాంకేతిక అద్భుతాలను, విశేషాలను తిలకించారు. ఈ ప్రదర్శన ట్యాగ్‌లైన్ 'న్యూ డిజిటల్ యూనివర్స్' అనిపెట్టారు. అంటే కొత్త ప్రపంచం విశ్వం అందుబాటులోకి వచ్చిందన్నమాట. సమాజంలో గుణాత్మక మార్పు తీసుకొచ్చే నిశ్శబ్దవిప్లవమని చెప్పకనే చెప్పినట్టుగా సాంకేతికత అక్కడ పరచుకుంది. 5-జి సర్వీసు ప్రొవైడర్లలో ఒకటైన జియోస్టాల్‌లో పాఠశాల విద్యను5-జి ఎలా విప్లవీకరించనున్నదో ప్రధాని చూశారు. అలాగే జియోగ్లాస్ ద్వారా 5-జి అనుభూతిని ఆస్వాదించారు. ప్రముఖ ఆలోచనాపరులు, పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు అధికారులు ఒక చోట చేరి 5-జి వల్ల ఒనగూరే ప్రయోజనాలు విశాల ప్రజానీకానికి వివరించాలన్న అభిప్రాయాన్ని ప్రధానివ్యక్తం చేశారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేళ సువర్ణక్షరాలతో లిఖించదగ్గ ఈ సందర్భంలో దేశంలో 85 కోట్ల ఇంటర్నెట్ కనెక్షన్లు ఉన్నాయని తెలుస్తోంది. అలాగేప్రతి పల్లెకు ఫైబర్ ఆప్టిక్ కేబుల్ వేసి ప్రపంచంతో అనుసంధానం చేస్తున్నారు. బ్రాడ్‌బ్యాండ్ విస్తృతి పెరగడంతో కొత్త తరాల అంతరంగం సైతం విస్తృతమవుతోంది. లోకల్ టు గ్లోబల్ అన్ననినాదం వాస్తవ రూపం దాలుస్తోంది. ప్రతివ్యక్తికి డిజిటల్ సర్వీసులు అందేలా చూడడమే లక్ష్యంగా కృషి జరుగుతోంది. ఈ బృహత్ ప్రణాళికకు 5-జి సాంకేతికత వెన్నుదన్నుగా నిలుస్తోంది. ప్రపంచం గర్వించదగ్గ ఈ టెక్నాలజీ ప్రదర్శనకు విద్యార్థులు, జౌత్సాహికులు, స్టార్టప్ గ్రూపులు తిల కించి స్ఫూర్తిపొంది తమదైన ముద్రతో సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని ప్రధాని ఆకాంక్షించారు. చరిత్రలో అత్యంత కీలకమైన ఈ ఘట్టం ఆరంభంతో ఆకాశమేహద్దుగా సరిహద్దుల్ని చెరిపేస్తూ సాహసం చేసే స్వాప్నికులకు 5-జిసరికొత్త టూల్‌గా ఉబికి వచ్చింది. ఇదికేవలం వినోదవాహిక, ఆనందాన్ని ఆస్వాదించేందుకు ఉపకరించేది కాదని,అందరి మెదళ్లను ఇగ్నైట్ చేసే సరికొత్త సర్వీసుగా స్వీకరించాలి. అవిద్య, అజ్ఞానం, అనారోగ్యాన్ని తరిమేసేందుకు ఉపయోగపడే వజ్రాయుధంగా భావించాలి. అప్పుడేదాని ప్రయోజనం నెరవేరుతుంది. మానవాళి మరింతముందుకు కదులుతుంది. ●

# ప్రమాణాలు క్షీణిస్తున్న ఉపాధ్యాయ విద్య

అంకం నరేష్

రాష్ట్రంలో ఉపాధ్యాయ విద్య పతనం అంచుకు చేరింది. అధ్యాపకులు లేక ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలు కునారిల్లుతున్నాయి. మౌలిక వసతులు, వనరుల కొరతతో కనీస వసతులు కొరవడి భూత గృహాలను తలపిస్తున్నాయి. లక్ష్యాలు ఆదర్శాలు కాగితాలకే పరిమితమై క్షేత్రస్థాయి పరిస్థితులు నానాటికీ దిగజారుతున్నాయి. రేపటి ఉపాధ్యాయులను తయారు చేయుట, పరిశోధనలకు మద్దతు, ప్రాథమిక విద్యవ్యాప్తి, వయోజన విద్య, జాతీయ సాక్షరత్ మిషన్, మొదలైన కార్యక్రమాల అమలు సరిగా జరగకపోవడం వల్ల జిల్లా విద్యాశిక్షణ సంస్థల ప్రమాణాలు అంతకంతకు పతనమవుతున్నాయి. తక్షణ దిద్దుబాటు చర్యలు చేపట్టి సంస్కరణలకు శ్రీకారం చుట్టకపోతే కోల్పోయేది ఉపాధ్యాయ విద్యమాత్రమే కాదు. మన రాష్ట్ర భవిష్యత్తు కూడా. పతనం అంచులో ఉన్న ఉపాధ్యాయ విద్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలంటున్నది. పాఠశాల విద్యలో విద్యాప్రమాణాలు మెరుగుదలకు వివిధ పథకాలు, కార్యక్రమాలకు సంబంధించి సలహాలు సూచనలు ఇవ్వడానికి కేంద్రప్రభుత్వం జాతీయ విద్యాశిక్షణ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో 1989 లో జిల్లాస్థాయిలో జిల్లా విద్యాశిక్షణ సంస్థలను ప్రారంభించినది. దేశంలో ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున డైట్ కళాశాలలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాల పరిధిలో 10 డైట్ కళాశాలలు ఉన్నాయి. ఛాత్రో ఉపాధ్యాయులకు నిరంతర శిక్షణ, మూల్యాంకనం, పరిశోధన, ప్రాథమిక స్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు మొదలైన విధులతో ఏర్పడిన డైట్ కళాశాలల్లో ప్రస్తుతం అధ్యాపకులు లేక ఉపాధ్యాయ విద్యశిక్షణ శిథిలమవుతున్నది. రాష్ట్రంలో నల్గొండ, ఖమ్మంజిల్లా డైట్‌లలో తెలుగు ఆంగ్ల మాధ్యమాలు ఉండగా మిగిలిన డైట్‌లలో వీటితోపాటు ఉర్దూ మాధ్యమం కూడా ఉంది. రాష్ట్రంలో నల్గొండ, ఖమ్మం డైట్‌లలో ఒక ప్రిన్సిపాల్‌తోపాటు 23మంది చొప్పున అధ్యాపకులు ఉండాలి.



నేడు ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం

మిగిలిన 8 విద్యాశిక్షణ సంస్థల్లో ఒక ప్రిన్సిపాల్, 28 మంది అధ్యాపకులు ఉండాలి. రాష్ట్రంలో 10డైట్ కళాశాలలో మొత్తం 280అధ్యాపక పోస్టులు ఉండగా ప్రస్తుతం 17మంది అధ్యాపకులు మాత్రమే పనిచేస్తున్నారు. ఆయా కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీలు రిటైర్డ్‌అధ్యాపకులతో పాఠాలు బోధిస్తున్నప్పటికీ సరైన శిక్షణ అందక ఉపాధ్యాయ విద్యపడకేస్తున్నది. అలాగే ఉమ్మడి జిల్లాల పరిధిలో ఉన్న పదిడైట్ కళాశాలలో ఉపాధ్యాయ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సరైన వసతులు లేక అవస్థలు పడుతున్నారు. సరిపడినంత సంఖ్యలో మూత్రశాలలు మరుగుదొడ్లు లేవు. కొన్నిచోట్ల ఉన్న వసతి గృహాలను బోధనేతర సిబ్బంది లేక మూసివేశారు. ఏకీకృత సర్వీస్ రూల్స్‌కు మోక్షం లభించకపోవడంతో డైట్‌కళాశాలల్లో ఈ పరిస్థితి దాపురించింది. ప్రస్తుతం ఈ సమస్య హైకోర్టు పరిధిలో పెండింగ్‌లోఉంది. దీన్ని సాధ్యమైనంత త్వరగా రాష్ట్రప్రభుత్వం పరిష్కరించాలి. అలాగే ప్రైవేట్ ఉపాధ్యాయ శిక్షణ సంస్థల్లో బోధన సిబ్బంది తక్కువగా ఉంటే వాటి గుర్తింపురద్దుచేసే యస్‌సిఇఆర్‌టి డైట్ కళాశాలల దుస్థితిని మాత్రం పట్టించుకోవడం లేదు. ఎన్‌సిటిఇ నిబంధనల ప్రకారం బోధన సిబ్బందిని నియమించాలి. అర్హులైన అభ్యర్థులు దొరకనట్లయితే పదవి విరమణ చేసినవారి సేవలను ఉపయోగించుకోవాలి. కానీ చాలాచోట్ల అలా జరగడం లేదు. డైట్లలో అధ్యాపకులు లేక జిల్లాస్థాయిలో శిక్షణ పరిశోధన మందగించినది. గత పదిఏళ్లలో డైట్ కళాశాలలు ఎస్సీఆర్టీకి సమర్పించిన పరిశోధక అంశాలు చాలాతక్కువ. పరిశోధనలు పక్కనపెడితే గత 10ఏళ్లలో డైట్లలో అధ్యాపకులు లేక చదవిన ఛాత్రోపాధ్యాయులు ఏలా శిక్షణ పూర్తి చేశారన్న ప్రశ్నలకు సరైన సమాధానం లభించదు. ప్రాథమిక విద్య ప్రాధాన్యత ఎనలేనిది. జాతి పురోగతికి అది ఆయువుపట్టు. ఇంతటి కీలకరంగంలో ఉపాధ్యాయులనుతయారు చేసే జిల్లా విద్యాశిక్షణలలో నాణ్యత ప్రమాణాలు మెరుగుపడాలంటే పూర్తిస్థాయిలో బోధనా సిబ్బంది నియామకం అవసరం. తగిన మౌలిక వసతులు వనరులను సమకూర్చాలి. ఆ దిశగా అడుగులు వేయడం రాష్ట్ర ప్రభుత్వం తక్షణ కర్తవ్యం. అప్పుడే ప్రాథమిక స్థాయిలో విద్యాప్రమాణాలు మెరుగుపడతాయి. ●

# రూపాయి విలువ పతనం ఆగదా!



డాక్టర్ తిరునహరి శేషు

భారతదేశం స్వతంత్ర వజ్రోత్సవాలు జరుపుకుంటున్నవేళ ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించినందుకు సంతోషించాలో లేక ఎన్నడూ లేనంతగా రూపాయి విలువ పడిపోవడం ద్రవ్యోల్బణం అదుపులోకి రాకపోవడం, నిరుద్యోగం గరిష్టస్థాయికి పెరగడం తీవ్ర ఆందోళన కలిగించే విషయాలే. గత కొంతకాలంగా భారతదేశంలో డాలర్‌తో రూపాయి విలువ పడిపోవడంతో దేశీయంగా ధరలు పెరిగి ద్రవ్యోల్బణానికి దారితీయడమే కాదు అంతర్జాతీయ వ్యాపారంపై ఎగుమతులు, దిగుమతులపై కూడా ప్రతికూల ప్రభావం చూపెడుతుంది. 1947లో డాలర్‌తో రూపాయి మారకం విలువ మూడు రూపాయలుగా ఉంటే ప్రస్తుతం డాలర్‌తో రూపాయి మారకం విలువ 81.9 రూపాయలుగా ఉన్నదంటే ఈ 75 సంవత్సరాల కాలంలో రూపాయి విలువ ఏస్థాయిలో పడిపోయిందో అర్థమవుతుంది. దేశీయంగాను అంతర్జాతీయంగానూ ప్రతికూల పరిస్థితులు ఏర్పడినప్పుడు దిగుమతులపై ఆధారపడిన మనలాంటి దేశాలలో వ్యాపారచక్రాల ప్రభావంతో రూపాయివిలువ పడిపోవడం సహజమే. కొన్నిసార్లు విదేశీ వ్యాపార చెల్లింపుల శేష లోటుని అధిగమించడానికి ఎగుమతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వమే స్వచ్ఛందంగా రూపాయి విలువను తగ్గిస్తుంది. (మూల్యన్యూనీకరణ) కానీ ఆర్థికవ్యవస్థలో వచ్చే ఒడిదుడుకుల వలన రూపాయి విలువ పడిపోవడం మూల్యహీనకరణ అంటారు. ప్రస్తుతం భారత దేశంలో కూడా వివిధ జాతీయ అంతర్జాతీయ కారణాలవలన మూల్యాహీనీకరణ జరుగుతుంది. ప్రొఫెసర్ ఇర్వింగ్ ఫిషర్ కేంబ్రిడ్జ్ ద్రవ్యరాశి సిద్ధాంతాలు చెప్పినట్లు ద్రవ్యసప్లయ్ ద్రవ్య డిమాండ్లు ఆధారంగానే ద్రవ్యం విలువ నిర్ణయించబడుతుంది. భారతదేశంతోపాటు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల ద్రవ్యసప్లయ్ ద్రవ్య డిమాండ్లలో హెచ్చుతగ్గులురావడంవలనే ఆయా దేశాల రూపాయి విలువలు పెద్దఎత్తున పడిపోతున్నాయి. రూపాయి విలువ తగ్గటం వలన దేశంలో అనేక ఆర్థిక సమస్యలు ఉత్పన్నమ వుతున్నాయి. ఒక దేశ ఆర్థికవ్యవస్థబలం ఆ దేశం రూపాయి విలువపైనే ఆధారపడి ఉంటుంది. రూపాయి విలువపతనం అవటంవలన దేశీయంగా ధరలు పెరిగి ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. ఫలితంగా ప్రజల కొనుగోలుశక్తి తగ్గిపోవడం వలన పెట్టుబడులు ఉద్యోగాలు కూడా తగ్గి ఆర్థికవ్యవస్థ మందగమనంలోకి జారుకునే అవకాశం ఉంటుంది. అలాగేఅంతర్జాతీయంగా దేశంలోకి దిగుమతి అయ్యే వస్తువుల ధరలకు కూడా రెక్కలు వస్తాయి. 85 శాతం దిగుమతులపై ఆధారపడే భారతదేశంలాంటి దేశంలో రూపాయి విలువపతనం ఆర్థిక వ్యవస్థపై తీవ్రప్రభావాన్ని చూపెడుతుంది. దిగుమతి అయ్యే గ్యాస్, పెట్రోలియం ఉత్పత్తులు ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతాయి. విదేశీ రుణాలు వాటిపై చెల్లించే వడ్డీ రేట్లు భారంగా పరిణమిస్తాయి. ఒక్కమాటలో చెప్పాలంటే రూపాయి పతనం ఆర్థిక వ్యవస్థని పూర్తిస్థాయిలో దెబ్బతీస్తుంది. రూపాయి విలువ పడిపోవడం కొన్నివర్గాలకు మాత్రం ఊరట కలిగిస్తుంది. కానీ దాని వలన ఆర్థిక వ్యవస్థకు ఏవిధమైన మేలు జరగదు. రూపాయి విలువ పడిపోవడం వలన ఎగుమతులు మార్కెట్లో అంతర్జాతీయ మార్కెట్లో మన ఎగుమతులు చౌకగా లభ్యమవుతాయి. కాబట్టి ఎగుమతి దారులకు కొంత అనుకూలం కానీ భారతదేశ ఎగుమతులలో ఎక్కువ భాగం ప్రాథమికరంగానికి



మైక్రో చిన్నతరహా పరిశ్రమలకు చెందిన వస్తువులే కాబట్టి రూపాయి విలువపతనం వలన భారత దేశానికి పెద్దగా ఉపయోగం ఉండదు. డాలర్ రూపంలో ఆదాయం ఆర్జించి భారతదేశంలోని కుటుంబ సభ్యులకు పంపేవారికి కూడా ఉపయోగంగా ఉంటుంది. రూపాయి విలువ పతనం మేలుకంటే నష్టమే ఎక్కువగా చేస్తుందనేది వాస్తవం. అందుకే భారతదేశంలో రూపాయి విలువ కనిష్ట స్థాయికి పడిపోవడంతో ఆందోళన వ్యక్తంఅవుతుంది. భారతదేశంతోపాటు అనేక దేశాల్లో రూపాయి విలువ పతనం కావడానికి ప్రధానకారణం కరోనాతోపాటురష్యా-ఉక్రెయిన్ పై దాడిచేయడం భారతదేశం గ్యాస్ క్రూడ్‌ఆయిల్ నూనెలులాంటి వస్తువులు రష్యా ఉక్రెయిన్‌ల నుండి దిగుమతి చేసుకోవడం, రష్యా పై అంతర్జాతీయ ఆంక్షలునేపథ్యంలో భారత్‌లోరూపాయి విలువపతనం అవుతుంది. అమెరికాలోకూడా ఎన్నడూ లేనంతగా ద్రవ్యోల్బణం పెరగడం దాని నియంత్రణ చర్యలలో భాగంగా అమెరికా ఫెడరల్‌బ్యాంకు వడ్డీరేట్లు పెంచడం వలన పెట్టుబడిదారులు మదుపుదారులు తమ పెట్టుబడులను డాలర్‌వైపు మళ్లించడం వలన డాలర్ డిమాండ్ పెరిగిరూపాయి విలువ పడిపోతుంది. డాలర్ డిమాండ్‌కి రూపాయి విలువకు మధ్య విలోమ సంబంధం ఉంటుందనే విషయాన్ని గమనించాలి. 2021-22 సంవత్సరంలో భారత ఎగుమతుల విలువ 418 బిలియన్ డాలర్లుగా ఉంటే దిగుమతులు విలువ 620 బిలియన్ డాలర్లుగా ఉంది. భారత్ 632 బిలియన్ డాలర్ల విదేశీమారక నిల్వలను ఆర్జించినా రూపాయి విలువ పతనం అవ్వటం వలన ఫారెక్స్ నిలువలలో భారతదేశం ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కొంటుంది. రూపాయి విలువ పడిపోవడంవలన విదేశీమారక నిల్వలు కూడా హరించుకుపోతున్నాయి. రూపాయి విలువ డాలర్ విలువ పతనాన్ని అడ్డుకోవడానికి భారత్ అమెరికాలు సంప్రదాయ పద్ధతిఅయిన వడ్డీరేట్ల పెంపుపైనే ఆధారపడుతున్నాయి. రూపాయి విలువ పతనాన్ని అడ్డుకోవడానికి భారత ప్రభుత్వం ఈ ఒక్క సంవత్సరంలోనే నాలుగు పర్యాయాలు బ్యాంకు రేట్ రెపోరేట్‌ని పెంచింది. ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచడానికి రూపాయి విలువ పతనాన్ని అడ్డుకోవడానికి భారతీయ రిజర్వు బ్యాంకు రెపోరేట్‌ని 5.4 శాతంనుండి 5.9 శాతానికి పెంచింది. రెపోరేట్‌ని పెంచడం ద్వారా రూపాయి విలువ పతనాన్ని తాత్కాలికంగా అడ్డుకోగలుగుతాం. కానీ ఈచర్య సమస్యకి శాశ్వతమైన పరిష్కారం చూపించలేదు. సరళీకరణ విధానాలు ప్రారంభమైన తర్వాత ఆర్థిక వ్యవస్థలు సేవల ఆధారిత వ్యవస్థలుగా మారి సేవల రంగం నుండి వచ్చే ఆదాయాలపైనే ఆధారపడి ఉండటం వలన ఆర్థికవ్యవస్థలు సంక్షోభాలను దీటుగా ఎదుర్కోలేకపోతున్నాయి. రూపాయి విలువ పతనం అవ్వటంవలన భారత స్టాక్ మార్కెట్‌లలో ఒక్కరోజులో ఐదులక్షల రూపాయల ఆవిరి అయిపోయినాయి. అందుకే ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి రూపాయి విలువ పతనాన్ని అడ్డుకోవడానికి ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి సప్లయ్ వైపు ఆర్థికవ్యవస్థని బలోపేతం చేయాలి. తయారీ ఉత్పత్తిరంగాలను బలోపేతం చేస్తే ప్రస్తుతం ఆర్థికవ్యవస్థలు ఎదుర్కొంటున్న సమస్యలకి కొంతైనా పరిష్కారం దొరుకుతుంది. కరోనా సంక్షోభ కాలంలో భారత ఆర్థికవ్యవస్థ మరింత దిగజారకుండా ఉత్పత్తి ప్రధానమైన వ్యవసాయ రంగమే కాపాడిందనేది వాస్తవం. కాబట్టి కమోడిటీ మ్యానుఫ్యాక్చరింగ్ రంగాలనుబలోపేతం చేయడం ద్వారా ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి బలమైన పునాదులు వేయగలుగుతాం. ప్రపంచ వ్యాప్తంగా దేశాల ఆర్థికవ్యవస్థలు, ఆర్థిక మాంద్యంవైపు పయని స్తుంటే ప్రపంచంలో అత్యంత వేగంగా వృద్ధిరేటు సాధిస్తున్న దేశంగా ఇతర దేశాల రూపాయి విలువతో పోల్చినప్పుడు భారత్ రూపాయివిలువ పతనం తక్కువగా ఉండటం ఆహ్వానించదగిన పరిణామాలే. కరోనా వలన భారత ఆర్థిక వ్యవస్థకు రూ.52లక్షల కోట్ల ఉత్పత్తి నష్టం జరిగిందని భారతీయ రిజర్వుబ్యాంకు అంచనా వేసింది. ఈ నష్టాన్ని అధిగమించాలంటే దరిదాపు 12 సంవత్సరాలు పడుతుందని ఆర్‌బిఐ భావిస్తుంది. భారత ప్రభుత్వ లక్ష్యమైన ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదగాలంటే రూపాయి పతనాన్ని అడ్డుకొని తీరాల్సిందే. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com



# మరింతగా అంతరిక్ష పరిశోధనలు

- విజ్ఞాన ఫలాలను ఇంకా అందుకోవాలి
- తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి
- శ్రీహరికోటలో ఘనంగా అంతరిక్ష వారోత్సవాలు ప్రారంభం

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 4 ప్రభాతవార్త:** అంతరిక్ష విజయాలు ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని, అవి ఎప్పటికీ ఆగిపోనివని తమిళనాడు రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి తెలిపారు. మంగళవారం శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరిక్షం స్థిరత్వం అనే నినాదంతో ఈ సారి ప్రపంచ వ్యాప్తంగా అంతరిక్ష వారోత్సవాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పరిశోధనలు ఎప్పటికప్పుడు భావితరాలకు అందించాలన్నదే శాస్త్రవేత్తల ఉద్దేశ్యమన్నారు. గతానికి ఇప్పటికి ఉన్న పరిశోధనల లక్ష్యాలను వివరించారు. ప్రపంచం అభివృద్ధి సాధించాలంటే ఎప్పటికప్పుడు ఉపగ్రహాలు ఉపయోగపడుతున్నాయని అన్నారు. అంతరిక్షం నుంచే ఉపగ్రహాలు సేవలు అందిస్తున్నాయని, ఈ పరిశోధనలు ఎప్పుడూ ఆగిపోకుండా కొనసాగాలని ఆకాంక్షించారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ మాట్లాడుతూ శ్రీహరికోట ఆధ్వర్యంలో ఈ సారి జరుగుతున్న ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను గురించి వివరించారు. షార్ కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ డైరెక్టర్, కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ ఆర్.సెంథిల్‌కుమార్, మరో డిప్యూటీ డైరెక్టర్, స్థానిక కార్యక్రమాల నిర్వాహకులు ఎస్.రఘురామ్ తదితరులు మాట్లాడారు. షార్‌లోని పలువురు సీనియర్ శాస్త్రవేత్తలు, ఉద్యోగులు, ఎస్ఎంసీ సభ్యులు, జేసీఎం లీడర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రష్యా చట్టసభల్లో ఆక్రమిత ప్రాంతాల విలీనం ఆమోదం



**మాస్కో, అక్టోబరు 4:** రష్యా పార్లమెంటు ఎగువసభలో నాలుగు ఉక్రెయిన్‌ప్రాంతాలను రష్యాలో విలీనంచేసుకోవడాన్ని ఆమోదించింది. ఉక్రెయిన్‌నుంచి స్వాధీనంచేసుకున్న ఈ ప్రాంతాలను రష్యా భూభాగంకిందపరిగణించేందుకు పార్లమెంటు ఎగువసభ ఆమోదం తెలిపింది. ఫెడరేషన్ మండలి ఏకగ్రీవంగా డోనెట్స్క్, లుహాన్స్క్, ఖెర్సన్; జపోరిఝియా ప్రాంతాలను రష్యా పరిధిలోకి వస్తున్నట్లు ప్రకటించింది. రష్యా దిగువసభ డ్యూమాలో కూడా ఇదే తరహా ఓటింగ్‌జరిగి ఆమోదం పొందినసంగతి తెలిసిందే. ఈ ఆమోదం పత్రాలు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు వెళతాయి. రెండుసభల ఆమోదాన్ని రష్యా అధ్యక్షుడు ఆమోదించి తుది సంతకం చేస్తారు. దీనితో నాలుగు ప్రాంతాలను ఉక్రెయిన్‌నుంచి రష్యాలో విలీనంచేసుకున్నట్లు అవుతుంది. ఈ నాలుగుప్రాంతాలు ఉక్రెయిన్‌ను అంతర్జాతీయంగా గుర్తించిన భౌగోళిక ప్రాంతంలో 18శాతంవరకూ ఉన్నాయి. రష్యా ఆక్రమిత ప్రాంతాల్లో రిఫరెండమ్ నిర్వహించినట్లు ప్రకటించింది. ఈ అభిప్రాయసేకరణలో ప్రజలు రష్యాలో విలీనం అయ్యేందుకే ఆసక్తిచూపించినట్లు రష్యా ప్రకటించింది. అయితే పశ్చిమదేశాలు, ఉక్రెయిన్ దేశాలు మాత్రం అంతర్జాతీయ చట్టాలను రష్యా ఉల్లంఘించిందని, ఎంతమాత్రం ఆచరణీయం, ఆమోదయోగ్యం కానేకాదని ప్రకటించాయి. ఆక్రమిత ప్రాంతాల విలీనాన్ని ఎప్పటికీ గుర్తించబోమని యూరోపియన్ యూనియన్‌దేశాలు, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి దేశాలు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే.

# జెఇఇ మెయిన్స్‌లో 820 మంది అక్రమ మార్గాల్లో హాజరు

## ఢిల్లీ కోర్టుకు వెల్లడించిన సిబిఐ

**న్యూఢిల్లీ, అక్టోబరు 4:** దేశ ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు ఐఐటిల్లో ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్షల్లో పలువురు అభ్యర్థులు రష్యన్ హ్యాకర్ సహకారంతో పరీక్ష రాశారు. ఈ ప్రవేశ పరీక్షలో 820 మంది అనుచిత మార్గంలో హాజరయ్యారని ప్రాథమికంగా తెలిసింది. ఈ విషయాన్ని కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ ఢిల్లీ కోర్టుకు వెల్లడించింది. అయితే ఈ సంఖ్య ఇంకా ఎక్కువగా ఉండవచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం ఆ హ్యాకర్ మిఖాయిల్ షార్గిన్‌కు కోర్టు రెండు రోజుల కస్టడీ విధించింది. గత యేడాది సెప్టెంబర్‌లో ఆన్‌లైన్ వేదికగా జరిగిన జెఇఇ మెయిన్స్‌కు 9 లక్షల మంది హాజరయ్యారు. ఆ పరీక్షను నిర్దేశిత కేంద్రాల్లో నిర్వహించారు. కానీ మిఖాయిల్ పరీక్షా కేంద్రంలోని కంప్యూటర్లను హ్యాక్ చేయడం ద్వారా విద్యార్థుల అసోసియేట్స్ వాటిని వాడటానికి వీలు కలిగింది. దాంతో ఆ అసోసియేట్స్ వేరే ప్రాంతంలో ఉండి ప్రశ్నలను పరిష్కరించేలా అవకాశం ఏర్పడిందని సిబిఐ దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ఇప్పటివరకు 24 మంది అరెస్టయ్యారు. ఈ రష్యన్ హ్యాకర్‌ను నిన్న ఢిల్లీలో అరెస్టు చేశారు. అతడు విచారణకు సహకరించడంలేదని దర్యాప్తు సంస్థ కోర్టుకు వెల్లడించింది. అతడు ప్రొఫెషనల్ హ్యాకర్. అతడు ఇలియోన్ సాఫ్ట్‌వేర్‌లోకి చొచ్చుకొచ్చాడు అని తెలిపింది. సిబిఐ తన ఎలక్ట్రానిక్ పరికరాలను తెరవాలని కోరుకుంటే అది తన సమక్షంలోనే జరగాలని మిఖాయిల్ కోర్టును కోరాడు. మరోపక్క అతడు తన యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌లు వెల్లడించేలా ఆదేశాలు ఇవ్వాలని సిబిఐ కోరింది. హర్యానాలోని సోనెపట్‌కు చెందిన పరీక్షా కేంద్రంలో జరిగిన పరీక్షలో హ్యాకింగ్ జరిగినట్లు విచారణను బట్టి తెలుస్తోంది. ప్రాథమికంగా 20 మంది విద్యార్థులపై చర్యలు తీసుకున్నట్లు సమాచారం. వారు మూడేళ్లపాటు ఈ ప్రవేశపరీక్షకు హాజరుకాకుండా నిషేధం విధించారు. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు సంస్థ పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. అలాగే ఇందులో అనేక మంది విదేశాయుల పాత్ర ఉన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.



# క్రిటికల్‌కేర్ యూనిట్‌లో ములాయంసింగ్

**గురుగ్రామ్, అక్టోబరు 4:** కేంద్ర మాజీ మంత్రి, యుపి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ ఆరోగ్యపరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉంది. ఆయన్ను గురుగ్రామ్‌మెదాంత ఆసుపత్రిలో క్రిటికల్‌కేర్ యూనిట్ లోనే ఉంచి చికిత్సలు అందిస్తున్నారు. 82 ఏళ్ల యాదవ్ మరో నాలుగురోజులపాటు క్రిటికల్‌కేర్ యూనిట్‌లోనే ఉంటారని చెపుతున్నారు. సీనియర్ వైద్యనిపుణుల పర్యవేక్షణలో ములాయంకు చికిత్సలు అందుతున్నాయని మెదాంత వెల్లడించింది. ఆయన ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు ఆసుపత్రి యాజమాన్యం బులిటెన్ వెలువరిస్తోందని సమాజ్ వాదీపార్టీ తన అధికారిక సోషల్‌మీడియాలో పోస్టుచేసింది. ఆయన సత్వరమే కోలుకోవాలని పార్టీ ఆకాంక్షించింది.

# దేశవ్యాప్తంగా 105 కేంద్రాల్లో సిబిఐ ఆపరేషన్ చక్ర

**న్యూఢిల్లీ, అక్టోబరు 4:** కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ దేశవ్యాప్తంగా 105 కేంద్రాల్లో ఏకకాలంలో దాడులు సోదాలునిర్వహించింది. ఆపరేషన్ చక్రపేరిట సైబర్ నేరగాళ్లపై నిఘా పెంచిన దర్యాప్తుసంస్థ దేశవ్యాప్తంగా మొత్తం 105 కేంద్రాల్లో దాడులు సోదాలుచేసినట్లు తేలింది. ఆయా రాష్ట్రాల పోలీసుల సహకారంతోను, కేంద్రపాలితప్రాంతాల్లో కూడా ఈ దాడులునిర్వహించింది. సిబిఐ ఆధ్వర్యంలో 87 ప్రాంతాల్లో సోదాలునిర్వహిస్తే 18 ప్రాంతాల్లో రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల పోలీసులు ఆధ్వర్యంలో సోదాలు జరిగాయి. ఈ దాడులు సోదాల తర్వాత 300 మంది అనుమానితులపై నిఘా పెంచారు. అండమాన్ నికోబార్‌ప్రాంతంలో నాలుగు కేంద్రాలు, ఢిల్లీలో ఐదు, ఛండీఘర్‌లో మూడు, పంజాబ్; కర్ణాటక, అస్సాంలలో రెండేసి కేంద్రాల్లో సోదాలు నిర్వహించినట్లు స్థానికఅధికారులు తెలిపారు. పూణె, అహ్మదాబాద్ నగరాల్లోని రెండు కాల్‌సెంటర్లు అమెరికా పౌరులను టార్గెట్‌గాచేసుకుని సైబర్‌నేరాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. అంతేకాకుండా సిబిఐ అమెరికా దర్యాప్తుసంస్థ ఎఫ్‌బిఐకి కూడా చర్యలకు ఆదేశించింది. రాజస్థాన్‌లో ఒక స్థావరంపై దాడిచేసి సోదాలునిర్వమించిన సిబిఐ 1.5 కోట్లనగదు, కిలోన్నర బంగారాన్ని స్వాధీనంచేసుకున్నట్లు తేల్చింది. ఇంటర్‌పోల్, ఎఫ్‌బిఐ, రాయల్ కెనడియన్ మౌంటెన్‌పోలీస్, ఆస్ట్రేలియన్ ఫెడరల్‌పోలీస్‌లనుంచి వచ్చిన నిర్దిష్టమైన సమాచారంమేరకే ఈ దాడులునిర్వహించినట్లు సిబిఐ దికారులు తెలిపారు.

# ఆటోపైకి దూసుకువెళ్లిన ట్రక్కు పదిమంది మృతి, మరో ఏడుగురికి గాయాలు

**అహ్మదాబాద్, అక్టోబరు 4:** గుజరాత్‌లో ని వదోదరలో జరిగిన రోడ్డుప్రమాదంలో పది మంది మృతిచెందారు. రోడ్డుపైనే ప్రయాణిస్తున్న ఆటోపైకి ట్రక్కు దూసుకుపోవడంతో అక్కడికక్కడే పదిమంది చనిపోయారు. మరో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారందరినీ సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వదోదర నగరంలోని ఎయిర్‌ఫోర్స్ దర్జీపుర సమీపంలో ఒక ట్రక్కు, ఆటో ఢీకొన్నాయి. ట్రక్కు ఆటోను ఢీకొట్టిన తర్వాత ట్రైలర్ ఎయిర్‌ఫోర్స్ కాంపౌడ్ గోడను ఢీకొట్టింది. జాతీయ రహదారి నంబరు 48పై దర్జీపురా ఎయిర్‌ఫోర్స్ కాంప్లెక్స్ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పదిమంది చనిపోయారు. మరో ఏడుగురు గాయపడ్డారు. ట్రక్కుఢీకొనడంతో ఆటో తక్కుతుక్కు అయిపోయింది. ఈ ప్రమాదం తెలిసిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బందిస్థానికప్రజలు అక్కడకు చేరుకుని సహాయక చర్యలుచేపట్టారు. అగ్నిమాపక దళం, ఎయిర్‌ఫోర్స్ బృందంట్రైలర్‌ను కట్‌చేసి మృతదేహాలు వెలికితీసారు. ఈప్రమాదంతో హైవేపై ఎక్కువ సేపు ట్రాఫిక్ జామ్ అయింది.



ప్రమాదంపై ప్రధానిమోడీ విచారం వ్యక్తంచేసారు. మృతుల కుటుంబాలకు క్షతగాత్రులకు ప్రధాని మోడీ సానుభూతి ప్రకటించారు. వడోదర జిల్లాలోజరిగినప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులు సత్వరమే కోలుకోవాలని ప్రధానిమోడీ తన ట్వీట్‌లో ఆకాంక్షించారు.

# మహారాష్ట్ర, బీహార్ రాజకీయనేతలకు ఉప ఎన్నికల సవాళ్లు



**రాయ్‌పూర్, అక్టోబరు 4:** దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాల్లోని ఏడు అసెంబ్లీ స్థానాలకు నిర్వహించనున్న ఉప ఎన్నికలు ఆరాష్ట్రాల్లోని అధికార పార్టీలకు సవాల్‌గా మారుతున్నాయి. ఒకటి, రెండునియోజకవర్గాలకేపరిమితం అయినా కూడా ఈ ఉప ఎన్నికలు ఆ రాష్ట్రాల్లోని అధికార నేతలకు ప్రతిష్టాత్మకమే అవుతుంది. ఇటీవలే అధికార మార్పిడితో ముఖ్యమంత్రి పదవులు చేపట్టిన మహారాష్ట్రలోని ఏకనాథ్‌షిండే, బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌లకు ఈ ఉప ఎన్నికలు అత్యంత కీలకమేనని చెప్పాలి. ఎందుకంటే బిజెపికి గుడ్‌బై చెప్పి మహాకూటమి సాయంతో బీహార్‌లో నితీష్‌కుమార్ ముఖ్యమంత్రి పదవిని చేపడితే మహారాష్ట్రలో ఎంవిఎ కూటమిని చీల్చి శివసేన వర్గాన్ని విభజించి తన వర్గాన్ని బిజెపికి మద్దతుతో అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా ఏక్‌నాథ్‌షిండే పదవిలోకి వచ్చారు. పేరుకే ఆయన సిఎం అయినా పాలన పగ్గాలు మొత్తం బిజెపిచేతుల్లోనే ఉంటాయన్నది తెలిసిందే. అందువల్ల ఇపుడు రాష్ట్రంలో ఏకైక స్థానానికి ఉప ఎన్నిక జరుగుతోంది. ఈ ఎన్నికకూడా అటు ఉద్ధవ్‌థాకరే, ఇటు షిండే వర్గాలకు కీలకం. ఎటూ అధికారం అండ ఉన్నందున ఎన్నికల్లో గెలవడం పెద్ద మార్పేమీ కాకపోయినా రాజకీయ పక్షాలకు ఈ ఎన్నికలు కీలకం అవుతున్నాయి. ఉప ఎన్నికలను నవంబరు 3 న నిర్వహిస్తోంది. బీహార్, మహారాష్ట్రతో పాటు ఉత్తర ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలు, అదేవిధంగా తెలంగాణలోని మునుగోడు, నల్లగొండ స్థానాలకు, ఒడిశాలోని ఎస్సీ సీటు ధామ్‌నగర్, హర్యానాలోని ఆదంపూర్ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగనున్నాయి. బీహార్, మహారాష్ట్రల్లో రెండు, ఒక స్థానానికి ఉప ఎన్నికల జరగనుంది. జెడియు నేత బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ బిజెపికి బ్రేకప్ చెప్పినతర్వాత అక్కడి మొకమ్మ, గోపాల్‌గంజ్ స్థానాలకు ఉప ఎన్నికలకు వెళ్లనున్నాయి. ఇక మహారాష్ట్రలో శివసేనపై తిరుగుబాటు చేసి ముఖ్యమంత్రి పదవిని అధిష్టించిన ఏక్‌నాథ్‌షిండే నియోజకవర్గం తూర్పు అంధేరి స్థానం ఖాళీ అయింది. బీహార్‌లో జెడియు, ఆర్జెడి మరోవైపు కాంగ్రెస్, ఇతర పార్టీలు కలిసి మహాకూటమిగా వెలిశాయి. దాంతో ఇక్కడ రెండు స్థానాల్లో ఉప ఎన్నిక నిర్వహించాల్సి ఉంది. ఉప ఎన్నికలకు గాను ఎన్నికల కమిషన్ నామినేషన్‌ల పర్వం అక్టోబర్ 7 ను ప్రారంభమవుతుంది. అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరించుకునేందుకు అక్టోబర్ 17వరకు గడువు ఉంటుంది. నవంబర్ 3న ఉప ఎన్నికలు జరగనుండగా నవంబర్ 6న ఫలితాలు ప్రకటిస్తారు. ఆర్జెడి ఎమ్మెల్యే అనంత్‌సింగ్‌పై క్రిమినల్ కేసు నమోదు కావడంతో పార్టీ ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయడంతో మొకమ్మా సీటు ఖాళీ అయింది. ఇక గోపాల్‌గంజ్ బిజెపి సిట్టింగ్ ఎమ్మెల్యే సుభాష్ సింగ్ మరణంతో అక్కడి స్థానానికి కూడా ఉప ఎన్నికల అవసరమయింది. మొకమ్మా ఆర్జేడికి పెట్టనికోట. అదేవిధంగా బిజెపి గోపాల్‌గంజ్‌సీటును వరుసగా నాలుగు సార్లు గెలుచుకుంది.

ఇక తూర్పు అంధేరి నియోజకవర్గం శివసేన ఎమ్మెల్యే రమేష్ లట్కే ఈ యేడాది మే నెలలో దుబాయ్‌లో గుండెపోటుతో కన్నుమూసారు. దాంతో అక్కడి స్థానం భర్తీ చేయాల్సి ఉంది. రమేష్ లట్కే ప్రాతినిథ్యం వహించిన స్థానానికి ఆయన భార్య రుతుజను ఉప ఎన్నిల్లో పోటీ చేయిం చాలని శివసేన అనుకుంటుండగా మాజీ కార్పొ రేటర్ ముర్జీ పటేల్‌ను పోటీకి నిటబెట్టాలని బిజెపి ప్రయత్నిస్తున్నది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1960, మృతులు 7

## దేశంలో మొత్తం కరోనా బాధితులు4,45,99,466

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1960 కేసులు నమోదయ్యాయి. 7 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,45,99,466కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,36,152 మంది కోలుకోగా 34,598 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,716కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.74 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,22,432కి చేరగా,79,71,346మంది వరకు కోలుకున్నారు.1,48,347మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,08,617కి చేరింది.

# వైరస్ అలికిడితో ప్రజల్లో అలజడి

## ప్రపంచంలో 62.38 కోట్లకు బాధితులు

## 65.55 లక్షలమంది మృతులు

**జెనీవా, అక్టోబరు 4:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కొత్తకేసులతోపాటు సీరియస్ కేసులు కూడా కొంతమేర కలవరం పుట్టిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి మొత్తం 62.38 కోట్లమందికి కరోనాసోకి వారిలో 65.55 లక్షలమంది చనిపోయారు. మరో 39,345 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 60.40 కోట్లమందివరకూ ఉంటే మరో 1.32 కోట్లమందికిపైగా ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్‌దేశాల్లో మొత్తం 22.78 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.21 లక్షలమంది చనిపోయారు. మరో 9323 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 45.70 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.65 కోట్లమంది వైరస్‌బారినపడి 15.40 లక్షలమంది చనిపోయారు. 7978 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 34.63 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 19.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 14.80 లక్షలమంది చనిపోయారు. 10703 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# ఆర్మీలో చేరిన రెండు లక్షలమంది పౌరులు

## అందరికీ ఆరుశిక్షణా కేంద్రాల్లో తర్ఫీదు

## రష్యా రక్షణమంత్రి సెర్గేయి షోయిగు

**మాస్కో, అక్టోబరు 4:** రష్యాపౌరులనుంచి కుటుంబానికి ఇద్దరుచొప్పున సైనికులుగా రావాలని అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ఇచ్చిన పిలుపుమేరకు ఇప్పటివరకూ రెండులక్షలమందికిపైగా పౌరులు సైన్యంలో చేరారని రక్షణ మంత్రి సెర్గెయి షోయిగు తెలిపారు. గతనెల 21వ తేదీ అధ్యక్షుడు పుతిన్ ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజువరూ రెండులక్షలమంది పౌరులు ఆర్మీలోప్రవేశించారని ఆయన తెలిపారు. ఉక్రెయిన్‌లో మాస్కోదళాలను మరింతపెంచడంకోసమే రష్యా పౌరులనుంచి ఆర్మీలోకి రావాలని పుతిన్ ఆంక్షలు ప్రకటించారు. ఈ సమీకరణ పాక్షికమేనని, మూడులక్షలమందికిపైగా ఆర్మీలో నియమించుకునే లక్ష్యంతో ఉన్నట్లు రష్యా రక్షణరంగం ప్రకటించింది. కొత్తగా సైన్యంలోచేరినవారికి 80 శిక్షణ మైదానాల్లో ఆరు శిక్షణా కేంద్రాల్లో తర్ఫీదునిస్తున్నట్లు తెలిపారు. సైనికసమీకరణపై రష్యాలో తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తం అయ్యాయి.

# తిరుమల బ్రహ్మోత్సవాలు



## అశ్వంపై శ్రీనివాసుడి కల్కిఅవతారం

**తిరుమల,అక్టోబర్4 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వెంకన్న సాలకట్ల వార్షికబ్రహ్మోత్సవాల్లో చివరివాహనం మంగళవారంరాత్రి అశ్వవాహనంపై కల్కిఅలంకారంలోభక్తులను కటాక్షించాడు. కలియుగాంతంలో స్వామి కల్కిమూర్తియై గుర్రంపై పయనిస్తూ ,ఖడ్గధారియై దుష్టశిక్షణం, శిష్టరక్షణం చేస్తాడని పురాణాలు పేర్కొన్నాయి. ఈ అశ్వవాహనత్వం, కల్కి అవతారాన్ని గుర్తుచేస్తుంది. శ్రీహరి శ్రీనివాసుడై ఈ లోకంలో వేంకటాచలం చేరి అక్కడ నుంచి పద్మావతిదేవిని పెళ్ళాడటానికి మొట్టమొదట వేటనెపంతో గుర్రంపైనే వచ్చాడట. దేవుడి రథాన్ని లాగేవి గుర్రాలే. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి,టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు ,టిటిడి అధికారులు పాల్గొన్నారు.

## మోక్షప్రదాయకం దేవదేవుని దివ్యరథం గోవిందనామస్మరణలతో మార్మోగిన సప్తగిరులు



**తిరుమల,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మవిద్యతే" ఆర్షవాక్కులు రథోత్సవం మోక్షప్రదాయకమని వివరిస్తూ దేవదేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరుడు మంగళవారం ఉదయం రథంపై అధిరోహించి భక్తకోటిని కటాక్షించాడు. భక్తులే అశ్వాలుగా గోవింద నామస్మరణల మధ్య అత్యంత భక్తివిశ్వాసాలతో లాగిన ఈ రథోత్సవం మాఢవీధుల్లో కన్నులపండువగా సాగింది.


కలియుగవైకుంఠం తిరుమల సప్తగిరుల్లో శ్రీనివాసుడికి స్వయంగా బ్రహ్మదేవుడే దగ్గరుండి తొమ్మిదిరోజులపాటు నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలలో ఎనిమిదవరోజు మంగళవారం ఉదయం నిత్యకైంకర్యాలు పూర్తిచేసుకు న్న తరువాత ఆలయం నుంచి భూదేవిశ్రీదేవిసమేత మలయప్పస్వామి వెలుపలకు వచ్చి విశేషఅలంకృతులై దివ్యరథంపై కొలువుదీరారు. ఆలయం ముందు ఈశాన్యభాగంలో కొలువైన రథంలో వేదమంత్రోచ్చరణల నడుమ స్వామివారిని బంగారుగొడుగు అమర్చిన మహోన్నరథంపై అధిరోహింపజేశారు. అర్చకులు కర్పూరహారతులిచ్చి ఆలయమాఢవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది. స్వామివారి రథంముందు భక్తులు ఏడుకొండలవాడా గోవిందా...వేంకటరమణ గోవిందా అంటూ నామస్మరణలతో స్వయంగా ఈ రథాన్నిలాగి భక్తిపారవశ్యంతో పునీతులయ్యారు. తిరుమాఢవీధులలో అడుగడుగునా భక్తులు కర్పూరనీరాజనాలు సమర్పించారు. గోవిందనామసంకీర్తనలు, పలురకాల భజనల నినాదాలు మిన్నుముట్టాయి. తిరుమలలో రథోత్సవం అన్నివిధాలా శ్రేష్టమైంది. ఆత్మరథికుడు, శరీరమే రథం. బుద్ధి సారథి, మనస్సు పగ్గం.ఇంద్రియాలే గుర్రాలు. విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంలో పోల్చడంతో స్థూలశరీరం వేరని, సూక్ష్మశరీరం వేరని,ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. తిరుమాఢవీధులలో రథోత్సవంలో ఎలాంటి అపశృతులు, అవాంఛనీయసంఘటనలు జరగకుండా టిటిడి ఇంజనీరింగ్ అధికారులు, భద్రత సిబ్బంది చర్యలు తీసుకున్నారు. ఈ రథోత్సవంలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, రాష్ట్రమంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు పోకల అశోక్‌కుమార్, రామేశ్వరరావు, మధుసూదన్‌యాదవ్, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహాకిశోర్, సిఇ నాగేశ్వరరావు, తిరుపతి సిఐలు పి.జగన్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, ఆలయ పేష్కార్ శ్రీహరి, విజిఓలు బాలిరెడ్డి,మనోహర్ అర్చకులు పాల్గొన్నారు.

## స్వామి వారి సేవలో ఆడిపాడిన కళాకారులు



**తిరుమల,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంలోని కలియుగవైకుంఠం తిరుమల సప్తగిరులపై శ్రీవేంకటేశ్వరునికి అత్యంత రమణీయంగా తొమ్మిదిరోజులు జరిగిన సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో పలురాష్ట్రాలకు చెందిన కళాకారులు దేవదేవుని ముందు భక్తితో ఆడిపాడి పరవశులయ్యారు. రెండేళ్ళ తరువాత ఆలయ మాఢవీధుల్లో అశేషభక్తుల మధ్య జరిగిన బ్రహ్మోత్సవ వాహనసేవల ముందు ఆధ్యాత్మిక భక్తిభావం కలిగించేందుకు వివిధ కళారూపాలు అద్భుతంగా ప్రదర్శనలిచ్చారు. ఈ కళారూపాల కళాకారులు ఈ ఏడాది 7 రాష్ట్రాలు, 91బృందాలులో 1906మంది కళాకారులుకు టిటిడి ధార్మిక ప్రాజెక్టు భాగస్వామ్యం కల్పించింది. దక్షిణాది, ఉత్తరాధిరాష్ట్రాల నుంచి కళాకారుల కళారూపాలకు ప్రాధాన్యతనిచ్చారు.తొమ్మిదిరోజులు ఏడుకొండల్లో స్వామివారి చెంత మేమూ సేవకులమేనంటూ ఆనందపరవశులయ్యారు. ఒకరేమిటి వేలసంఖ్యలో నిష్ణాతులైన కళాకారులు కేరళ,కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు,తెలంగాణా, ఆంధ్రప్రదేశ్,గుజరాత్, మధ్యప్రదేశ్,ఒరిస్సా తదితర రాష్ట్రాలనుంచి విచ్చేసి రోజువారీగా జరిగే ఆయా వాహనసేవలకు అనుగుణంగా తమతమ నైపుణ్యాలను భక్తులనుఆకట్టుకునేలా అద్భుతంగా భక్తిపారవశ్యంతో ప్రదర్శనలిచ్చారు. ఈ అద్భుతమైన కళాకారుల రూపాలు శ్రీమ హావిష్ణువుగా, శ్రీసీతారామలక్ష్మణులుగా, నాగకన్యలుగా, దేవలోకంలో శ్రీమహావిష్ణువు అవతారంలో ఇలా ఒకటేమిటి భక్తులు భక్తిభావంతో తన్మయత్వం చెందేలా ఏడుకొండలవాడా వేంకటరమణా గోవిందా...గోవింద అంటూ ఈ కళారూపాలు అద్భుతంగా ప్రదర్శించారు. భక్తిభావంతో స్వామివారి చెంత ఆడిపాడుతూ నృత్యాలు చేస్తూ..ఈ జన్మకు ఇది చాలు స్వామీ అంటూ తన్మయులయ్యారు.

## నేడు రోజంతా భక్తులకు పుణ్యస్నానం టిటిడి ఇఒ ధర్మారెడ్డి



**తిరుమల,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** పరమపవిత్రమైన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి పుష్కరిణిలో బ్రహ్మోత్సవాల ఆఖరుఘట్టంగా(నేటి)బుధవారం ఉదయం జరిగే చక్రస్నానమహోత్సవానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేపట్టామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. పరమపవిత్రంగా భావించే ఎన్నో వేలకోట్లతీర్థాలు కలిసే పుష్కరిణిలో భక్తులు చక్రస్నానమహోత్సవ సమయంలోనేగాక రోజంతా పుణ్యస్నానాలాచరించవచ్చని తెలిపారు. తిరుమల దేవునికి జరుగుతున్న తొమ్మిదిరోజుల సాలకట్లవార్షిక బ్రహ్మోత్సవ వైభవంబుధవారం ఉదయంతో ముగింపుకుచేరుకుంటుంది.

బ్రహ్మోత్సవాల్లో చివరివాహనంగా అశ్వవాహనంకాగా ,చివరిఘట్టంగా చక్రస్నానమహోత్సవం నిర్వహిస్తారు. చక్రత్తాళ్వార్‌కు జరిగే ఈ పవిత్ర కార్యక్రమం ఆలయానికి పక్కనేవున్న శ్రీవరాహస్వామి ఆలయంకు ఆనుకుని ఉన్న పుష్కరిణిలో జరుగుతుంది. నేటి ఉదయం 6గంటల నుంచి 9గంటల మధ్య ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. భక్తులు పుష్కరిణిలోనికి ప్రవేశించేందుకు, తిరిగి వెలుపలకు వెళ్ళేందుకు వీలుగా ప్రవేశ,నిష్క్రమణ మార్గాలు ఏర్పాటుచేయడం జరిగింది.



శిక్షణ శిబిరం ప్రారంభసభలో ప్రసంగిస్తున్న మంత్రి సబితారెడ్డి. చిత్రంలో కమిషనర్ మహేష్ భగవత్, డిసిపి షేక్ సలీమా తదితరులు

## పోలీసులు సేవా కార్యక్రమాల నిర్వహణ ప్రశంసనీయం

### మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్ (సరూర్‌నగర్), అక్టోబరు 4, ప్రభాతవార్త:** పోలీసులు సామాజిక కోణంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ సహకారంతో మంగళవారం మహేశ్వరం పోలీస్‌స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని మంత్రి సబిత ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పోలీస్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తూనే మహేష్ భగవత్ సామాజిక సేవా దృక్పథంతో కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయమని అన్నారు. మహిళలు స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఉండాలని ఆమె సూచించారు. నేడు బ్యూటీషియన్, మగ్గం రంగాలకు బాగా డిమాండ్ ఉందనీ ఈ నేపథ్యంలో ఆయా రంగాల్లో డిఆర్‌డిఎ ద్వారా ఉపాధి శిక్షణ ఇప్పించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు షేక్ సలీమా, సంప్రీత్‌సింగ్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి సతీష్, విమెన్ ఫోరం జాయింట్ సెక్రటరీ లతా సుబ్రమణ్యం, ప్రజ్వల సంస్థకు చెందిన సునీత కృష్ణన్, సావిత్రి, పెద్ద సంఖ్యలో శిక్షణ మహిళలు పాల్గొన్నారు.

## జనం తిరుగుబాటు చేస్తారనే సిఎం కెసిఆర్ కొత్త డ్రామా

### బిజెపి నేత రవీంద్రనాయక్

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త :** ప్రజలు తిరుగుబాటు చేస్తారనే సిఎం కెసిఆర్ కొత్త డ్రామాకు తెరలేపారని బిజెపి నేత, మాజీమంత్రి రవీంద్రనాయక్ విమర్శించారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. జాతీయ స్థాయిలో ఏ నేతా కెసిఆర్‌ను నమ్మలేదన్నారు. తాజాగా బిఆర్ఎస్ పేరుతో కొత్త నాటక ప్రారంభించారన్నారు. ఔట్‌డేటెడ్ నేతలను పట్టుకుని తిరిగే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎన్నికలు, ఉప ఎన్నికల కోసమే ముఖ్యమంత్రి స్కీంలు ప్రకటిస్తారంటూ విమర్శలు గుప్పించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా గిరిజనులకు ఎంత నిధులు ఖర్చు చేశారంటూన ప్రశ్నించారు. తాను ఇచ్చిన ఏ ఒక్క హామి నెరవేర్చకుండా ప్రజల దృష్టిని మరల్చేందుకు కెసిఆర్ ప్రయత్నం చేస్తున్నారన్నారు.

రిజర్వేషన్ల పెంపుపై టిఆర్ఎస్ గిరిజన మహిళా ఎంపిలు ఎన్నిసార్లు మాట్లాడారంటూ ప్రశ్నించారు. గిరిజన ప్రాంతాలోన్ల అభివృద్ధికి ఎన్ని పథకాలు ఉన్నాయో టిఆర్ఎస్ గిరిజన ఎంపి, మంత్రులకు తెలుసా? అన్నారు. గిరిజనుల కోసం కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులు వినియోగించుకపోవడంపై అవి వెనక్కి వెళ్లిపోయాయయన్నారు. గిరిజన బంధుకు నిధులు కేటాయించరా? ఎక్కడ ఉన్నాయంటూ ప్రశ్నించారు. గిరిజన ఇంటికి రూ.10లక్షలు ఇచ్చిన తరువాతే ఉప ఎన్నిక ప్రచారానికి రావాలన్నారు. తెలంగాణ గురించి పోరాడిని కుటుంబాలను సిఎం కెసిఆర్ ఏనాడైనా కలిసారా అంటూ ప్రశ్నించారు.

## మునుగోడు ఉపఎన్నిక కేంద్ర బలగాల పర్యవేక్షణలో జరగాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌ను కోరిన బిజెపి నేతలు

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త :** మునుగోడు ఉపఎన్నిక సక్రమంగా నిర్వహించాలని, కేంద్ర బలగాల పర్యవేక్షణలో జరపాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌ను బిజెపి ప్రతినిధులు బృందం కోరింది. మంగళవారం బుద్ధభవన్‌లో ప్రధాన ఎన్నికల అధికారిని బిజెపి ప్రతినిధులు నల్లు ఇంద్రసేనారెడ్డి, దుగ్యాల ప్రదీప్‌కుమార్, ప్రకాశ్‌రెడ్డి, ఆంటోనిరెడ్డి కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నల్లు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ డబ్బు, మద్యంతో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి ఎట్టి పరిస్థి తుల్లోనూ గెలవాలని టిఆర్ఎస్ ప్రయత్నిస్తుందని ఆరోపించారు. బిజెపిలో చేరిన కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని, దీనిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని నివేదించినట్లు తెలిపారు. గతంలో అంబులెన్స్‌లు, పోలీసు వాహనాల ద్వారా డబ్బులు సరఫరా చేశారని ఆరోపించారు. నగదు సరఫరా చేసే వాహనాలను పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగే విధంగా బాధ్యత వహించాలని కోరినట్లు తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన వికాస్‌రాజ్ సప్లిమెంటరీ ఓటరు జాబితా ఈనెల 8న ఇస్తామని చెప్పారని ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

## గోపాలమిత్రలకు 30 శాతం వేతనం పెంపు

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** గోపాలమిత్రలకు 30 శాతం మేర వేతనాలు పెంచాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు అందుబాటులో ఉంటూ పశువులకు కృత్రిమ గర్భాధారణ, వ్యాక్సినేషన్, నట్టల నివారణ మందు పంపిణీ తదతర కార్యక్రమాల్లో సేవలు అందిస్తున్న గోపాలమిత్రలకు ప్రస్తుతం ఇస్తున్న పారితోషికానికి అదనంగా 30 శాతం పెంచి ఇచ్చే విధంగా పశు సంవర్ధక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని 1,530 మంది గోపాలమిత్రలకు ప్రస్తుతం 8,500 రూపాయలు ఇస్తుండగా, 30 శాతం చొప్పున పెంచడంతో అది 11,050 రూపాయలకు చేరుకుంటుంది. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ మంత్రి శ్రీనివాసయాదవ్ దేశంలో ఎక్కడా లేని విధంగా గోపాలమిత్రలకు భారీగా పారితోషికాన్ని ఇస్తున్నట్లు చెప్పారు. గత మూడేళ్లుగా 14 లక్షల పశువులకు కృత్రిమ గర్భాధారణ నిర్వహించినట్లు తెలిపారు. గోపాలమిత్రల కృషి ఫలితంగా విజయ డెయిరీ పాల సేకరణ పెరిగిందని చెప్పారు.

## రాష్ట్రంలో 'బిసి బంధు' పథకం పెట్టండి

### సిఎం కెసిఆర్‌కు ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిసి బంధు పథకం ప్రవేశపెట్టి ప్రతి బిసి కుటుంబానికి 10లక్షలు మంజూరు చేయాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, బిసి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ సిఎం కెసిఆర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఓ లేఖ రాశారు. 'దళితబంధు' ప్రవేశపెట్టినందుకు దేశవ్యాప్తంగా మంచి పేరు వచ్చింది. అలాగే బిసిబంధు పథకం పెడితే దేశవ్యాప్తంగా 56శాతం జనాభా గల బిసిలకు మంచి సందేశం వెళ్తుందన్నారు. గత సంవత్సరం బిసి సంక్షేమసంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేయగా వచ్చే సంవత్సరం నుంచి బిసి బంధు పథకం ప్రవేశపెడతామని సిఎం ప్రకటించారని కానీ 14నెలలు గడిచినా బిసి బంధు పథకం ప్రవేశపెట్టకపోవడం రాష్ట్రంలోని 60లక్షల బిసి కుటుంబాలు తీవ్రంగా ఆందోళన చెందుతూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధికారం లోకి వచ్చి 8సంవత్సరాల 5నెలలు గడుస్తున్నా ..ఒక్కరికి కూడా బిసి కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వలేదన్నారు. ముఖ్యంగా బిసి కార్పొరేషన్‌ను ఎండి లేఖపోవడంతో ఉనికి అస్తిత్వం లేకుండా పోయిందన్నారు. కావున బిసి వ్యతిరేక చర్యలు మార్చుకుని బిసి కార్పొరేషన్ ఆఫీసులను పునరుద్ధరించి రుణాలు మంజూరు చేయాలని కోరారు.

# తెలుగుజాతికి రెండు నేత్రాలు అక్కినేని, ఎన్టీఆర్

- హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ
- ఈ యేడాది కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘంటసాల శతజయంతి ఉత్సవాలు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- ప్రముఖనటుడు మురళీమోహన్‌కు అక్కినేని జీవిత సాఫల్య పురస్కారం ప్రదానం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), అక్టోబరు 4, ప్రభాతవార్త :** తెలుగు సినీరంగ దిగ్గజాలు అక్కినేని నాగేశ్వరరావు, నందమూరి తారక రామారావులని, తెలుగుజాతికి వారిద్దరు రెండు నేత్రాలవంటి వారని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అభివర్ణించారు. ఇద్దరిలో ఎవరి ప్రాముఖ్యత, నటన వారిదేనని, ఎక్కువ తక్కువ లేదని ఆయన స్పష్టం చేశారు. చిన్నతనంలోనే అక్కినేని సినిమాలు మొదటిరోజే చూసేవాడినని, ఆయనతో తన సంబంధాలను గుర్తుచేసుకున్నారు. క్రమశిక్షణ, నీతినిజాయితీకి, ప్రేమ, మమకారాలకు మారుపేరైనా అక్కినేనికి సమానుడు ఎం.మురళీమోహన్ అని, సినీరంగంతోపాటు మరిన్నిరంగాల్లో ఉభయ తెలుగురాష్ట్రాల అభ్యున్నతికి సేవలందిస్తున్న మురళీమోహన్‌కు అక్కినేని పేరిట జీవిత సాఫల్య పురస్కారమివ్వడంతో ఎంతో సబబు అని, యావత్ చలనచిత్ర రంగానికి లభించిన అవార్డని దత్తాత్రేయ మురళీమెహన్‌ను అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సహకారంతో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, పద్మ విభూషణ్, నటసమ్రాట్ డా. అక్కినేని నాగేశ్వరరావు 99వ జయంతిని పురస్కరించి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో నవరసదీప్తి-నటరాజమూర్తి ఎఎన్ఆర్ శీర్షికన డా. పి.విజయబాబు సభాధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా విచ్చేసిన హర్యానా గవర్నరు బండారు దత్తాత్రేయ, కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖల మంత్రి జి.కిషన్‌రెడ్డిలు విశిష్ట అతిథులు ఓలేటి పార్వతీశం, వంశీరామరాజు, దైవజ్ఞశర్మ, ఎస్.బి.సుధాకర్ తదితరులతో కలిసి ప్రముఖ సినీనటుడు, నిర్మాత, పూర్వ పార్లమెంటు సభ్యుడు ఎం.మురళీమోహన్‌ను ఘనంగా సత్కరించి ప్రతిష్టాత్మక అక్కినేని జీవిత సాఫల్య పురస్కారం ప్రదానం చేశారు. అనంతరం పలువురికి అక్కినేని సేవాదీప్తి, అక్కినేని ఆత్మీయ పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరైన అజాతశత్రువు, జీవించినంత కాలం వెండితెరపై కనిపించిన మహానటుడు అక్కినేని నాగేశ్వరరావు జీవితం ఒక తెరిచి పుస్తకమని, అన్ని రంగాల్లోని వారందరికీ ఆత్మీయులని కొనియాడారు. అక్కినేని పేరుమీద మురళీమోహన్‌కు జీవిత సాఫల్య పురస్కరమివ్వడం ఎంతో సముచితం, సందర్భోచి తమన్నారు.



ప్రముఖ నటుడు ఎం.మురళీమోహన్‌ను అక్కినేని జీవితసాఫల్య పురస్కారంతో సత్కరిస్తున్న హర్యానా గవర్నర్ దత్తాత్రేయ, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, విజయబాబు, దైవజ్ఞశర్మ తదితరులు

తెలుగు చలన చిత్రసీమకు ప్రపంచవ్యాప్తంగా మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చిన వారు ఎన్టీరామారావు, అక్కినేని నాగేశ్వరరావు, శోభన్‌బాబు, కృష్ణ, కృష్ణంరాజు తదితరులని, మద్రాసు నుండి హైదరా బాద్‌కు సినీరంగం తరలిరావడంలో కీలకపాత్ర పోషించారని, అందులో అక్కినేని ప్రథముడని గుర్తుచేశారు. చివరిగా అక్కినేనికి సినిమాల విజయం వెనుక ఘంటసాల పాటలున్నాయని, ఘంటసాల కేవలం యావత్ తెలుగుజాతికి చెందిన గొప్ప గాయకుడే కాదు స్వాతంత్ర్య సమరయోధుడని, 6నెలలపాటు జైలుశిక్ష అనుభవించారని, ప్రస్తుతం ఘంటసాల శతజయంతిని పురస్కరించుకొని ఉత్సవాలను భారత ప్రభుత్వం తరఫున నిర్వహిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పానని, తక్షణమే ఆయన అంగీకరించారని, భారతీయ 75 సంవత్సరాల ఆజాది అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఈ సంవత్సరం ఘంటసాల వంద సంవత్సరాల శతజయంతి ఉత్సవాలను భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించనున్నట్లు, రవీంద్రభారతి లేదా పరేడ్‌గ్రౌండ్స్‌లో కనీవిని ఎరుగనిరీతిలో జరపడానికి సిద్ధంగా భారత ప్రభుత్వముందని, శతజయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు అన్నిరకాల ఏర్పాట్లను చేస్తానని, దాన్ని విజయవంతం చేయాలని కిషన్‌రెడ్డి కోరారు.

విజయబాబు అధ్యక్షోపన్యాసంలో అక్కినేని నాగేశ్వరరావుతోపాటు స్వారూప్యతతో ఇక్కడున్న బండారు దత్తాత్రేయ, జి.కిషన్‌రెడ్డి, ఎం.మురళీ మోహన్‌లు శిక్షణ, క్రమ శిక్షణ, విలువల పరిరక్షణకి, భారతీయ సంస్కృతికి, సంప్రదాయాలకు, ఆధ్యాత్మికతకు ప్రతీకలని, వీటన్నిటిని ఆచరించి చూపించిన మహానుభావులని కొనియాడారు. సభకుముందు, సభానంతరం గాయనీగాయకులచే నిర్వహింపబడిన అక్కినేని చిత్రగీత లహరి ఆహుతులకు వీనులవిందు చేసింది.

## రాజకీయ కాంక్ష విస్తరణకే ముఖ్యమంత్రి జాతీయ పార్టీ

### పిసిసి ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కిగౌడ్



**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త :** రాజకీయ కాంక్షను విస్తరించేందుకు సిఎం కెసిఆర్ జాతీయ పార్టీ పెడుతున్నారని టిపిసిసి ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కిగౌడ్ అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ఏర్పడి ఎనిమిది సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల ఆకాంక్షను అడ్డంపెట్టుకుని కెసిఆర్ రాజకీయ కాంక్ష కోసం ఉద్యమ పార్టీ అని పెట్టి టిఆర్ఎస్‌ని స్థాపించి దోచుకుంటున్నారన్నారు. రాజకీయ కాంక్షను విస్తరించేందుకు బుధవారం జాతీయ పార్టీ పెడుతున్నారన్నారు. ఇప్పుడు జాతీయ పార్టీ అంటూ మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నాడన్నారు. ప్రత్యేక విమానాలు కొంటున్నారు, హెలికాప్టర్‌లు కొంటున్నాడు అంటేనే కెసిఆర్ దోపిడి ఏ స్థాయిలో ఉందో తెలిసిపోతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రదోపిడి అన్న కెసిఆర్ ప్రత్యేక రాష్ట్రంలో ఏం చేశాడన్నారు. 2014లో సమైక్య పాలనలో తెలంగాణాకు అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఏర్పాపు జరిగితే బహుజనులు, రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. ఏపిలో ఉన్న కాంగ్రెస్ కూడా తెలంగాణకు రావల్సిన నిధులు, ఉద్యోగాలు కూడా కాంప్రమైజ్ అవుతుందన్నారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చంద్రబాబు నాయుడు చేతిలోకి వస్తుందన్నారు. బిఆర్ఎస్ మొదలైతే టిఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు వాలంటరీ రిటైర్‌మెంట్ ఇస్తారన్నారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ఆలోచించాలన్నారు. తెలంగాణ జాతిపిత అని చెప్పుకుంటున్నాడన్నారు. కానీ కెసిఆర్ తెలంగాణ జాతీ ద్రోహి అన్నారు. మునుగోడు ఎన్నికల్లో టిఆర్ఎస్‌ను రాజకీయ బొంద పెట్టాలన్నారు. మునుగోడు ప్రజలు ముదనష్టపు కెసిఆర్ మూతి పగలగొట్టేలా తీర్పు చెబుతార న్నారు. ఎనిమిది సంవత్సరాలు పార్టీకి రూ.900కోట్లు ఉన్నాయంటే ఎవడి అబ్బ సొమ్ము అన్నారు. పార్టీ పెట్టుకోవడానికి జాగ లేకపోతే కొండా లక్ష్మణ్ బాపూజీ ఇల్లు ఇచ్చాడన్నారు. తెలంగాణ బహుజన బిడ్డలు ప్రాణాలు అర్పిస్తే కెసిఆర్ కుటుంబం కంపెనీలు పెట్టి వ్యాపారాలు విస్తరించాడన్నారు.

## సిఎం కెసిఆర్ దేశ రాజకీయాల్లోకి వెళ్లాలనుకోవడం శుభపరిణామం

### కేంద్రంలోనూ విజయం సాధించాలని దుర్గామాతకు పూజలు

### తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు దేశ రాజకీ యాల్లోకి వెళ్లాలనుకోవడం శుభపరిణామం అని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియే షన్ (టీఈఏ) పేర్కొంది. సీఎం కేసీఆర్ అక్కడ కూడా విజయం సాధించాలని దుర్గామాతకు పూజలు నిర్వహించినట్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చిలగాని సంపత్‌కుమార్ స్వామి తెలిపారు. దేశ రాజకీయాల్లోనూ కేసీఆర్ రాణించి ప్రధాని పదవిని అధిరోహించాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గాన్ని విస్తరించాలని నిర్ణయించిన నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర కోర్‌కమిటీ సమావేశం నిర్వహించినట్టు సంపత్ తెలిపారు. సమావేశంలో కొత్తగా కార్యవర్గంలో మార్పులు చేసినట్టు చెప్పారు. స్టేట్ సెక్రటరీ జనరల్‌గా జి నిర్మల, ప్రధాన కార్యదర్శులుగా పి పురుషోత్తం, సీహెచ్ ఆదిత్య, యూఎస్‌ఏ యాకుబ్‌పాష, జాజుల రంజిత్, అడిషనల్ జనరల్ సెక్రటరీగా వంకడోత్ హాతీరామ్ నాయక్, రాష్ట్ర కోఆర్డినేటర్‌లుగా వేముల రాధిక సురేందర్‌రెడ్డిగా ఎన్నుకున్నట్టు తెలిపారు. సీపీఎస్ రద్దు కొరకై దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా ఈ నెల 9 నుంచి కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు బస్సు యాత్రను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే దేశంలోని మూడు రాష్ట్రాలు సీపీఎస్‌ను రద్దు చేశాయని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ కూడా రాష్ట్ర ఉద్యోగులకు మేలు జరిగేలా సీపీఎస్‌ను రద్దు చేయాలని సంపత్‌కుమార సాన్వమి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులకు ఆయన దసరా(విజయదశమి) పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## నమ్మకానికి, అమ్మకానికి మధ్య జరుగుతున్న యుద్ధం

**11న మునుగోడు అభ్యర్థి పాల్వాయి స్రవంతి నామినేషన్**

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో జరగనున్న మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించి ప్రచారాన్ని మరింత వేగం పెంచాలని, నమ్మకానికి, అమ్మకానికి మధ్య జరుగుతున్న యుద్ధంటూ ఎన్నికల ప్రచారం చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించి వ్యూహంపై మంగళవారం గాంధీ భవన్‌లో మూడు గంటల పాటు చర్చించారు. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో పాటు సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించి అంశంపై చర్చించారు. ఉప ఎన్నిక ప్రచారం, టిఆర్ఎస్, బిజెపిలను ఎలా ఎదుర్కోవాలి. ఈనెల 11వ తేదిన కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి నామినేషన్ దాఖలు చేయనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. మహిళా అభ్యర్థికి అవకాశామిచ్చా మన్న విషయాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని నేతలకు దిశా నిర్దేశనం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి స్రవంతి ఈనెల 11న రెండు సెట్లు, 14న భారీ సమీకరణతో మరో సారి నామినేషన్ దాఖలు చేసేలా ప్రణాళిక చేశారు. ఈనెల 9వ తేది నుంచి 14వ తేది వరకు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో పాటు సీనియర్ నేతలంతా మునుగోడులోనే మకాం వేయనున్నారు. ఉప ఎన్నిక నమ్మకానికి, అమ్మకానికి మధ్య జరుగుతున్న యుద్ధమంటూ ఎన్నికల ప్రచారం చేయాలని నిర్ణయించారు. సమావేశం అనంతరం పాల్వాయి స్రవంతి మీడియాతో మాట్లాడారు. మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించి నాయకులంతా సహకరిస్తారని చెప్పారన్నారు. త్వరలోనే కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా ప్రచారంలో పాల్గొంటారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధే తమను విజయపథంలో నడిపిస్తుందని ఆమె అన్నారు.

## కేంద్ర ద్రవ్యలోటు రూ.5,41,601 కోట్లు

- ఇప్పటి వరకూ రూ.13.9 లక్షల కోట్ల వ్యయం
- కీలక మౌలిక వసతుల ఉత్పత్తి 3.3 శాతం వృద్ధి

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం మొత్తం వ్యయాలు ఇప్పటి వరకూ 13.9 లక్షల కోట్ల రూపాయలు కాగా, వార్షిక బడ్జెట్ అంచనాల్లో ఇది 35.2 శాతంగా నమోదైంది. గత 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి బడ్జెట్ అంచనాల్లో ఈ వ్యయం 36.7 శాతంగా రికార్డయింది. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ ద్రవ్యలోటు ఇప్పటి వరకూ 5,41,601 కోట్ల రూపాయలుగా నమోదైంది. జీడీపీలో ఈ ద్రవ్యలోటు 6.4 శాతానికి పరిమితం కావచ్చని కేంద్రం అంచనా వేసింది. 2022-23 ఆర్థిక సంవత్సరం మొత్తం ద్రవ్యలోటు లక్ష్యం 16.61 లక్షల కోట్ల రూపాయల్లో ఇది 32.6 శాతానికి సమానం. అయితే ఈ తొమ్మిది నెలల కాలంలో దేశంలోని ఎనిమిది కీలకమైన రంగాలు అభివృద్ధి చెందాయి. ఈ విషయాలను కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ విభాగం తాజాగా తెలిపింది. కేంద్ర ప్రభుత్వ మొత్తం వసూళ్ల పన్నులతో సహా 8,48 లక్షల రూపాయలు కాగా, వార్షిక బడ్జెట్ అంచనాల్లో ఇది 37.2 శాతంగా ఉంది. అదే 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఇదే సమయానికి ప్రభుత్వ మొత్తం వసూళ్ల బడ్జెట్ అంచనాల్లో 40.9 శాతంగా ఉన్నాయి. అంటే గత ఆర్థిక సంవత్సరం ఇదే సమయం కంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వసూళ్లు 3.7 శాతం మేర తగ్గుదల నమోదైంది. ఇక పన్నుల ద్వారా వచ్చే ఆదాయం 7 లక్షల కోట్ల రూపాయలు కాగా, ఈ ఏడాది బడ్జెట్ అంచనాల్లో ఇది 36.2 శాతంగా రికార్డయింది. అలాగే ఎనిమిది కీలక మౌలిక వసతులకు సంబంధించిన రంగాల ఉత్పత్తిలో వృద్ధి రేటు నమోదైంది. ఈ ఎనిమిది కీలక మౌలిక వసతుల రంగాల ఉత్పత్తి అగస్టులో 3.3 శాతం, జూలై నెలలో కూడా 4.5 శాతం మేర వృద్ధి చెందింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుండి అగస్టు నెల వరకూ ఈ ఎనిమిది కీలక రంగాలైన బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్తప్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్ రంగాల్లో వృద్ధి రేటు 9,8 శాతంగా నమోదైంది. అగస్టు నెలో సహజ వాయువు, ముడి చమురు ఉత్పత్తి వరుసగా 0.9 శాతం, 3.3 శాతం చొప్పున క్షీణించాయి. ఎరువుల ఉత్పత్తి మాత్రం 11.9శాతం మేర రాణించడం విశేషం.

## అప్పుల రాష్ట్రంగా తెలంగాణ

### పేదలను మోసగిస్తున్న సిఎం కెసిఆర్

**చిన్నశంకరంపేట, అక్టోబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బడి, గుడుల కంటే మందు దుకాణాలే ఎక్కువగా ఉన్నాయని వైఎస్సార్‌టిపి అధినేత్రి షర్మిల అన్నారు. మంగళ వారం ప్రజాప్రస్థానం యాత్రం రెండోరోజు చిన్న శంకరం పేట మండలం రుద్రారం, చందంపేట గ్రామాల మీదుగా సాగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్య మంత్రి గాంధీనని చెప్పుకోవడం ఏమిటని, తెలంగాణ వచ్చింది ఎంతోమంది అమరుల త్యాగాలతోనే అని అన్నారు. గాంధీ అయితే రాష్ట్రంలో ఇన్ని మద్యం దుకాణాలను తెరిపించే వారు కాదని అన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్‌టిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏకకాలంలోనే రైతులకు లక్ష రుణ మాఫీ చేస్తానని, ప్రతి విద్యార్థికి ఉపకార వేతనాలను ఆ సంవత్సరంలోపే అందిస్తానని అన్నారు. రాష్ట్ర సాధనకు కేసీఆర్ ఇంట్లో ఎంతమంది ఆత్మబలిదానాలు చేసుకున్నారని, గడ్డాలు పెంచి, దొంగ దీక్షలు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో దోచుకున్నది సరిపోక.. దేశాన్ని ఏలడానికి బయలుదేరిన మహానీయుడు మన ముఖ్యమంత్రే అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ప్రతి వర్గాన్ని ముఖ్యమంత్రి మోసం చేశారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే టిఆర్ఎస్‌కు గుణపాఠం చెబుతారని అన్నారు.



చందంపేటలో మాట్లాడాతున్న షర్మిల

## ఇద్దరి ప్రాణాలు తీసిన ఈత సరదా

### నానాజీపూర్ వాటర్‌ఫాల్స్‌లో మునిగి జూకల్ వాసులు మృతి

**శంషాబాద్ అక్టోబరు 4, ప్రభాతవార్త :** ఈత సరదా ఇద్దరి యువకుల ప్రాణాలను బలి తీసుకున్నది. శంషాబాద్ మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన మహేందర్ చారి, నదీమ్ అనే ఇద్దరు యువకులు పక్క గ్రామం అయినా నానాజీపూర్ గ్రామంలో నుండి వెళ్తున్న వాటర్ ఫాల్స్‌లో ఈత కొట్టడానికి వెళ్లి మరణించిన సంఘటన మంగళవారం వెలుగుచూసింది. జూకల్ గ్రామానికి చెందిన వడ్ల మహేందర్ చారి, కార్పెంటర్ వృత్తి చేసుకుంటూ జీవిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన నదీమ్ స్కూటర్ మెకానిక్‌గా పని చేస్తున్నాడు. వీరిద్దరూ కలిసి సోమవారం నానాజీ పూర్ గ్రామం మీదుగా హిమాయత్ సాగర్ వెళ్లే వరద కాలువ వద్ద స్నానం చేయడానికి వెళ్లారు. కాలువ ఎగువ ప్రాంతంలో గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తుం డడంతో నానాజీపూర్ వద్ద వాటర్ ఫాల్స్ ఏర్పడుతున్నాయి. చుట్టుపక్కల గ్రామాలతో పాటు నగరంలో నుండి కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చి ఇక్కడ సరదా గా గడుపుతున్నారు. సోమవారం వీరిద్దరూ అక్కడికి వెళ్లి ఈత కొట్టేందుకుగాను బట్టలు మొబైల్ ఫోన్ ఒడ్డుపై పెట్టి నీటిలోకి వెళ్లారు. వారు ఇక్కడికి వచ్చే విషయం ఇంట్లో కూడా తెలపకపోవడంతో సాయంత్రం ఇంటికి రాలేదని ఇరు కుటుంబాల వారు అటు ఇటు వెతికిన ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు ఇక్కడ బట్టలు మొబైల్ ఫోన్ ఉండటాని గమనించి నీటిలో మునిగి ఉంటారని భావించారు. గజ ఈత గల సాయంతో ఇద్దరి మృతదేహాలను వెలికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఉస్మానియా ఆసుపత్రికి తరలిం చారు. దీంతో జూకల్ గ్రామంలో విషాదం నెలకొ న్నది. ఇద్దరు యువకులు ఒకేరోజు నీట మునిగి మరణించడం తీవ్ర సంచలనం రేకెత్తించింది. ఈ సంఘటనపై నానాజీపూర్ సర్పంచ్ కల్పనా సింహారెడ్డి, జూకల్ సర్పంచ్ గూడూరు నరసమ్మ, జూకల్ మాజీ సర్పంచ్ పోరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. ప్రభుత్వం కానీ పోలీస్ అధికారులు కానీ చొరవ తీసుకొని చెరువు దగ్గర ప్రమాద హెచ్చరిక సూచికలను ఏర్పాటు చేయాలని కోరారు. గత నెలలో కూడా ఓ యువకుడు మృతి చెందిన సంఘటనను వారు గుర్తు చేశారు. నానాజీపూర్ వాగు వద్ద నివారణకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.





## హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ శాసనమండలి టీచర్స్ నియోజకవర్గంలో అర్హులు ఓటరుగా నమోదు చేసుకోండి

### జిహెచ్‌ఎంసి అదనపు కమిషనర్ పంకజ

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త :** హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ శాసనమండలి టీచర్స్ నియోజకవర్గంలో ఆసక్తి అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని శాసనమండలి టీచర్ నియోజకవర్గ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి, జిహెచ్‌ఎంసి అదనపు కమిషనర్ పంకజ వెల్లడించారు. శాసనమండలి టీచర్స్ నియోజకవర్గంలో ఓటరు నమోదుకు అక్టోబరు 1న నోటిఫికేషన్ జారీ చేశారన్నారు. అక్టోబరు 1వ తేది నుంచి నవంబరు 7వ తేది వరకు ఓటరు నమోదుకు ఫారం.19 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అట్టి నియోకవర్గంలో ఆరు సంవత్సరాల పాటు స్థానికంగా నివాసితులై ఉండాలి. మూడు సంవత్సరాల పాటు ఏదైనా పాఠశాలలో టీచర్‌గా పనిచేసిన అనుభవంగల వారు అర్హులు అన్నారు. ఓటరు నమోదుకు సంబంధించి ఈఆర్‌ఓలు, అసిస్టెంట్ ఈఆర్‌ఓలు సంబంధిత జిల్లాల ఆర్‌డిఓ, తహశీల్దార్, జిహెచ్‌ఎంసి పరిధిలో నియోజకవర్గ ఈఆర్‌ఓలుగా వ్యవహరిస్తున్న డిప్యూటీ కమిషనర్లను సంప్రదించి ఫారం.19 ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తు పూర్తి చేసి సంబంధిత సర్వీస్ సర్టిఫికెట్ జతచేసి తిరిగి అక్కడే అందజేయాలన్నారు. ఆన్‌లైన్ సిఈఓ వెబ్‌సైట్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చునన్నారు. ఆన్‌లైన్‌లో కూడా సర్వీస్ సర్టిఫికెట్ అప్‌లోడ్ చేయాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## నేటి నుంచి నాలుగు రోజులపాటు వర్షాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 4:** బుధవారం నుంచి వచ్చే నాలుగు రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిన నేపథ్యంలో పలు జిల్లాలో వానలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## ప్రజలకు గవర్నర్ దసరా శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 4:** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి అని పేర్కొన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు ఆమె ఓ ప్రకటనలో తెలిపారు.


తెలంగాణ ప్రభుత్వం
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

ఫారం-6
ప్రాథమిక ప్రకటన

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

G2/2376/21 తేది: 29.12.2021.
గజిట్ నం. 170/21

నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలములోని ఎల్లికల్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.2.33 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్-74 నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్‌గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 2.33గుం॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్-74 నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకుగాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించుటకు నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము : ఎల్లికల్ మండలం : కల్వకుర్తి జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./ సబ్ డి. నెం. | పట్టా/ ఇనాం etc. | భూవర్గీకరణ మెట్ట/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏదైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణములు పక్కా | కచ్చా |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 637 | పట్టా | మెట్ట | 1.19 | వద్ద కల్తోజు లక్ష్మమ్మ భర్త:అంజనేయులు (1.19) వద్ద కల్తోజు అంజనేయులు తండ్రి: నర్సింహులు యం పుష్పలత తండ్రి: లక్ష్మణాచారి కల్తోజు నరేష్ తండ్రి : అంజనేయులు | 636 | 659 | 638 | 633 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 613 | పట్టా | మెట్ట | 0.11 | రామస్వామి తండ్రి : దిన్ననర్సయ్య (0.11) రాచాల సుదర్శన్ తండ్రి:నారాయణ దేవరెడ్డి మహేందర్‌రెడ్డి లింగారెడ్డి, గోపిరెడ్డి భీమ్‌రెడ్డి తండ్రి:సెంకర్‌రెడ్డి బొద్దుపల్లి వెంకయ్య తండ్రి: పుల్లయ్య | 626 | 612 | 610 | 615 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 552 | పట్టా | మెట్ట | 0.17 | ఈరమోని బొందయ్య తండ్రి:ఎట్టయ్య (0.17) గడ్డి ప్రదీప్ తండ్రి: బాలస్వామి గడ్డి శివలీల భర్త : శేఖర్ గడ్డి భాగ్యలక్ష్మి భర్త : తిర్పతయ్య ఈరమోని తిర్పతమ్మ భర్త : బొందయ్య ఈరమోని ప్రదీప్ తండ్రి: బొందయ్య | 564 | 554 | 553 | 566 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 553 | పట్టా | మెట్ట | 0.04 | ఈరమోని ప్రదీప్ తండ్రి: బొందయ్య (0.04) రాచాల సుదర్శన్ | 563 | 554 | 555 | 552 | లేవు | లేవు | లేవు | లేవు |

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలుగాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరవది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.
భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.
పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.
ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No.51, తేది : 25.07.2017 ద్వారా భూసేకరణ, నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013లోని అధ్యాయము-II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపు ఇవ్వడము జరిగినది.

సం/- ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ (భూ.సే). యంజి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ — సం/- సంయుక్త కలెక్టర్, నాగర్‌కర్నూల్ — సం/-జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR.NO: 725/LA/PP/Advt/Pub/2022-23



తెలంగాణ ప్రభుత్వము
నాగర్‌కర్నూల్ జిల్లా గజిట్
ఎక్స్‌ట్రార్డినరి
పబ్లిష్‌డ్ అథారిటి

నెం.ఇ2/1689/2021 నాగర్‌కర్నూల్ ..... రోజు తేది:12.05.2022
గెజిట్ నెం.141/22

భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

ఫారం -VII
(Declaration) రూఢీ ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలోని పోతేపల్లి గ్రామము వద్ద ప్యాకేజ నెం. 29 డిస్ట్రిబ్యూటరి కెనాల్ -82 ఎంజెఆర్ 21 గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.2.07 గుంటలు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్ -82 ఎంజెఆర్ 21 నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 2.07 గుం॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్ -82 ఎంజెఆర్ 21 నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించ దానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

గ్రామం: పోతేపల్లి మండలం: వెల్దండ జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర.సం. | సర్వే నం./సబ్ డి.నం. | పట్టా/ ఇనాం etc. | భూవర్గీకరణ మెట్ట/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 178 | పట్టా | మెట్ట | 0.24 | బోద బెచ్చిరెడ్డి తండ్రి వెంకటరెడ్డి (0.08) బోద విష్ణువర్ధన్‌రెడ్డి తండ్రి వెంకటరెడ్డి (0.08) బోద రవీందర్ రెడ్డి తండ్రి వెంకటరెడ్డి (0.08) బోద అనంతమ్మ భర్త వెంకటరెడ్డి | 179 | 177 | 157 | 174 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 157 | పట్టా | మెట్ట | 0.24 | వావిళ్ళ లోకేష్ తండ్రి లింగమయ్య (0.12) వావిళ్ళ సాయిబాబు తండ్రి రాములు (0.12) తగుళ్ళ చంద్రయ్య తండ్రి లచ్చయ్య తగుళ్ళ కొండల్ తండ్రి చంద్రయ్య | 186 | 156 | 188 | 179 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 156 | పట్టా | మెట్ట | 0.39 | అక్కి బాలస్వామి తండ్రి శాయన్న (0.39) అక్కి నర్సమ్మ భర్త బాలస్వామి తగుళ్ళ చంద్రయ్య తండ్రి లచ్చయ్య అక్కి తిరుపతయ్య తండ్రి బాలస్వామి అక్కి అలివేలు భర్త అంజయ్య అక్కి వెంకటమ్మ భర్త వెంకటయ్య | 157 | 158 | 155 | 157 | లేవు | లేవు | లేవు | లేవు |
| | మొత్తము | | | 2.07 | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు / ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.
భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.
పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.
సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గారి జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియ నందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియు లేవు.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే) యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ — సం/- సంయుక్త కలెక్టర్ నాగర్‌కర్నూల్ — సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR Ro.No.722/LA/PP-Advt/Agency/2022-23


# నకిలీ గూగుల్ మ్యాప్‌తో నకిలీ కస్టమర్ కేర్ కాల్‌సెంటర్



నకిలీ కస్టమర్ కేర్ కాల్‌సెంటర్ నిర్వాహకుల నుంచి జప్తు చేసిన సెల్‌ఫోన్లు, ఇతరవస్తువులను మీడియాకు చూపుతున్న సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్. చిత్రంలో సైబర్ క్రైం ఎసిపి ప్రసాద్ కూడా ఉన్నారు

## సిసిఎస్‌కు చిక్కిన మోసగాళ్లు

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** నకిలీ కస్టమర్ కేర్ కాల్ సెంటర్ ఏర్పాటు కోసం ఇద్దరు మోసగా ళ్లు ఏకంగా నకిలీ గూగుల్ మ్యాప్‌ను వాడి అమాయకులను నిండా ముంచిన వైనం ఇది. ఈ కేసులో ఇద్దరు మోసగాళ్లను సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 555 సెల్ ఫోన్లతో పాటు రెండు స్మార్ట్ ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్ మంగళవారం మీడియాకు వెల్లడించారు.

నగరంలోని రామాంతపూర్‌కు చెందిన మహమ్మద్ సలీం, మహమ్మద్ ఆరిఫ్‌లు అమాయకులను నిండా ముంచేందుకు తాముండే ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని నకిలీ కస్టమర్ కేర్ కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేశాడు. ఇందుకుగానూ నకిలీ గూగుల్ మ్యాప్‌లను రూపొందించారు. ఈ మ్యాప్‌లలో హైదరాబాద్, ముంబాయి, నోయిడా, వైజాగ్, బెంగళూరు లతో పాటు మరికొన్ని నగరాలను వుంచారు. ఈ ప్రాంతాలలని ప్రముఖ కంపెనీల కాల్ సెంటర్లను తాము స్థాపించిన నకిలీ కస్టమర్ కేర్ కాల్ సెంటర్‌కు అప్ లోడ్ చేశారు.

ఇదే సమయంలో ఆయా ప్రాం తాల వారు గూగుల్ సర్చ్ చేసిన సమయంలో తాము స్థాపించిన నకిలీ కస్టమర్ కేర్ కాల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సె ల్‌ఫోన్ నంబర్లు వచ్చే విధంగా అప్‌లోడ్ చేశారు. దీంతో ఆయా ప్రాంతాల వినియోగ దారులు తమకు ఏమైనా అవసరం వచ్చి గూగుల్‌కు ఫోన్ చేస్తే ముందుగా సలీం, ఆరిఫ్‌లు ఏర్పాటు చేసిన నకిలీ కస్టమర్ కేర్ కాల్ సెంటర్‌లోని సెల్‌ఫోన్‌లకు ఫోన్‌లు వెళ్లే విధంగా అంతా సెట్ చేశారు. ఇందుకోసం రామాంతపూర్‌లో తాము ఏర్పాటు చేసిన నకిలీ కస్టమర్ కేర్ కాల్ సెంటర్‌కు ఐఎఫ్‌బి1 గ్లోబల్ టెక్నో సర్వీస్‌గా నామకరణం చేశారు. ఇందులో కొంతమంది టెలికాలర్స్‌ను నియమించారు. కాగా తమ అ వసరా ల కోసం ఆయా ప్రాంతాల వినియోగదారులు గూగుల్‌లోని ప్రధాన కంపెనీలకు ఫోన్ చేస్తే సలీం, ఆరిఫ్ ఏర్పాటు చేసిన ఐఎఫ్‌బి1 గ్లోబల్ టెక్నో సర్వీస్‌కు వెళ్లేవి.

కాగా ఇందులోని టెలికాలర్స్ తమకు పరిచ యం వున్న టెక్నీషియన్స్‌ను వినియోగదారుల వద్దకు పంపి చిన్న చిన్న వాటికి కూడా 2500 రూపాయల నుంచి 5000 వేల రూపాయల బిల్లులు ఛార్జి చేసేవారు. ఇలా వచ్చిన దాంట్లో టెక్నీషియన్స్‌కు 40 శాతం ఇచ్చి మిగతాది సలీం, ఆరిఫ్ కాజేసేవారు.

కాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న సైబర్ క్రైం ఎసిపి ప్రసాద్ నేతృత్వంలోని పోలీసు బృందం ఇద్దరు మోసగాళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 500 సెల్‌ఫోన్లతో పాటు రెండు స్మార్ట్ ఫోన్లను జప్తు చేశారు. ఈ తరహా మోసాల పట్ల వినియోగదారులు జాగ్రత్తగా వుండాలని గజారావు భూపాల్ కోరారు.

# ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో లక్ష సీట్లు ఫ్రీజ్!

### 900 కాలేజీల్లో వివిధ కోర్సుల్లో ఆగిన సీట్లు
### ఫ్రీజింగ్ ఎత్తేయాలంటున్న ప్రైవేటు యాజమాన్యాలు

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో వివిధ కోర్సుల్లో సుమారు లక్ష సీట్లను ఫ్రీజ్ చేశారు. జీరో అడ్మిషన్ అయిన కాలేజీలను ఫ్రీజింగ్‌లో పెట్టగా.. జీరో అడ్మిషన్ అయిన కోర్సులను.. అలాగే 15 శాతం కంటే తక్కువ అడ్మిషన్లు అయిన కోర్సులను సైతం ఫ్రీజింగ్‌లో పెట్టారు. అయితే ఇలా ఫ్రీజింగ్‌లో పెట్టిన వాటిలో ఈ ఏడాది ఇప్పటికే 80 శాతం.. 40 శాతానికిపైగా అడ్మిషన్లు అయిన కోర్సులను సైతం ఫ్రీజింగ్‌లో పెట్టారని.. వెంటనే వాటిని తొలగించి ప్రస్తుతం కొనసాగుతున్న విద్యా సంవత్సరంలో వాటిని కొనసాగించాలని ప్రైవేటు డిగ్రీ కాలేజీల యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లను గత 6 సంవత్సరాలుగా డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్) పేరుతో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరం అడ్మిషన్లను చేపడుతున్నారు. అయితే ఈ ఏడాది 2022-23 విద్యా సంవత్సరంలో కూడా ఇప్పటికే 3 విడతల్లో దోస్త్-2022 ద్వారా అడ్మిషన్లను చేపడుతున్నారు. 4వ విడత అడ్మిషన్లలో భాగంగా ఈ నెల 2 నుంచి 7 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం సైతం ఇచ్చారు. అయితే మొదటి మూడు విడతల్లో జీరో అడ్మిషన్లు వచ్చిన కాలేజీలను, జీరో అడ్మిషన్లు వచ్చిన కోర్సులను.. వాటితోపాటు 15 శాతం కంటే తక్కువ వచ్చిన కోర్సులను ఫ్రీజింగ్‌లో పెట్టినట్టు ఉన్నత విద్యా మండలి ఉన్నతాధికారి తెలిపారు. ఇలా చేయడానికి గత మూడేళ్లల్లో కాలేజీల అడ్మిషన్లు, కోర్సుల అడ్మిషన్లు.. అలాగే గత మూడేళ్లుగా 15 శాతం కంటే తక్కువగా విద్యార్థులు చేరుతున్న కోర్సులను ప్రామాణికంగా తీసుకున్నట్టు చెప్పారు. ఆయా ప్రామాణికాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. అయితే దోస్త్ అడ్మిషన్లలో భాగంగా మొదటి మూడు విడతల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం ఇచ్చి.. ఇప్పుడు 4వ విడతలో అభయన్స్‌లో పెట్టడం సరైంది కాదని కేజీ టు పీజీ విద్యా సంస్థల కన్వీనర్ గౌరి సతీష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ఏడాదిలో ఏ ఏ కోర్సులకు అనుమతి ఇచ్చారో.. ఈ ఏడాది కూడా అవే కోర్సులను యధావిధిగా అనుమతించాలన్నారు. యూనివర్సిటీలు అనుబంధ గుర్తింపు ఇస్తున్నాయి.. ఉన్నత విద్యా మండలి అనుమతి ఇస్తోంది.. ప్రస్తుతం దోస్త్ 4వ విడతలో వెబ్ ఆప్షన్లు కొనసాగుతున్న సమయంలో కోర్సులు కనిపించకుండా అభయన్స్‌లో పెట్టడం సరైంది కాదన్నారు.

వెబ్ ఆప్షన్లు పూర్తయిన తరువాత ఏదైనా కాలేజీలో.. కోర్సులో 25 శాతం కంటే తక్కువ అడ్మిషన్లు వస్తే.. ఆయా కాలేజీల అభిప్రాయాలను తీసుకుని నిర్ణయం తీసుకోవాలి తప్ప.. ప్రస్తుతం వెబ్ ఆప్షన్లు ఫోర్స్‌లో ఉండగా కోర్సులను అబయన్స్‌లో పెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. 100 శాతం.. 80 శాతం.. 40 శాతం సీట్లు చేరిన కోర్సులను కూడా ఆల్ ఆఫ్ సడన్‌గా అబయన్స్‌లో పెట్టడం సరైన విధానం కాదన్నారు. ఇప్పటికైనా దోస్త్ కన్వీనర్ ఆలోచన చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు.

## ఆదిపురుష్‌పై ఎంపి హోంమంత్రి ఆగ్రహం

### చిత్రంలో వస్త్రధారణ హిందూభావాలకు విరుద్ధం



**భోపాల్, అక్టోబరు 4:** ఆదిపురుష్ బాలివుడ్‌చిత్రంలో దేవుళ్లను అభ్యంతరకర రీతిలో చిత్రించడంపై మధ్యప్రదేశ్ హోంమంత్రి నరోత్తమ్‌మిశ్రా ఆగ్రహం వ్యక్తంచేసారు. ఔమ్‌రౌత్ దర్శకత్వం లో వచ్చిన బాలివుడ్ చిత్రం ఆది పురుష్‌లో హిందూ దేవుళ్లను చూపించిన విధానం తప్పని ఆయన అన్నారు. తాను ఓంరౌత్ దర్శకత్వం వహించిన ఆదివురుష్‌ట్రైలర్‌చూసానని, రాముడిగా ప్రభాస్, రావణుడిగా సైఫ్ ఆలీఖాన్, సీతగా కృతిసనన్‌లు నటించారు.

తాను ఓంరౌత్ తీసిన ఆది పురుష్ ట్రైలర్‌చూసానని, హిందూ దేవుళ్లకు అలంకరించిన దుస్తుల విధానమే అభ్యంతరకరంగా ఉందని, హనుమాన్‌జీకి తోలుతోచేసిన దుస్తులుధరించినట్లు చూపించారని ఆయన అన్నారు. అలాగే హనుమాన్‌జీ దుస్తులు, ఇతర దేవుళ్లకు, రామాయణంలోని పాత్రలకు వస్త్రధారణ విదానం తీవ్ర అభ్యంతరకరంగాను, హిందువుల ధార్మికభావాలను దెబ్బతిసేవిధంగా ఉందని ఆయన అన్నారు.

ఈ దృశ్యాలు వెంటనే తొలగించనిపక్షంలో తాము న్యాయపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. గతంలోకూడా ఎంపి హోంమంత్రి చలనచిత్ర నిర్మాతలపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఏడాదిజులైలోనే లీనా మనిమేఖలైకి చెందిన కాలి డాక్యుమెంటరీపై కేసు నమోదుచేయాలని ఎంపి పోలీసులను ఆదేశించారు.

# బెయిల్ మంజూరయినా 12వ తేదీ తర్వాతే విడుదల

### మహారాష్ట్ర మాజీ హోంమంత్రికి ఎదురయిన వింతపరిస్థితి

**ముంబయి, అక్టోబరు 4:** మహారాష్ట్ర మాజీ హోంమంత్రి అనిల్‌దేశ్‌ముఖ్‌కు బాంబే హైకోర్టు బెయిల్ మంజూరుచేసింది. మనీలాండరింగ్ అభియోగాలు ఎదుర్కొంటున్న మాజీ హోంమంత్రిని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అరెస్టులుచేసిన సంగతి తెలిసిందే. అయితే అక్టోబరు 12వ తేదీవరకూ ఈ బెయిల్‌ను నిలిపివేసారు. సింగిల్‌బెంచ్ జస్టిస్ ఎన్‌జె జమాదార్ దేశ్‌ముఖ్‌కు బెయిల్‌మంజూరుచేసారు. ప్రస్తుతం అర్ధర్‌రోడ్‌జైలులో ఉంటున్న దేశ్‌ముఖ్‌కు బెయిల్ మంజూరు అయినా అక్టోబరు 12వ తేదీవరకూ ఉత్తర్వులు అమలును నిలిపివేసారు. అదనపు సొలిసిటర్‌జనరల్ అనిల్‌సింగ్ మాట్లాడుతూ సుప్రీంకోర్టులో ఆయన బెయిల్‌పై అప్పీలుచేస్తామని ప్రకటించారు. అంతేకాకుండా వారం రోజులపాటు కోర్టుకుశెలవులు ఉన్నాయని, అందువల్ల ఈ బెయిల్ ఉత్తర్వులను అక్టోబరు 14వ తేదీవరకూ నిలిపివేయాలనికోరారు. అయితే దేశ్‌ముఖ్ న్యాయవాది అనికేత్ నికమ్ ఈ స్టేఉత్తర్వులపట్ల అభ్యంతరం వ్యక్తంచేసారు. సుప్రీంకోర్టు ఈనెల 10వ తేదీ తిరిగి ప్రారంభం అవుతుందని, అందువల్ల ఈ బెయిల్ ఉత్తర్వులు అక్టోబరు 13వ తేదీనుంచి అమలులోకి వస్తాయని న్యాయమూర్తి వెల్లడించారు.



ఈ కేసులో లక్షరూపాయల పూచీకత్తుపై దేశ్‌ముఖ్‌కు కోర్టు బెయిల్ మంజూచేసింది. అయితే 13వ తేదీ తర్వాత కూడా దేశ్‌ముఖ్ విడుదలయ్యే అవకాశాలు లేవు. సిబిఐ ఆయనపై నమోదుచేసిన కేసులో సుప్రీంకోర్టు తీర్పు కూడా రావాల్సి ఉంది. గతనెల 28వ తేదీనే జస్టిస్ జమాదార్ దేశ్‌ముఖ్ అభ్యర్థనలపై రెండురోజులపాటు వాదనలను విన్నారు. ఉత్తర్వులు రిజర్వులో ఉంచారు. గతంలోనే సుప్రీంకోర్టు బాంబే హైకోర్టును ఎన్‌సిపినేత అభ్యర్థనను సత్వరమే విచారించాలని, ఆరునెలలుగాపెండింగ్‌లో ఉంచడంపై హైకోర్టునుప్రశ్నించడంతో వాదనలు విన్న హైకోర్టు సింగిల్‌బెంచ్ ఉత్తర్వులు జారీచేసింది.

తమ క్లయింట్ 72ఏళ్ల వయసున్న సీనియర్ సిటిజన్ అని ఆరోగ్యకారణాలరీత్యాకూడా ఆయనకు బెయిల్‌మంజూరుచేయాలని, ఆయనకు ఎలాంటి నేరచరిత్ర లేనందున బెయిల్‌మంజూరుచేయాలని వాదించారు. అయితే సిబిఐ సొలిసిటర్‌జనరల్ బెయిల్ దరఖాస్తుకు అభ్యంతరం వ్యక్తంచేసారు. దేశ్‌ముఖ్‌కు ఎలాంటి అనారోగ్యం లేదని, జైలు ఆసుపత్రిలో చికిత్స చేయలేనంత అనారోగ్యం ఆయనకు లేదని వాదించారు. కేసువివరాల్లోకివెళితే 2021 మార్చి 20వ తేదీ అప్పటి పోలీస్ కమిషనర్ పరమ్‌బీర్‌సింగ్ మహారాష్ట్రసిఎం ఉద్ధవ్‌థాకరేకు లేఖరాస్తూ హోంమంత్రి దేశ్‌ముఖ్ తన హోదాను దుర్వినియోగంచేస్తున్నారని, అధికా రాన్ని వినియోగించి అక్రమ లబ్ధికి ఒత్తిడిచేస్తున్నారని ఆరోపించారు. దేశ్‌ముఖ్ పోలీస్ అధికారి సచిన్‌వాజే మరికొందరు ప్రతినెలా తనకు వందకోట్ల రూపాయలు బార్లు, రెస్టారెంట్లనుంచి వసూలుచేసి ఇవ్వాలని ఆదేశించారని తెలిపారు.

2021 ఏప్రిల్ ఐదవ తేదీ హైకోర్టు ప్రాథమిక విచారణకు ఆదేశించింది. సిబిఐకి కేసును బదలాయించింది. వెనువెంటనే ఎన్‌ఫోర్స్‌మెంట్‌కూడా రంగంలోకి దిగింది. దేశ్‌ముఖ్‌పై మనీలాండరింగ్‌కేసులునమోదుచేసింది. 2021 ఏప్రిల్ 21వ తేదీ దేశ్‌ముఖ్‌పై ఐపిసి సెక్షన్ 120 కింద నేరపూరిత కుట్రకు పాల్పడ్డారని, ప్రజాప్రాతినిధ్య చట్టం, మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసింది.

## హిందూ మహాసభను నిషేధించాలి

### రాష్ట్ర పోలీసు గృహనిర్మాణ సంస్థ చైర్మన్ కోలేటి దామోదర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 4:** జాతిపిత మహాత్మా గాంధీని ఘోరంగా అవమానపర్చిన హిందూ మహాసభను తక్షణం నిషేధించాలని తెలంగాణ రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ కోలేటి దామో దర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతిపిత మహాత్మాగాంధీకి కలకత్తాలో తీరని అవమానం జరగడం పట్ల విచారం వ్యక్తం చేశారు. హిందూ మహాసభ ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో గాంధీజిని మహిషాసురుడిగా మార్చడం దుర్మార్గచర్యని అయన మంగళవారం ఓ ప్రకటనలో ఖండించారు. జాతిపితకు ఇంతకు మించిన అవమానం మరొకటి లేదని ఆయన పేర్కొన్నారు. దేశంలోని ప్రతి పౌరుడికి ఇది అవమానమేనని, గాంధీజికి జరిగిన అవమానంపై బిజెపి ఏమీ చెబుతుందని ఆయన ప్రశ్నించారు. మహాత్ముడిని హత్య చేసింది ఎవరో అందరికీ తెలుసునన్నారు. వెకిలి వ్యక్తులు చేసి వెకిలి చేష్టల వల్ల మహా త్ముని కృషి మహా త్ముని ప్రభ ఏనాటికి తగ్గదని తెలియజేశారు. గాంధీ మహా త్ముడు విశ్వ మానవుడని మాన వోత్త ముడని అటు వంటి మహా నీయుడ్ని అవమానపర్చ డం బాభాకరమని దామోదర్ తెలిపారు.


తెలంగాణ ప్రభుత్వం
ప్రభుత్వ ముసాయిదా ప్రకటన, నాగర్‌కర్నూల్

ప్రాథమిక ముసాయిదా ప్రకటన
(చట్టం-6/2015 విభాగము-3 రూల్ (1) & 92ను చూడగలరు)
గెజిట్ నెం.143/2022 తేది: 24.09.2022
నెం.జి/1026/2022 తేది: 24.09.2022

నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండలం, యెల్లూరు గ్రామంలో గల మొత్తం ఎ॥ 3.33 గుం॥ల విస్తీర్ణము గల భూమి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కోరిక మేరకు మిషన్ భగీరథ గ్రిడ్ డివిజను కొల్లాపూర్ యందు ప్రజోపయోగ పనుల నిమిత్తం అనగా త్రాగునీటి సరఫరా పైపు లైన్ వేయుటకు అవసరమై ఉన్నవని దిగువ సంతకందారు భావించుచున్నారు. పైన తెలిపిన ప్రజోపయోగ పనులు తెలంగాణ డొమెస్టిక్ మరియు ఇండస్ట్రియల్ వాటర్ గ్రిడ్ పైప్‌లైన్ కోసం చట్టము 2015 (యాక్ట్ 6 ఆఫ్ 2015) మరియు చట్టము క్రింద రూపొందించబడిన నిబంధనల (భూమి యందు వినియోగ హక్కుదారు యొక్క సేకరణ) పరిధి యందు జి.ఓ.ఎం.ఎస్.నెం.149 రెవెన్యూ (JA & LA) డిపార్ట్‌మెంట్, తేది: 27.08.2015 ద్వారా గలదు.

షెడ్యూలు
గ్రామము : యెల్లూరు మండలము : కొల్లాపూర్ జిల్లా : నాగర్‌కర్నూలు

| వ. నెం. | సర్వే నెం. | భూమి రకము | తరహా | సేకరించ బడుచున్న భూమి | ఆసక్తి గల వ్యక్తి పేరు & చిరునామా: పట్టాదారు పేరు | అనుభవదారు పేరు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 155 | పట్టా | మెట్ట | 0.07 | బండి అలివేలమ్మ భర్త ఉషన్న | బండి అలివేలమ్మ భర్త ఉషన్న |
| 2 | | పట్టా | మెట్ట | 0.18 | బండి సత్యనారాయణ తండ్రి లక్ష్మయ్య | బండి సత్యనారాయణ తండ్రి లక్ష్మయ్య |
| 3 | | పట్టా | మెట్ట | 0.18 | బండి స్వామి తండ్రి లక్ష్మయ్య | బండి స్వామి తండ్రి లక్ష్మయ్య |
| 4 | 156 | పట్టా | మెట్ట | 0.10 | మేనావత్ శ్యామల భర్త బాలు | మేనావత్ శ్యామల భర్త బాలు |
| 5 | | పట్టా | మెట్ట | 0.03 | మేనావత్ గోగిలి భర్త తారా సింగ్ | మేనావత్ తిరుపతి భర్త తారా సింగ్ |
| 6 | | పట్టా | మెట్ట | 0.03 | | మేనావత్ గోపాల్ తండ్రి తారా సింగ్ |
| 7 | | పట్టా | మెట్ట | 0.03 | | మేనావత్ భీమానాయక్ తండ్రి తారా సింగ్ |
| 8 | | పట్టా | మెట్ట | 0.03 | | మేనావత్ చంద్రు తండ్రి తారా సింగ్ |
| 9 | | పట్టా | మెట్ట | 0.03 | | మేనావత్ రాజు తండ్రి తారా సింగ్ |
| 10 | | పట్టా | మెట్ట | 0.03 | | మేనావత్ రాజు తండ్రి దశరథం |
| 11 | | పట్టా | మెట్ట | 0.06 | లంబాడి శంకర్ తండ్రి పూల్ సింగ్ | లంబాడి శంకర్ తండ్రి పూల్ సింగ్ |
| 12 | | పట్టా | మెట్ట | 0.06 | | లంబాడి బోజ్యా నాయక్ తండ్రి పూల్ సింగ్ |
| 13 | | పట్టా | మెట్ట | 0.05 | లంబాడి జాన్కి భర్త నాన్ సింగ్ | లంబాడి జాన్కి భర్త నాన్ సింగ్ |
| 14 | | పట్టా | మెట్ట | 0.05 | మేనావత్ శాంతమ్మ భర్త భీముడు | మేనావత్ శాంతమ్మ భర్త భీముడు |
| 15 | 232 | పట్టా | మెట్ట | 0.30 | ఎస్.శ్రీనివాసులు తండ్రి బాలీస్వరయ్య | ఎస్.శ్రీనివాసులు తండ్రి బాలీస్వరయ్య |
| 16 | 232 | పట్టా | మెట్ట | 0.30 | సోమిశెట్టి శేఖరయ్య తండ్రి రాజయ్య | సోమిశెట్టి శేఖరయ్య తండ్రి రాజయ్య |
| | మొత్తం | | | 3.33 | | |

ఈ ముసాయిదా ప్రకటన చట్టము 2015 (యాక్ట్ నెం.6 ఆఫ్ 2015) విభాగాము 3, ఉప విభాగము (1) & (2) యొక్క తెలంగాణ డొమెస్టిక్ అండ్ ఇండస్ట్రియల్ వాటర్ గ్రిడ్ పైప్‌లైన్ క్రింద జారీ చేయబడినది.
చట్టపు విభాగము 4, ఉప విభాగము (1) & (2) క్రింద తెలియజేయబడిన విధముగా ఇట్టి భూసేకరణ యందు ఎవరికైనా అభ్యంతరము ఉన్న యెడల వాటిని దిగువ సంతకందారునకు ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 30 రోజులలోగా తెలుపుకొనవచ్చును.

సం/- అధీకృత అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి కొల్లాపూర్ — సం/- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నాగర్‌కర్నూల్ — సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR.RO.NO: 719/LA/PP/Advt/Pub/2022-23


# గొర్రెలకు బదులు నగదు బదలీ

### పైలెట్ ప్రాజెక్టుగా నల్లగొండ, భువనగిరి జిల్లాల్లో అమలు
### గొర్రెల పంపిణీ పథకంలో సర్కార్ యూటర్న్

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** గొర్రెల పంపణీ పథకంలో తెలంగాణ ప్రభుత్వం యూటర్న్ తీసుకుంది. గొర్రెలకు బదులుగుగా నగదు బదిలీ చేయాలని నిర్ణయించింది. ఇందుకు గాను పైలెట్ నప్రాజెక్టుగా నల్లగొండ, భువనగిరి జిల్లలను ఎంపిక చేసింది. ఇందుకు అనుగుణంగా గొర్రెలకు బదులుగా నగదు బదిలీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ పశు సంవర్ధక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం కారణంగా సుమారు 7 వేల మందికి లబ్దిదారులకు గొర్రెలకు బదులు నగదుగా దాదాపు 94 కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో జమ కానున్నాయి. ఒక్క మునుగోడు నియోజకవర్గంలో ఉన్న ఆరు మండలాల్లో నాలుగు మండలాలు నల్లగొండలోను, రెండు మండలాలు భువనగిరి జిల్లాలో ఉండగా, వీటి పరిధిలో మొత్తం 12,661 మంది లబ్దిదారులు ఉన్నారు. మొదటి విడతలో 5,061 మందికి గొర్రెలను పంపిణీ చేశారు. ఇప్పుడు రెండో విడతలో డిడిలు తీసిని వారిలో 7 వేల 200 మంది అర్హులు ఉన్నారు.

వీరికి ఒక్కొక్క లబ్దిదారునికి 1.58 లక్షల రూపాయల చొప్పున ఇప్పటికే కొందరి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలియవచ్చింది. కాగా రాష్ట్ర వ్యాప్తంగా డబ్బులు కట్టి ఏళ్ల తరబడి అయినా గొర్రెల యూనిట్ల జాడ మాత్రం కానరావడం లేదు. దీంతో అప్పుల భారం పెరుగుతోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గొర్రెల యూనిట్లు ఎప్పుడు ఇస్తారా అని లబ్దిదారులు ఎదురు చూపులు చూస్తున్నారు. రాష్ట్రంలోని 3.50 లక్షల మంది గొర్రెల కాపరులకు 6,125 కోట్ల రూపాయల వ్యయంతో గొర్రెలను పంపిణీ చేయనున్నట్లు గత ఏడాది పశు సంవర్థక శాఖ అధికారులు ప్రకటించారు. గొర్రెల పథకం ప్రారంలో 21 జీవాలను ఒక యూనిట్‌గా పరిగణించి దాన్ని 1.25 లక్షల రూపాయలకు తొలివిడతగా గొర్రెలను పంపిణీ చేశారు. ఆ సమయంలో లబ్దిదా రుడు యూనిట్‌కు తన వాటా కింద 31 వేల రూపాయలను చెల్లించారు. అయితే ధర పెరిగాయనే నెపంతో గత ఏడాది యూనిట్ ధరను 1.75 లక్షల రూపాయలకు చేసి, ఇందులో లబ్దిదారుల వాటాను 43,750 రూపాయలకు పెంచారు. దీంతో 31 వేల రూపాయల డీడీలు తీసి ఇచ్చిన వేలాది మంది లబ్దిదారులు మరల మిగిలిన 12,750 రూపాయలకు మరల డీడీలు తీసి ఇచ్చారు. అయినా వారికి కూడా గొర్రెల పంపిణీ జరగ లేదు. డీడీలు తీసిన దాదాపు 30 వేల మందికి జనవరిలో గొర్రెలను పంపిణీ చేస్తామని పశుసంవర్ధక శాఖ ప్రకటించినా ఇంత వరకూ వాటి ఊసే లేదని అంటున్నారు. చేసిన అప్పులకు మాత్రం వడ్డీలు పెరిగి భారం పెరిగిపోతోందని పలువురు వాపోతున్నారు. ఈ పరిస్థితుల్లో నల్లగొండ, భువనగిరి జిల్లాల్లోనే గొర్రెలకు బదులు నగదు బదిలీ చేయడం పట్ల అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.


తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము, మిషన్ భగీరథ వలయము :: ఖమ్మం
(S.C. బాలుర హాస్టల్ ప్రక్కన, రామాలయం వీధి, N.S.P. క్యాంప్, ఖమ్మం)

టెండరు ప్రకటన నెం.07/MB/KMM/Tenders/2022-23, తేది: 04.10.2022
ఖమ్మం రూరల్ మండలం ఈదులాపురంలో రూ.11.00 లక్షల అంచనా వ్యయంతో 'CPWS పథకం క్రింద 6.50 MLD WTP మరియు హెడ్ పనుల ఆపరేషన్ మరియు నిర్వహణ' కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం పై అర్హత గల సివిల్ కాంట్రాక్టర్ల నుండి బిడ్‌లు ఆహ్వానింపబడుచున్నవి. షెడ్యూళ్లు వెబ్‌సైట్ https://tender.telangana.gov.in పై 07.10.2022 నుండి 21.10.2022న మ.3.00 గం.ల వరకు లభ్యంగా ఉంటాయి. సాంకేతిక బిడ్ తెరుచు తేది 21.10.2022న సా.5.00 గం.లు మరియు ఆర్థిక బిడ్ 22.10.2022న మ.2.00 గం.లకు తెరువబడును. సం/- ఇ.సదాశివకుమార్, సూపరింటెండింగ్ ఇంజనీరు, మిషన్ భగీరథ వలయం, ఖమ్మం
DIPR.No.7555-PP/CL/Advt/1/2022-23, తేది: 04.10.2022

# గాడ్‌ఫాదర్‌ని ప్రేక్షకులు కచ్చితంగా ప్రేమిస్తారు

## కనీవినీ ఎరుగని విజయాన్ని అందిస్తారు: ప్రెస్‌మీట్‌లో చిత్ర యూనిట్



మెగాస్టార్ చిరంజీవి ఆల్‌టైమ్ బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గాడ్ ఫాదర్ కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. భారతీయ చిత్ర పరిశ్రమలోని ఇద్దరు మెగాస్టార్‌లు చిరంజీవి, సల్మాన్ ఖాన్ కలిసి నటిస్తున్న గాడ్‌ఫాదర్ ఈ యేడాది మోస్ట్ అవైటెడ్ మూవీ. కొణిదెల సురేఖ సమర్పణలో కొణిదెల ప్రొడక్షన్స్, సూపర్ గుడ్ ఫిలిమ్స్ బ్యానర్‌లపై ఆర్‌బి చౌదరి, ఎన్‌వి ప్రసాద్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. అక్టోబరు 5న దసరా కానుకగా ప్రపంచవ్యాప్తంగా తెలుగు, హిందీలో గ్రాండ్‌గా విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించింది.

ఈ ప్రెస్‌మీట్‌లో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, అందరికీ దసరా శుభాకాంక్షలు. అనంతపురంలో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి వర్షంతో అంతరాయం ఏర్పడింది. అంత వర్షంలో అందరినీ ఉద్దేశించి మాట్లాడి అందరిలో సంతోషం నింపగలిగానని భావిస్తున్నాను.

దర్శకుడు మోహన్ రాజా మాట్లాడుతూ, నేను తమిళనాడులో పుట్టినా దర్శకుడిగా పుట్టింది మాత్రం తెలుగులోనే. ఇప్పుడు నా పదో సినిమాగా చిరంజీవి గారి గాడ్ ఫాదర్‌తో రావడం ఆనందంగా ఉంది. ఈ సినిమా కోసం నా పేరుని మొదట సూచించిన నిర్మాత ఎన్‌వి ప్రసాద్ గారికి కృతజ్ఞతలు.

సత్యదేవ్ మాట్లాడుతూ, అన్నయ్య అంటే చిన్నప్పటినుంచి ఇష్టం ప్రేమ. ఆయనపై ఉన్న ప్రేమతో ఇండస్ట్రీకివచ్చాను. ఆయనతో కలిసి నటించడం ఒక కల నెరవేరినట్లయింది. దర్శకుడు మోహన్‌రాజ ఈ ప్రాజెక్టుని హ్యాండిల్ చేసిన తీరు అద్భుతం. నిర్మాతలు ఆర్‌బి చౌదరి, ఎన్‌వి ప్రసాద్ గారికి కృతజ్ఞతలు అన్నారు.

నిర్మాత ఎన్‌వి ప్రసాద్ మాట్లాడుతూ నేను చిరంజీవిగారి ఇంట్లో ఒక కుటుంబసభ్యునిగానే ఉంటాను. ఆయనతో గొప్ప సాన్నిహిత్యం ఉంది. ఎప్పటినుంచో ఆయనతో సినిమా చేయాలని ఉండేది. ఇలాంటి సమయంలో ఓసారి చరణ్ బాబు ఫోన్ చేసి, లూసిఫర్ సినిమా నాన్నకు బాగా నచ్చింది. కుదిరితే మీరు హక్కులు కొనుగోలు చేయండి అని చెప్పారన్నారు.

నిర్మాత ఆర్‌బి చౌదరి మాట్లాడుతూ, చిరంజీవి గారితో కలిసి మొదటిసారి వర్క్‌చేస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు.

రచయిత సత్యానంద్ మాట్లాడుతూ, చిరంజీవితో నాకు 40యేళ్ల అనుబంధం ఉంది. ఆయన నిరంతరం కష్టపడి పనిచేస్తుంటారు. కథ విషయంలో ఎంతో శ్రద్ధ వహిస్తారు, ప్రతి విషయాన్ని అడిగి తెలుసుకుంటారన్నారు. లూసిఫర్ రీమేక్ అనుకున్నప్పుడు ఏదో చిన్న వెలితి. కానీ మోహన్ రాజా చిన్న మార్పు చేప్పారు.

మాటల రచయిత లక్ష్మీ భూపాల మాట్లాడుతూ, నాకు చిరంజీవి గారంటే పిచ్చి, ఆయన సినిమాకి మాటలు రాయడం అదృష్టంవరం. ఆయన సెట్‌లో ఉన్న ప్రతిరోజు నేనుసెట్‌లో ఉన్నానన్నారు. రామజోగయ్య శాస్త్రీ, అనంతశ్రీరామ్ బ్రహ్మాజీ, గెటప్ శ్రీను, షఫీ, దివి, సమ్మెట గాంధీ, హరి, మహేష్, శ్రీనివాస్ తదితరులు ఈ ఈవెంట్‌లో పాల్గొన్నారు.

# కంప్లీట్ మాస్ యాక్షన్ మూవీ 'ది ఘోస్ట్'



కింగ్ అక్కినేని నాగార్జున, క్రియేటివ్ డైరెక్టర్ ప్రవీణ్ సత్తారుల భారీ అంచనాల యాక్షన్ థ్రిల్లర్ ది ఘోస్ట్'. పవర్ ఫుల్ ఇంటర్ పోల్ ఆఫీసర్‌గా ఈ చిత్రంలో కనిపించబో తున్నారు నాగార్జున. సోనాల్ చౌహాన్ కథానాయిక. నారాయణ్ దాస్ నారంగ్ ఆశీస్సులతో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ ఎల్‌పి, నార్త్ స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యాన ర్స్‌పై సునీల్ నారంగ్‌తో కలిసి పుస్కూర్ రామ్ మో హన్ రావు, శరత్ మరార్ ఈ చిత్రాన్ని నిర్మించారు. భారీఅంచనాలున్న ఈ చిత్రం దసరా కానుకగా అక్టోబరు 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్న నేపథ్యంలో నిర్మా తలు సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు విలేకరుల సమా వేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు.

**ది ఘోస్ట్ గురించి చెప్పండి?**

**నిర్మాత పుస్కూర్ రామ్ మోహన్ రావు:** దసరా కానుకగా అక్టోబరు 5న ది ఘోస్ట్ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నాం. ప్రవీణ్ సత్తారు గారి స్టయిలీష్ మేకింగ్‌లో నాగార్జున గారు ఇందులో మునుపెన్నడూ లేని సరికొత్త యాక్షన్ స్లీక్ లుక్‌లో కనిపిస్తారు. గ్రేట్ ఫ్యామిలీ ఎమోషన్ ఉన్న కంప్లీట్ మాస్ మూవీఇది. స్క్రీన్‌నుంచి ఒక్క సెకన్‌కూడా చూపుతిప్పుకోలేం అన్నారు.

**దసరా నాడే చిరంజీవి గారి గాడ్ ఫాదర్ కూడా ఉంది కదా, ఆ రోజు ది ఘోస్ట్ విడుదల చేయడానికి కారణం?**

**నిర్మాత పుస్కూర్ రామ్ మోహన్ రావు:** సంక్రాంతిలానే దసరా కూడా సినిమా పండుగ. రెండు పెద్ద సినిమాలు రావడం ప్రేక్షకులకు సినిమా పండుగలా ఉంటుంది. అలాగే నాగార్జునగారి ట్రెండ్ సెట్టర్ శివసినిమా కూడా అక్టోబర్ 5విడుదలైంది. ఆసెంటిమెంట్‌తోఅక్టోబర్ 5న విడుదల చేస్తున్నామన్నారు.

**మీ నాన్న గారికి ది ఘోస్ట్ సెంటిమెంట్ మూవీ కదా?**

**నిర్మాత సునీల్ నారంగ్:** అవును. నాన్న గారితో ఉన్న అనుబంధంతో నాగార్జున గారు కాల్‌షీట్‌లు ఇచ్చారు. అందుకు నాగార్జున గారికి కృతజ్ఞతలు. నాన్న గారి పుట్టిన రోజే ఈ సినిమాని అనౌన్స్ చేశాం. దర్శకుడు ప్రవీణ్ సత్తారు చాలా అద్భుతంగా తీశారన్నారు.

**రెండు సినిమాలు ఒకే రోజు రావడం వల్ల థియేటర్ల సమస్య వస్తుందా? గాడ్ ఫాదర్ కూడా మీరే రిలీజ్ చేస్తున్నారు కదా?**

**సునీల్ నారంగ్:** థియేటర్ల సమస్యరాదు. ఏ సినిమాకి ఎన్ని థియేటర్లు అవసరమో దాని ప్రకారం థియేటర్లు ఉంటాయి.

**ది ఘోస్ట్‌కి బడ్జెట్ ఎక్కువయిందని చెప్పారు..కారణం?**

**పుస్కూర్ రామ్ మోహన్ రావు:** కొవిడ్ ఒకకారణం. దీనితోపాటు సినిమా జరుగుతున్న క్రమంలోసినిమాకి ఇంకా ఎక్కువ ఖర్చుపెట్టాలని మాకే అని పించింది. థియేటర్ ప్రేక్షకులని అలరించేలా యాక్షన్ సీక్వెన్స్‌లని డిజైన్ చేశాం.

**టిక్కెట్ రేట్లు ఎలా ఉండబోతునాయి?**

**సునీల్ నారంగ్:** మల్టీప్లెక్స్‌లో రూ.200-250, సైడ్ థియేటర్లలో రూ.150గా పెట్టాం. ఎఎంబి తప్పితే ఎక్కడా 200 దాటి పెట్టలేదు. మిడిల్ క్లాస్ లేకపోతే సినిమా ఇండస్ట్రీ లేదు. మధ్యతరగతి ప్రేక్షకులే ఎనభైశాతం సినిమా చేస్తారనన్నారు.

**ప్రేక్షకులు థియేటర్‌కి రావడం తగ్గింది కదా..దీనికి కారణం ఏమని భావిస్తున్నారు?**

**సునీల్ నారంగ్:** ప్రేక్షకులు ఓటిటికి అలవాటు పడ్డారు. ఈ మధ్య వచ్చిన కృష్ణ వ్రింద విహారి చాలా బావుంది. నిజానికి యాభై రోజుల సినిమా అది. అయితే మరో వారం రోజుల్లో ఓటిటి వచ్చేస్తుందనే ఆలోచన ప్రేక్షకుల్లో వచ్చేస్తుంది. ఓటిటిని నియంత్రించాలనే చర్చలు జరుగుతున్నాయన్నారు.

**కొవిడ్ తర్వాత కథల విషయంలో ప్రేక్షకుల అభిరుచి మారిందని భావిస్తున్నారా?**

**పుస్కూర్ రామ్ మోహన్ రావు:** అవును. ఇప్పుడు ప్రేక్షకులు వలర్డ్ సినిమాకి అలవాటు పడ్డారు. అన్ని భాషల చిత్రాలు చూస్తున్నారు. కథ చెప్పే విధానమే మారిపోయిందిప్పుడు. హీరో అంటే ఒకప్పుడు మంచివాడు. కానీ ఇప్పుడు ఒక విలన్‌ని కూడా హీరోగా చూస్తున్నారు. పాత్రని అందులో ఉంటే వైవిధ్యాన్ని ఆస్వాదిస్తున్నారు. ఇప్పుడు మేము చేయబోయే కథలు కూడా ఇంతే వైవిధ్యంగా ఉండేలా చూసుకుంటున్నామన్నారు.

**కొత్త సినిమాల గురించి?**

ప్రిన్స్ సినిమా దీపావళికి విడుదలవుతుంది. సందీప్ కిషన్, సుధీర్ బాబు సినిమాలు ఉన్నాయి. శేఖర్ కమ్ముల ధనుష్ సినిమా త్వరలో సెట్స్ పైకి తీసుకెళ్లడానికి సన్నాహాలు చేస్తున్నాం. అలాగే వెంకటేష్ గారితో ఒక సినిమా ఉంటుంది.

# కుటుంబమంతా కలిసి చూసే చిత్రం 'స్వాతిముత్యం'

## హీరో బెల్లంకొండ గణేష్



ఫార్చున్ ఫోర్ సినిమాస్‌తో కలిసి ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎం టర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో సూర్యదేవరనాగవంశీనిర్మించిన చిత్రం స్వాతిముత్యం'.

**స్వాతిముత్యం ఎలా మొదలైంది?**

నేను ఓమంచి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమవ్వాలని ఎదురుచూస్తున్న సమయంలో లక్ష్మణ్ ఈ కథ చెప్పారు. ఈ కథతో వస్తే తెలుగు ప్రేక్షకులు కచ్చితంగా ఆదరిస్తారని నమ్మి, లక్ష్మణ్ ఈకథ చెప్పారు. ఈ కథను సితార వారి దగ్గరకు తీసుకెళ్లగా నాగ వంశీ గారికి కూడా కథ నచ్చింది.

**మాస్ సినిమాతో కాకుండా ఇంత క్లాస్ సినిమాతో రావడానికి కారణం?**

సినిమా అంటే కచ్చితంగా పోరాట సన్నివేశాలు ఉండాలని నేను అనుకోను. సినిమా బాగుంటే ప్రేక్షకులు ఎలాంటి జోనర్ సినిమానైనా ఆదరిస్తారు.

మొదటి సినిమా కదా మీ అన్నయ్య ఏమైనా సలహాలు ఇచ్చారా?

ఏం ఇవ్వలేదండి. ఇంట్లో వాళ్లందరూ నేను చేయగలగని నమ్మారు.

మీ మొదటి సినిమాకి ఇలాంటి కథని ఎంచుకోవడానికి కారణమేంటి?

ప్రస్తుతం కథలో కొత్తదనం లేకపోతే ప్రేక్షకులు థియేటర్లకు రావడం లేదు. తర్వాత ఓటిటిలో చూడొచ్చులే అనుకుంటున్నారు. అందుకే నేను కొత్తదనం ఉన్న కథ కోసం వెతుకుతుండగా, లక్ష్మణ్ వచ్చి ఈ కథ చెప్పారు.

**హీరోగా సెట్‌లో అడుగుపెట్టడం ఎలా అనిపించింది?**

సినిమా రంగం, సినిమా సెట్ నాకు కొత్త కాదు. ప్రొడక్షన్ వ్యవహారాలు చేసుకున్న అనుభవం ఉంది. మొదటి నుంచిసినిమా రంగంలోనే ఉండాలి, ఇక్కడే ఏదొకటి చేయాలని అనుకునేవారిని.

'విక్కీ డోనార్' చిత్రానికి, మీ చిత్రానికి పోలికలు ఉన్నాయి అంటున్నారు?

రెండు చిత్రాల కథాంశం మాత్రమే ఒకటి. ఈ రెండు చిత్రాలకు ఎలాంటి సంబంధం లేదు. సినిమా చూశాక ఆ విషయం మీకే అర్థమవుతుంది.

**ఈ సినిమాలో వినోదం ఎలా ఉంటుంది?**

సందర్భానుసారం వచ్చే హాస్యమే తప్ప కావాలని ఇరికించినట్లు ఎక్కడా ఉండదు. ఈ సినిమా ప్రారంభంనుంచి చివరివరకూ వినోదాన్ని పంచుతుంది.

**సీనియర్ నటీనటులతో పని చేయడం ఎలా ఉంది?**

నా మొదటి సినిమాకే రావురమేష్ గారు, నరేష్ గారు, వెన్నెల కిషోర్ గారు, గోపరాజు గారు, సుబ్బరాజు గారు, ప్రగతి గారు, సురేఖా వాణి గారు ఇలా ఎంతో ప్రతిభ, అనుభవమున్న నటీనటులతో పనిచేయడం నా అదృష్టం.

ఈ సినిమా పట్ల మీ నాన్నగారి (బెల్లంకొండ సురేష్) అభిప్రాయమేంటి? **ఆయన మిమ్మల్ని లాంచ్ చేయాలి అనుకోలేదా?**

లక్ష్మణ్ వచ్చి నాకు ఈ కథ చెప్పగానే మొదట నాన్నగారికే చెప్పాను. ఆయ నకు కూడా కథ బాగా నచ్చింది. నేను నా మొదటి సినిమా బయట బ్యానర్‌లో చేయాలని ముందునుంచే అనుకున్నాను.

**మీకు ఏ జోనర్ సినిమాలు ఇష్టం?**

నాకు రొమాంటిక్ కామెడీ సినిమాలు చూడడం ఇష్టం. కానీ చేయడం మాత్రం అన్ని రకాల సినిమాలు చేయాలనుంది.

దీనికంటే ముందు ప్రారంభించిన మీ సినిమా ఆగిపోయింది కదా?

అవును పవన్ సాధినేని గారు దర్శకుడు. ఆ కథ కూడా చాలా బాగుంటుంది. అది అమెరికాలో కొన్ని రోజులు చిత్రీకరణ చేయాల్సి ఉంది. కానీ ఆ సమయంలోనే కరోనా రావడంతో అప్పుడు ఆ చిత్రాన్ని పక్కన పెట్టాల్సి వచ్చింది.

**మీ తదుపరి సినిమా గురించి చెప్పండి?**

నేను స్టూడెంట్ అనే ఒక థ్రిల్లర్ మూవీ చేస్తున్నాను. ఇప్పటికే చిత్రీకరణ కూడా పూర్తియింది.

**గాడ్ ఫాదర్,ది ఘోస్ట్ సినిమాలతో పాటు మీ చిత్రం విడుదల కావడం ఎలా ఉంది?**

అలాంటి పెద్ద సినిమాలతో పాటు విడుదల కావడం కొంచెం ఆందోళనగానే ఉంది. అదే సమయంలో చిరంజీవి గారు, నాగార్జున గారి పక్కన నా పోస్టర్ చూసుకోవచ్చు అనే ఆనందం కూడా ఉంది.

**సితార బ్యానర్ గురించి చెప్పండి?**

చాలా పెద్ద బ్యానర్. మంచి విలువలున్న బ్యానర్. అందరినీ చాలా బాగా చూసుకుంటారు. అందరికీ గౌరవం ఇస్తారు.

**మీ అన్నయ్యతో కలిసి నటించే అవకాశముందా?**

మంచి కథ. నటనకు ప్రాధాన్యమున్న పాత్రలు లభిస్తే కచ్చితంగా ఇద్దరు కలిసి నటిస్తాం.

**మీ డ్రీమ్ రోల్ ఏంటీ?**

అలా ప్రత్యేకంగా ఏం లేదు. అన్ని రకాల పాత్రలు చేయాలని ఉంది. కానీ రాజమౌళి గారి సినిమాలో నటించాలనుంది.

**మీ అభిమాన హీరో ఎవరు?**


వెంకటేష్ గారు. చిన్నప్పటి నుంచి నేను వెంకటేష్ గారి సినిమాలు ఎక్కువ చూసేవాడిని.

# 'అభిరామ్' చిత్రంలోని 'సైదులా సైదులా' పాటను బిగ్ హిట్ చేసిన ప్రేక్షకులకు దసరా శుభాకాంక్షలు: నిర్మాత జింకా శ్రీనివాసులు



లెజెండరీ ఎంటర్టైన్మెంట్ పతాకంపై యష్ రాజ్, నాంది సినిమా ఫేమ్ నవిమి గాయక్ జంటగా రామకృష్ణార్జున్ దర్శకత్వంలో జింకా శ్రీనివాసులు నిర్మించిన చిత్రం "అభిరామ్" అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రంనుండి ఈ మధ్యే యుట్యూబ్‌లో విడుదల చేసిన 'సైదులో సైదులా ఆ నంగనాచి పిల్ల-ఓ సైదులో సైదు లా నా గుండె గుంజుకెళ్లె' లిరికల్ సాంగ్‌కు ఆడియన్స్ నుండి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేసి ప్రేక్షకులకు దసరా శుభాకాంలు తెలిపారు. ఈ చిత్రంఒలని పాటలను టిప్స్ ఆడియో ద్వారా విడుదల చేయడానికి ముందుకు వచ్చిన టిప్స్ మ్యూజిక్ వారికి ధన్యవాదాలు తెలిపారు చిత్ర మేకర్స్. చుట్టు చుట్టు పట్టి చీరను కట్టి-చుట్ట కట్టి గుండె కొంగున చుట్టి... ఈ లిరికల్ సాంగ్ చూస్తుంటే యూత్‌కు కిక్కెంచేలా చాలా హుషారుగా ఉన్న ఈ పాటకు సాగర్ నారాయణ లిరిక్స్ అందించగా మీనాక్షి భుజంగ్ అద్భుతమైన సంగీతం అందించారు. ఉమా నేహా, సింహాలు చాలా చక్కగా ఆలపించిన ఈ పాటకు డ్యాన్స్ మాస్టర్ చంద్రకిరణ్ హీరో హీరోయిన్స్‌తో చక్కటి నృత్యంచేయించారు. జగదీశ్ కొమరి సినిమాటోగ్రఫీ, మార్తాండ్ కె.వెంకటేష్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. టిప్స్ ఆడియో మ్యూజిక్ ద్వారా విడుదలైన పాటలు మ్యూజిక్ లవర్స్ అందరినీ కచ్చితంగా అలరిస్తాయి. లవ్ యాక్షన్ కామెడీ సెంటిమెంట్ కలయికతో ఒక వినూత్న కథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రాన్ని త్వరలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. ప్రేక్షకులందరికీ ఈ సినిమా కచ్చితంగా నచ్చుతుందనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు మేకర్స్. యష్ రాజ్, నవిమిగాయక్, శివబాలాజీ, నవీన్‌రెడ్డి, బాహుబలి ప్రభాకర్, రఘు బాబు, కాదంబరి కిరణ్, అన్నపూర్ణమ్మ, తులసి, వై.విజయ, సుమన్‌శెట్టి, విజయ రంగానాథ్, గౌతంరాజు, జబర్దస్త్ శేషు, కిశోర్‌దాస్ నటిస్తున్నారు.

# 'సీతారామపురంలో ఒక ప్రేమ జంట' ట్రైలర్ లాంచ్



శ్రీ ధనలక్ష్మీ మూవీస్ బ్యానర్‌పై వినయ్ బాబు దర్శకత్వంలో బీసు చందర్ గౌడ్ నిర్మించిన చిత్రం సీతారామపురంలో ఒక ప్రేమ జంట. రణదీర్, నందిని హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. త్వరలో విడుదల కానున్న ఈ చిత్రానికి సంబంధించి ట్రైలర్‌ను ప్రముఖ నిర్మాత దిల్ రాజు లాంచ్ చేశారు.

అనంతరం దిల్ రాజు మాట్లాడుతూ సీతారామపురంలో ఒక ప్రేమ జంట టైటిల్‌తో పాటు ట్రైలర్ కూడా చాలా బాగుంది. హీరో హీరోయిన్ల జంట చూడముచ్చటగా ఉంది. ట్రైలర్ చూస్తుంటే దర్శకుడి ప్రతిభ ఏంటో అర్ధమైంది. ఈ చిత్రం ఘన విజయం సాధించి సినిమా కు పనిచేసిన ప్రతి ఒక్కరికీ మంచి పేరు రావాలని కోరు కుంటున్నా అన్నారు.

దర్శకుడు వినయ్ బాబు మాట్లాడుతూ, మా చిత్రం ట్రైలర్ దిల్ రాజు గారి చేతుల మీదుగా లాంచ్ కావడం ఎంతో ఆనందంగా ఉంది. ట్రైలర్ నచ్చి మా చిత్రం యూనిట్ ప్రశంసించారు. ఆదిత్య మూజిక్ ద్వారా ట్రైలర్ మార్కెట్‌లోకి వచ్చింది. త్వరలోనే సినిమా రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నాం. నిజాయితీగా ప్రేమించుకున్న ప్రతి యువతీ యువకులు చూడాల్సిన చిత్రమని అన్నారు.

నిర్మాత బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ చూడాల్సిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సీతారామపురంలో ఒక ప్రేమజంట. ఈచిత్రంతో రణధీర్ హీరోగా పరిచయం అవుతున్నాడు. నందిని హీరోయిన్‌గా నటించింది. మా చిత్రం ట్రైలర్ రిలీజ్ చేసిన దిల్‌రాజుగారికి ధన్యవాదాలు.

త్వరలో సినిమాను గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.

సుమన్, సూర్య, అమిత్ తివారీ, చంద్రకాంత్, భాష, నిట్టల్, బిహెచ్ఇఎల్ ప్రసాద్, మిర్చి మాధవి, సంధ్యారాణి, సుష్మా, పరిమళ తదితరులు నటించిన ఈ చిత్రానికి డిఒపి: విజయ్ కుమార్, ఎడిటింగ్: నందమూరి హరి, ఎన్‌టిఆర్, ఫైట్స్: రామ్ సుంకర, పాటలు: సుద్దాల అశోక్ తేజ, డాడీ శ్రీనివాస్, అభినయ శ్రీనివాస్, సంగీతం: ఎస్ఎస్ నివాస్, కొరియోగ్రఫీ: అజయ్ శివ శంకర, గణేష్, మహేష్. పిఆర్‌వో: చందు రమేష్, నిర్మాత: బీసు చందర్ గౌడ్, రచన, దర్శకత్వం: వినయ్ బాబు.

# రొరి మూవీ టీజర్ విడుదల



భద్రం బీకేర్ ఫుల్ బ్రదర్ సినిమాతో అందరికి సుపరిచితుడైన చరణ్ హీరోగా కరిష్మా హీరోయిన్‌గా చరణ్ రొరి దర్శకత్వం చేస్తూ నిర్మిస్తున్న చిత్రం రొరి. ఈ చిత్రాన్ని సిటిఎఫ్ స్టూడియోస్ బ్యానర్‌పై నిర్తిస్తున్నారు. ఈ చిత్రంలో లెజెండ్ కోటి శ్రీనివా సరావు, జయప్రకాష్, దేవి ప్రసాద్ లాంటి ప్యాడింగ్ నటీనటులతో అత్యంత భారీగా తెరకెక్కించారు. భీమ్స్ సెసిరొలియో సంగీ తాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని దర్శకత్వం చేస్తూ హీరోగా నటిస్తున్నారు చరణ్ రొరి. ఈ చిత్ర నిర్మాణ బాధ్యతలు కూడా చరణ్ చూసుకుంటున్నారు. రొరి చిత్రం యొక్క టీజర్ విడుదలయ్యింది. ఫుల్‌యాక్షన్ విజువల్స్‌తో రొమాంటిక్ ఎంటర్‌టై నర్‌గా ఆకట్టుకుంది. చరణ్ ఓ విభిన్న పాత్రలో నటిం చాడు. అంతేకాకుండా టీజర్‌లో ఓ ఇన్వెస్టిగేషన్ చేసే ఇంట్రస్టింగ్ క్యారెక్టర్ అనిపించింది. గెటప్ కూడా కామన్ పర్సన్‌గా యాక్షన్ చేస్తూ ఇటీవల సీతారామం సినిమా చేసిన లొకేషన్స్‌లో యాక్షన్ సీన్స్ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చరణ్ రొరి మాట్లాడుతూ, ఈ చిత్రం మొదటి లుక్ టీజర్‌ని విడుదల చేశాము. మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ కథ విషయానికి వస్తే హైదరాబాద్ పొలిటికల్ బ్యాక్‌డ్రాప్ ఓ కుర్రాడి కథ, అనుకోని పరిస్థితుల్లో ఆ కుర్రాడు పాకిస్థాన్‌కి వెళ్లాల్సి వచ్చింది. అక్కడ కొంత మంది హిందువులని కలిసి వారి కష్టాలు తెలుసుకుని వారితో ఇండియాకి క్షేమంగా వచ్చాడా లేదా అనేది ఈ చిత్రం కథ. అసలు హైదరాబాద్‌కి, పాకిస్థాన్‌కి మధ్య ఏంటి సంబంధం అనేది ఈ చిత్రంలో ఇంట్రస్టింగ్‌పాయింట్. ఈ చిత్రకథనం ఆద్యంతం ఉత్కంఠభరింతం గా ఉంటుంది. త్వరలో విడుదల తేదీని తెలియచేస్తాము అని అన్నారు.

**నటీనటులు:** చరణ్ రొరి, కరిష్మా, కోటా శ్రీనివాసరావు, జయప్రకాష్; దేవి ప్ర సాద్, కాదంబరి కిరణ్ కుమార్, సూర్య, ముఖ్తార్ఖాన్, బ్యాంక్ సూర్య, చరణ్ దీప్, ఫణికాంత్, వేణుగోపాల్, ప్రసన్న, రవిప్రకాష్, అలీ రెజా, సమ్మెట గాం ధీ, రాజశేఖర్‌తదితరులు. మ్యూజిక్: భీమ్స్ సెసిరొలియో, ఫోటోగ్రఫీ: ధాశరది శివేంద్ర, ఎడిటర్: కార్తిక్ శ్రీనివాస్, ఆర్ట్: హారిక పొట్ల, నిర్మాత, దర్శకత్వం: చరణ్ రొరి.



# శుభాలనొసగే దసరా పండగ



భారతదేశం పండగలకు పుట్టినిల్లు. ఏ పండగ అయినా ఘనంగా జరుగుతుంది అంటే అది ముందుగా మన దేశంలోనే అని చెప్పాలి. పండుగ వస్తుంది అంటే సర్వమత సమ్మేళనాన్ని పాటిస్తూ అందరిలో ఉల్లాస ఉత్సాహం ఉరకలు వేస్తుంటుంది. అందరూ ఆనంద డోలికల్లో తెలియాడుతుంటారు. ఇల్లు, వాకిళ్ల, బజార్లు, షాపింగ్ కాంప్లెక్సులు, దేవాలయాలు అన్నీ కూడా నిత్య కళ్యాణం పచ్చ తోరణం అన్న చందాన కలకలాడుతుంటాయి. ఇలా మనం శోభాయమానంగా జరుపుకునే పండుగలలో విజయదశమి అత్యధిక ప్రాధాన్యత సంతరించుకుంది. ఆశ్వీజమాసం శుక్లపక్షంలో వచ్చే దశమి రోజు విజయదశమి పండుగను జరుపుకుంటాము. ఈ రోజు దసరా అని కూడా అంటారు. 'దస' అంటే 'పది' 'హర' అంటే ఓటమి' దశమి రోజు ఆధర్మానికి జరిగిన ఓటమి అని అర్థం. చెడు మీద మంచిని సాధించిన విజయానికి చిహ్నంగా ఈ పండుగను 'విజయదశమి' అని పిలుస్తారు.

అలాగే ప్రకృతిలో ఉన్న అన్ని వృక్షాలకు ఓ ప్రత్యేకత ఉంది. అదేవిధంగా పంచ వృక్షాలు అని చెప్పి మర్రి, మామిడి, జమ్మి, మేడి వేప చెట్టు కొమ్మలు, ఆకులు అన్ని పూజల్లో అత్యధిక ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ జమ్మి చెట్టును శమీవృక్షం అని కూడా అంటారు. విజయ దశమి రోజు ఈ చెట్టు కూడా విశేషమైన పూజలు అందుకుంటుంది. ఇలా విశేషంగా చెప్పుకునే ఈ రోజుకు సంబంధించి అనేక పురాణ గాధలు ప్రాచుర్యంలో ఉన్నాయి. పూర్వం మహిషాసురుడు అనే దున్నపోతు తలతో ఉన్న రాక్షసుడు అసురులకు అధిపతిగా ఉండేవాడు. అతి బలవంతుడైన మహిషాసురుడు త్రిలోకాధిపత్యం కోసం బ్రహ్మ నుంచి వరం పొందడం కోసం భీకర తపస్సు చేస్తాడు. అసురుడైనప్పటికీ బ్రహ్మ అతని తపస్సుకి మెచ్చి వరం కోరుకోమంటాడు. అప్పుడు మహిష 'ఈ జగత్తులో ఏ పురుషుడు కానీ, జంతువు కానీ తనని అంతం చేయలేని వరం ప్రసాదించమని' కోరుకుంటాడు. బ్రహ్మ 'తథాస్తు!' అని దీవిస్తాడు. ఇక మహిషాసురుడు అధికార దాహంతో దేవదానవులందరినీ సంహరిస్తాడు. ఇక బ్రహ్మ లాభం లేదని ఓ దేవత మూర్తిని యుద్ధానికి పంపిస్తాడు. ఆమె దుర్గామాత ఆమె అపరాజిత అనే పేరుతో కూడా కీర్తింబడుతుంది. ఈ దేవ దేవతలందరు ఇచ్చిన ఆయుధాలు తీసుకుని వెళ్లి అశురునితో యుద్ధం చేసి పదవ రోజున సంహరిస్తుంది. విజయగర్వంతో దేవతలంతా విజయోత్సవాలు జరుపుకుంటారు. ఇలా పదవరోజు విజయోత్సవం జరుపుకునేటువంటి దశమినాటి అమ్మవారి యొక్క సువిశాలమైన ఠీవిగా, దర్జాగా, దర్పంగా ఉన్నటువంటి స్వరూపమే రాజరాజేశ్వరిదేవి. దేవతలు, దానవులు కలిసి పాల సముద్రానికి వెళుతున్నప్పుడు పాలసముద్రం నుంచి అమృత బాండారము బయటకి వచ్చింది కూడా ఈ విజయదశమిరోజున అని పురాణాలు చెబుతున్నాయి. రాములవారు వనవాసం చేసేటప్పుడు శమీ వృక్షం కలపతోనే కుటీరం నిర్మించారని పురాణాలు చెబుతున్నాయి. అలాగే శ్రీరాముడు రావణాసురుని సంహరించడానికి వెళ్లి ఆ రాక్షసుడి పది తలాలను చూసి భీతిల్లి నిద్రస్తున్న అపరాజితాదేవి (దుర్గామాత)ని పూజించగా ఆమె మేల్కొని శ్రీరాముని పూజలు అందుకుని శ్రీరాముని 'విజయోస్తు' అని దీవించింది. ఈ విజయదశమి రోజు రావాణాసురుడితో



యుద్ధం చేసి విజయం సాధించాడు రాముడు. ఆ తర్వాత పుష్పకం ఎక్కి అయోధ్యకు బయలుదేరుతూ శమీవృక్షాన్ని పూజించి అయోధ్య చేరుకున్నాడు విజయయీభవ అనుకుంటూ. ఈ విజయదశమి రోజు శమీ అంటే జమ్మి చెట్టుకి పూజ చేసుకోవడం కూడా ఎంతో ప్రాధాన్యత సంకరించుకుంది. పాండవులు అజ్ఞాత వాసం పూర్తవగానే వచ్చి ఆ వృక్షాన్ని పూజించి ప్రార్థించి తిరిగి ఆయుధాలను, వస్త్రాలను పొంది శమీ వృక్షరూపంలో ఉన్న అపరాజితా దేవి అంటే దుర్గామాత ఆశీస్సులు అందుకొని కౌరవులతో యుద్ధం చేసి విజయం సాధించింది కూడా ఈ విజయదశమి రోజునే. జమ్మి చెట్టుని అగ్ని వృక్షం అని కూడా అంటారు. యజ్ఞ యాగాదులకు అవసరమైన అగ్నిని ప్రతిష్ఠించేందుకు ఈ చెట్టు వేళ్లను, బెరడును ఉపయోగిస్తారు. అగ్ని వృక్షంగా పేరు. ఈ చెట్టు శత్రుసంహారం చేయడానికి అవసరమైన శక్తిని, ఇంకా ఆశీస్సులని అందిస్తుంది. అందుకే శమీ వృక్షం కనకధారలు కురిపిస్తుందని చాలామంది నమ్మకం. ఈ విజయదశమి రోజు సాయంత్రం నక్షత్ర దర్శనమిచ్చే సమయంలో శమీ వృక్షం దగ్గర ఉన్న అపరాజితా దేవిని పూజిస్తూ ప్రదక్షిణ చేసేటప్పుడు 'శమీ సమయతే పాపం/ శమీ శత్రు వినాసిని/ అర్జునస్య ధనర్ధారి/రామస్య మూలతో బ్రహ్మ రూపాయ/ మధ్యతో విష్ణు రూపిణి/ అర్ధదశ్ శివరూపాయ/వృక్ష రాజాయతే నమ/' అంటే ఈ రోజు ఈ శ్లోకాన్ని



చదువుతూ ప్రదక్షిణలు చేయడం వల్ల దుర్గామాత అనుగ్రహం కలిగి అన్నింట విజయం లభిస్తుంది. అలాగే మనికి ఏమైనా సమస్యలు కోరికలు ఉంటే అవి చీటీల మీద రాసి చెట్టు కొమ్మలకు తగిలిస్తే అమ్మవారి కృపతో పాటు శని దోష నివారణ కూడా జరుగుతుంది. 'శమీ వృక్షం అనేది పాపాన్ని శమింపచేసేది. శత్రువులను నాశనం చేసేది. ఆనాడు అర్జునుడు ధనువులు కలిగి ఉండేది. శ్రీరాముడికి ప్రియాన్ని కలిగించింది. యాత్రలకు సౌకర్యాన్ని ఇస్తుంది. పనులన్నింటినీ నిర్విఘ్నంగా కొనసాగేలా చేస్తుందని' ఈ శ్లోకం అర్థం. తెలంగాణలో శమీ పూజానంతరం పాలపిట్ట దర్శనం కోసం ఎదురుచూస్తారు. పాలపిట్ట దర్శనం చేసుకుని ఇంటికి చేరుకుంటారు. అలాగే ఇంటికి వెళ్ళేటప్పుడు జమ్మి ఆకులను తీసుకొచ్చి పెద్దల చేతిలో పెట్టి వారి దీవెనలు అందుకోవడం ఆచారం. జమ్మికొమ్మ ఆకులను బంగారంలా పంచుతూ శుభాకాంక్షలు తెలుపుకుంటారు. ఈ దేవి నవరాత్రుల్లో తొమ్మిది రోజులు అమ్మవారిని పూజించిన తర్వాత విజయదశమి రోజు శ్రవణా నక్షత్రం ఉంటుంది. పాఢ్యమి రోజు పెట్టిన కలశానికి ఈ రోజున ఉద్వాసన చెప్తారు. అలాగే రాజులు కూడా తమ సంపాదన వృద్ధి చేసుకోడం కోసం అవి స్థిరంగా ఉండడం కోసం జమ్మిచెట్టు కొమ్మలను ఆకులను ఖజానాలో ఉంచేవారు. ఇదే సంప్రదాయాన్ని మనమంతా కూడా కొనసాగిస్తూ శమీ పూజ. కాగానే ఆకులను ఇంటికి తీసుకువచ్చి బీరువాలో దాచుకుంటాము. వ్యాపారస్తులు కూడా తమ వ్యాపార అభివృద్ధికి సంబంధించి నటువంటి డబ్బులున్న గల్లా పెట్టెలో వేసుకొని తమ సంపద మరింత అభివృద్ధి కావాలని దుర్గామాతను కోరుకుంటాం. ఈ విధంగా మనమతా విజయదశమి రోజు ఋషి పరంపరను, పెద్దలు ఆచరిస్తున్న పద్ధతులను మనం కూడా ఆచరిస్తూ విజయం సాధించాలని కోరుంటూ మిత్రులందరికి విజయదశమి శుభాకాంక్షలు.

**- పింగళి భాగ్యలక్ష్మి**

# శ్రీ రాజరాజేశ్వరిదేవిగా దుర్గమ్మ



"అంబారౌద్రిణి భద్రకాళి బగళా జ్వాలాముఖీవైష్ణవీ
బ్రహ్మాణీత్రిపురాంతకీ సురనుతాదేదీప్యమానోజ్జ్వలా
చాముండాశ్రిత రక్షపోష జననీదాక్షాయణీ పల్లవి
చిద్రూపి పరదేవతా భగవతీ శ్రీరాజరాజేశ్వరీ"

దసరా ఉత్సవాలలో దశమి తిధిన అమ్మవారు శ్రీరాజరాజేశ్వరీదేవిగా దర్శన మిస్తారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారి చివరి రూపం శ్రీరాజరాజేశ్వరీదేవి. సకల భువన బ్రహ్మాండాలకు ఈమె ఆరాధ్యదేవత. మహాత్రిపుర సుందరిగా ఈ దేవత త్రిపురాత్రయంలో పూజలందుకుంటుంది. ఈమెను 'అపరాజితాదేవి' గా కూడా భక్తులు పూజించే ఆచారం ఉంది. ఈమె స్వప్రకాశ జ్యోతి స్వరూపిణి. కోటి సూర్య సమప్రభ. కోటి సూర్యులను ఒకసారి ఒకేచోట చేర్చినంత ప్రకాశవంతంగా ఈ తల్లి వెలుగొందుతుంటుంది. పరమేశ్వరుడి వామఅంకం ఈమెకు ఆసనం. ఇచ్ఛా, జ్ఞాన, క్రియా శక్తులను ఈ మూర్తి తన భక్తులకు వరాలుగా అనుగ్రహిస్తుంది. ఈమె యోగమూర్తి. మాయా మోహిత పూరితమైన మానవ మనోచైతన్యాన్ని శ్రీరాజరాజేశ్వరీదేవి ఉద్దీపితం చేసి, మోక్ష కైవల్యాన్ని కలిగిస్తుంది. అనంత శక్తి స్వరూపమైన శ్రీచక్రానికి ఈమె అధిష్టాన దేవత.

**అలంకారం :** ఆకుపచ్చ వర్ణం లేదా లేత కనకాంబరం వర్ణం కలిగిన పట్టుచీరతో అలంకరిస్తారు.

**మంత్రం:** ఐం క ఏ ఈల హ్రీం, క్లీం హసకహల హ్రీం సౌః సకల హ్రీం" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. శ్రీలలితా సహస్రనామం పారాయణ చేసి కుంకుమార్చన, సువాసినీ పూజ చెయ్యాలి. వీలైనవారు శ్రీచక్రార్చన చేస్తే మంచిది.

**నైవేధ్యం:** అమ్మవారికి లడ్డూలు నివేదన చేయ్యాలి.

**-భట్టిప్రోలు నటరాజకుమార్, ప్రభాతవార్త, విజయవాడ**

## సకలలోక కళ్యాణీ శ్రీ దుర్గేశ్వరీ

శ్రీకరాశ్వయుజ విజయచంద్రిక లెసగు
స్వర్ణ ధర్మకాంతుల విశాల భరతభూమి
భక్తిపుష్ప తోరణాల - కలకలలాడగ
లోక కళ్యాణమై 'శ్రీదుర్గాంబ' భూమిని వెలసె!!

'ఓం' కారరూపిణీ!! శైలపుత్రీ- బ్రహ్మచారిణీ
చంద్రఘంటా-కూష్మాండా కాత్యాయనీ -
స్కందమాతా-కాళరాత్రి-సిద్ధదాత్రీ
మహాగౌరీ! నవ దుర్గేశ్వరీ!! శరణు-శరణు !!

శ్రీశైల భ్రమరాంబికా! ఓరుగల్లు మహంకాళీ
బాసర-మహా సరస్వతి ! కొల్లాపురి శ్రీ మహాలక్ష్మి!
ఇంద్రకీలాద్రీశ్వరీ! కళ్యాణ కనక దుర్గాంబా
సకల లోక రక్షణచేసి దీవించు- శ్రీ కల్పవల్లీ !!


శ్రీలంక శాంకరీ ! పీఠికాపుర-పురుహూతికాంబ
కాశీ పురాధీశ్వరీ దక్షపురి-శ్రీమాణిక్యాంబా
అమరారామ బాల చాముండేశ్వరీ పరమేశ్వరీ
రైతుల-ప్రజల సదా కరుణతో నాదుకొనవమ్మ !!

సింహవాహినీ దుష్ట మహిషాసురమర్దనీ
అవినీతి మహిషాసురుల మనుమాడి
శాంతి ధర్మ భక్తిసుధలు హృదయల చిందగ
నీ భక్తి జనుల శిష్టుల సర్వధా రక్షించుమమ్మా !!

శ్రీచక్రి సంచయారిణీ అష్టాదశ శక్తిపీఠ
మహేశ్వరీ అష్టైశ్వర్య ప్రదాయనీ
భరతావనీలో తెలుగునాట సౌభాగ్యలు వెలయించి
మమ్ముచల్లగా దీవించు విశ్వకళ్యాణి శ్రీదుర్గేశ్వరీ.!!

**'కళ్యాణశ్రీ'**

# ఎంత నచ్చినా .. మితంగానే..



పండగల సమయంలో ముఖ్యంగా పిండి వంటల్ని ఆస్వాదించే విషయంలో అస్సలు రాజీపడరు కొంతమంది. ఈ క్రమంలో తమకు నచ్చిన స్వీట్స్, డీప్ ఫ్రై చేసిన వంటకాల్ని మనసారా ఆస్వాదిస్తుంటారు. ఇవి తినేటప్పుడు బాగానే ఉంటాయి కానీ.. ఆ తర్వాతే ఆజీర్తి, కడుపుబ్బరం.. వంటి సమస్యలు మొదలవుతాయి. అందుకే ఈ సమయంలో నచ్చినవి మితంగా తీసుకుంటూనే ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ఈ క్రమంలో పండగ సీజల్లో ఇలాంటి అనారోగ్యాల బారిన పడకుండా ఉండాలంటే ఏం చేయాలో చూద్దా రండి..

- ఏదైనా తినే ముందు కొన్ని నీళ్లు తాగడం వల్ల ఎక్కవ తినకుండా జాగ్రత్తపడచ్చు. శరీరాన్నీ హైడ్రేటెడ్‌గా ఉంచుకోవచ్చు. అలాగే రోజంతా మధ్యమధ్యలో నీళ్ల తాగుతూ ఉండడం మాత్రం మర్చిపోవద్దు. ఈ క్రమంలో కాఫీ, శీతల పానీయాలు, కాక్‌టెయిల్స్.. వంటి వాటికి దూరంగా ఉండాలి.
- పండగ సందర్భంగా స్పెషల్స్ లేకపోతే ఎలా అని వాటిని బయటి నుంచి తెచ్చుకోవడం కాకుండా ఇంట్లోనే తయారుచేసుకోవాలి. అప్పుడే ఆరోగ్యంగా ఉండగలుగుతాం.
- వంటకాలు ఎంత బాగున్నా సరే మితంగానే తినాలి.

పండగ రోజు తీసుకున్న ఆహారం వల్ల మన శరీరంలో చేరిన విషతుల్యాలను మరుసటి రోజు తొలగించుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలి. అలాకాకుండా పండగ రోజు కొన్ని పదార్థాలు మిగిలిపోయాయి కదా అని తీసుకుందాం అనుకుంటే.. అజీర్తి కడుపుబ్బరం వంటి సమస్యలు తప్పవు ఒకవేళ ఈ సమస్యలు బాధిస్తుంటే గుల్‌కండ్ తీసుకోవాలి. ❑

4.

## శాకాన్నం

అన్నం-కప్పు, క్యారెట్, బీన్స్ ముక్కలు - రెండూ కలిపి పావుకప్పు, పచ్చిబఠాణీ-రెండు చెంచాలు, క్యాప్సికం, వంకాయ, బంగాళాదుంప-ఒక్కోటి చొప్పున, బెండకాయలు-రెండు, చిక్కుడుకాయలు- రెండు, జాజికాయపొడి - అరచెంచా, జాపత్రి పొడి - పావుచెంచా, యాలకులు-మూడు, లవంగాలు-నాలు, దాల్చిన చెక్క -చిన్న ముక్క నెయ్యి - పావుకప్పు, ఉప్పు-తగినంత, కరివేపాకు రెబ్బలు - రెండు.



**తయారీ :** కూరగాయ ముక్కలన్నింటిన ఓ గిన్నెలోకి తీసుకుని అవి మునిగేలా నీళ్లపోసి పొయ్యి మీద పెట్టాలి. అవి మరీ మెత్తఆ కాకుండా ఉడికించి తీసుకోవాలి. ఇప్పుడు పొయ్యిమీద గిన్నె పెట్టి నెయ్యి కరిగించాలి. అందులో జాజికాయపొడి, జాపత్రిపొడి, యాలకులూ, లవంగాలూ, దాల్చిన చెక్కఒడీ వేసి వేయించుకోవాల. నిమిషమయ్యాక కూరగాయ ముక్కల న్నింటినీ వేసేయాలి. అవి వేగాక కరివేపాకు, అన్నం, తగినంత ప్పువేసి బాగా వేయించుకుని తీసుకుంటే చాలు. ❑

# నలుగురిలోకి వెళ్లాలంటే భయమా?

**సోషల్ ఫోబియాకు ఇదీ కచ్చితమైన కారణం అని చెప్పలేమంటున్నారు నిపుణులు. అయితే మన జీవితంలో జరిగే కొన్ని చెడు** సంఘటనలు.. ఉదాహరణకు-శారీరక, మానసిక వేధింపులు, అత్యాచారానికి గురవడం, ఇంట్లో ఎప్పుడూ గొడవలతో కూడిన వాతావరణం ఉండడం, కొంతమందిలో వంశపారంపర్యంగానూ ఈ పరిస్థితి తలెత్తే అవకాశం ఉంటుందని కొన్ని అధ్యయనాల్లో వెల్లడైంది. అంతేకాదు.. పిల్లల్ని అతిగా అదుపులో పెట్టడం, అతి సురక్షితంగా పెంచడం వల్ల కూడా వారిలో ఈ తరహా సైమస్య వస్తుందట. ఇక దీని తాలూకు లక్షణాలు 13 ఏళ్ల దాటిన తర్వాత నుంచి ఒక్కొక్కటిగా మొదలవుతాయంటూన్నారు నిపుణులు. వాటినెలా పసిగట్టాలంటే..



- ◆ అరచేతులు, అరికాళ్లలో విపరీతమైన చెమటలు పట్టడం.
- ◆ భయంతో వణుకు పుట్టడం, మాటలు తీడబడడం.. 3. గుండె కొట్టుకునే వేగం పెరగడం.
- ◆ ఏదైనా కార్యక్రమంలో పాల్గొనాల్సి వచ్చినప్పుడు.. వారం పది రోజుల ముందు నుంచే దాని గురించి ఆందోళన చెందడం.
- ◆ ఒకవేళ కార్యక్రమంలో పాల్గొన్నా.. వెనక వెనకే ఉండిపోవడం.. ఈ క్రమంలో తమను ఇతరులు కనిపెడతారేమోనన్న భయం వారిని వెంటాడుతుంటుంది.
- ◆ భయం, నెర్వస్‌నెస్‌తో.. ఇంటర్వ్యూకు హాజరుకాలేకపోవడం, నలుగురిలో తినలేకపోవడం, షాపింగ్‌కి వెళ్లలేకపోవడం, ఆఖరికి పబ్లిక్ టాయిలెట్స్/ విశ్రాంతి గదుల్ని వాడుకోవడానికి వెనకాడడం.

**ఈ చిట్కాలతో ఫలితం..** అయితే ఇలాంటి లక్షణాలు గుర్తిస్తే మాత్రం సోషల్ ఫోబియాగా అనుమానించి.. వెంటనే మానసిక వైద్యుల్ని సంప్రదించడం ఉత్తమం అంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో వారు చేయించే కొన్ని రకాల థెరపీలు, కౌన్సెలింగ్‌తో పాటు మన జీవశైలిలెపై పలు మార్పులు చేసుకోవడం ముఖ్యమంటున్నారు.

◆ యాంగ్జైటీని ప్రేరేపించే కెఫీన్ సంబంధిత పదార్థాలకు దూరంగా ఉండడం మంచిది. ఈ క్రమంలో కాఫీ, చాక్లెట్, సోడా.. వంటి వాటిని తీసుకోకూడదు. ◆ సోషల్ ఫోబియా వల్ల ఒక దశలో నిద్ర కరువవుతుందంటున్నారు నిపుణులు. అంతేకాదు. ఈ నిద్రలేమి వల్ల సమస్య మరింత తీవ్రమవుతుందంటున్నారు. కాబట్టి టెన్షన్స్ ఏవీ లేకుండా హాయిగా నిద్ర పట్టాలంటే.. ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లకు దూరంగా ఉండడం, వ్యాయామాలు చేయడం.. వంటి చిన్న చిన్న చిట్కాల్ని పాటించాలి. ◆. టెన్షన్ పడితే గత చేదు జ్ఞాపకాలన్నీ మెదడును తొలిసివేస్తుంటాయి. కాబట్టి ఒత్తిగా, భయంగా అనిపించినప్పుడు కాసేపు ధ్యానంపై ధ్యాస పట్టండి. శ్వాస సంబంధిత వ్యాయామాలు చేయండి. తద్వారా ఫలితం ఉంటుంది. ◆ నలుగురితో కలవడానికి భయపడితే జీవితంలో ఏదీ సాధించలేం. కాబట్టి దీన్ని క్రమంగా అధిగమించే ప్రయత్నం చేయాలి. ఇందుకోసం మన ఫ్రెండ్స్ సర్కిల్‌ని పెంచుకుంటూ పోవాలి. మనసు లోని నెగెటివ్ ఆలోచనల్ని పక్కన పెట్టి.. మనకు తెలిసిన వారు, బంధువులు, ఇరుగుపొరుగువారు.. ఇలా ఒక్కొక్కరితో కమ్యూనికేషన్‌ని పెంచుకంఉటూ పోతే.. క్రమంగా మార్పు కనిపిస్తుంది. ◆ స్వీయ ప్రేమతో మన జీవితంలో ఎలాంటి పరిస్థితికైనా అధిగమించచ్చంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మనలోని లోపాల్ని పక్కన పెట్టి. ప్రత్యేకతల్ని గుర్తించాల్సి ఉంటుంది. తద్వారా మనకు ఏది ఇష్టమో దానిపైకి మనసు మళ్లుతుంది. ఇది క్రమంగా సోషల్ ఫోబియానూ దూరం చేస్తుందట. ❑

# సౌందర్యం కోసం..

**చర్మ సంరక్షణ కోసం ఏ రకం సౌందర్య ఉత్పతుత్తలు వాడుతున్నారనేది ముఖ్యమే. దాంతోపాటు ఎలాంటి ఆహారం తింటున్నారనేది కూడా ముఖ్యమే అంటున్నారు** చర్మ నిపుణులు. బ్రేక్ ఫాస్ట్‌గా, స్నాక్‌గా పనికొచ్చే స్మూతీలలో పోషకాలతో పాటు చర్మ సౌందర్యాన్ని మెరిపించే గుణాలుంటాయి.



అలాంటిదే బనానా స్మూతీ.

**కావలసినవి :** పెద్ద సైజు అరటిపండు, అవిస గింజలు-టేబుల్‌స్పూన్, బాదం పాలు లేదా యోగర్ -అరకప్పు, బాదం బట్టర్ లేదా పీనట్ బట్టర్-టేబుల్‌స్పూను.

**తయారీ విధానం :** అరిటిపండు ముక్కలు, అవిసె గింజలు, బాదం పాలు లేదా యోగర్ట్, బాదం బట్టర్ లేదా పీనట్ బట్టర్‌లను మిక్సీలో తీసు కొని మెత్తని పేస్టులా చేసుకోవాలి. స్మూతీ చల్లగా కావాలనుకుంటే అరటిపండు ముక్కలను రాత్రం తా ఫ్రిజ్‌లో పెట్టాలి. అవిసె గింజలు చర్మాన్ని లోపల నుంచి తేమను అందించి దురద, మంట ను తగ్గిస్తాయి. బాదంలోని ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు, విటమిన్ల ఒంట్లోని విషపదార్థాలను బయటకు పంపి చర్మాన్ని కాంతిమంతం చేస్తాయి. ❑

# అమ్మ అలంకారణ తేలిగ్గా..





అమ్మవారికి అలంకరణంలో భాగంగా చీర కట్టాలను కున్నప్పుడు.. ఇంట్లో ఉన్న పట్టువస్త్రాలతో, రవికలతో ప్రయత్నిస్తుంటాం. ఇది కాస్త ఓపిగ్గా చేయాల్సిన పని. ఇప్పుడా అవసరం లేకుండా.. రెడీమేడ్‌గా ఆన్‌లైన్‌లో చూడచక్కని దుస్తులు దొరుకుతున్నాయి. వీటితో అమ్మని తేలిగ్గా అలంకరించేయండి..











# మూడో టి20 విక్టరీతో పరువునిలుపుకున్న సఫారీలు

## టీమిండియాలో కొట్టొచ్చిన సమష్టి వైఫల్యం

## 49 పరుగుల తేడాతో భారత్ ఓటమి

## 2:1 తేడాతో సిరీస్ చేజిక్కించుకున్న భారత్

## ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా రిలీ రోసోవ్

**ఇండోర్:** నామమాత్రంగాజరిగిన మూడో టి20లో దక్షిణాఫ్రికా విజయం సాధించి తన పరువు నిలబెట్టుకుంది. భారత్ జట్టు లైట్ తీసుకోవడంవల్లనే మూడో మ్యాచ్‌లో బోర్లాపడ్డారని తెలుస్తోంది. టి20 ప్రపంచకప్‌లో ఇలా అస్సలు చేయవద్దని ఫాన్స్‌నుంచి హెచ్చరికలు వెల్లువెత్తాయి.

ఇండోర్ వేదికగాజరిగిన ఈపోరులో టీమిండియాపై దక్షిణాఫ్రికా 49 పరుగుల తేడాతో నెగ్గింది. 228 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ 18.2 ఓవర్లలో 178 పరుగులకు ఆలౌట్ అయింది. మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్‌ను భారత్ 2:1తో సొంతంచేసకుఉంది. లక్ష్యఛేదనలో దినేశ్‌కార్తీక్ 21 బంతుల్లో 46 పరుగులుచేసాడు. నాలుగుఫోర్లు నాలుగు సిక్సర్లు ధాటిగా ఆడినా అనవసర షాట్‌కువెళ్లి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. చివరిలో దీపక్‌చాహర్ 18 బంతుల్లో 31 పరుగులుచేసాడు. రెండుఫోర్లు, మూడు సిక్సర్లు కూడా ఆతనిఖాతాలో ఉన్నాయి. మొత్తంగాచూస్తే మూడోమ్యాచ్‌లో భారత్‌జట్టు సమిష్టిగా విఫలం అయింది. బౌలర్లు తేలిపోయి ధారాళంగా పరుగులిచ్చేయగా బ్యాటర్లుకూడా వరుసగా వికెట్లు నష్టపోయారు. ఈనెల 16నుంచి టి20 ప్రపంచకప్ 2022 ప్రారంభం కానుండగా ఆ మెగా టోర్నీ ముంగిట ఆడిన చివరి టి20లో టీమిండియా పేలవంగా ఓడిపోవడం గమనార్హం. మ్యాచ్‌లోఫస్ట్ బ్యాటింగ్‌చేసిన దక్షిణాఫ్రికా 227 పరుగులుచేయగా ఛేదనలో భారత్ 18.3 ఓవర్లలో 178 పరుగులకే ఆలౌట్‌కావడం జట్టు సమిష్టివైఫల్యాన్ని సూచించింది.

కెప్టెన్ రోహిత్‌శర్మ డకౌట్‌కాగా శ్రేయస్ అయ్యర్ ఒకే ఒక్కపరుగు, సూర్యకుమార్‌యాదవ్ ఎనిమిది సింగిల్ డిజిట్ స్కోరుకే క్రీజును వీడారు. ఓఎనర్‌గా వచ్చిన రిషబ్‌పంత్ మాత్రం 14 బంతుల్లోమూడు ఫోర్లు రెండు సిక్స్‌లతో 27 పరుగులుచేసి పరువు దక్కించాడు. చాలా రోజుల తర్వాత నెంబర్‌ఫోర్‌లో ఆడిన దినేశ్‌కార్తీక్ 46 పరుగులుచేసాడు. ఆతడు తప్ప ఎవ్వరూ బ్యాటింగ్‌లోనిలదొక్కుకోలేకపోయారు.

మ్యాచ్‌కి కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లీలు దూరంగా ఉన్నారు.దీనితో స్పెషలిస్టు బ్యాటర్లు లేకుండానే టీమిండియా బరిలోకి దిగింది. మిడిల్ ఓవర్లలో హర్షల్‌పటేల్ 17 పరుగులుచేసాడు. 12 బంతుల్లో రెండు ఫోర్లు, ఒకసిక్స్‌తో ఉంది. అక్షర్‌పటేల్ తొమ్మిదిపరుగులతో కాసేపు క్రీజులో నిలిచినా ఓవర్ వ్యవధిలోనే ఇద్దరూ పెవిలియన్‌కి చేరిపోయారు. ఆ వెంటనే అశ్విన్ రెండుపరుగులకే వారిని అనుసరించాడు. దాంతో 11.4 ఓవర్లు ముగిసే సమయానికి భారత్ జట్టు 114/7తో ఓటమిని తప్పించుకోలేకపోయింది. చివరిలో దీపక్‌చాహర్ 31పరుగులుచేసాడు.

ఉమేశ్‌యాదవ్ 20 పరుగులతో నాటౌట్‌గా నిలిచినా టీమిండియా ఓటమి అంతరాన్ని మాత్రమే తగ్గించగలిగాయి. దక్షిణాఫ్రికా బౌలర్లలో ప్రిటోరియస్ మూడు వికెట్లు, పార్నెల్, లుంగి ఎంగిడి, కేశవ్‌మహరాజ్‌లు తలో రెండు వికెట్లు, కగిసో రబాడ ఒక వికెట్ తీసారు. మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన దక్షిణాఫ్రికా టీమ్‌లో రిలీ రొసొ సెంచరీతో నాటౌట్‌గా నిలిచాడు. 48 బంతుల్లో ఏడుఫోర్లు, ఎనిమిది సిక్స్‌లతో మెరుపుసెంచరీచేసాడు. ఆతనితోపాటు క్లింటన్ డీకాక్ 68 పరుగులుచేసాడు. 43 బంతుల్లో ఆరుఫోర్లు, నాలుగుసిక్స్‌లు కూడా రాబట్టాడు. డేవిడ్‌మిల్లర్ ఐదు బంతులోల మూడు సిక్స్‌లతో 19 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. దక్షిణాఫ్రికా టీమ్ మొత్తంగా మూడు వికెట్లనష్టానికి 227 పరుగులుచేసింది. భారత బౌలర్లలో దీపక్ చాహర్, ఉమేశ్‌యాదవ్ చెరొక వికెట్‌తీసారు.




# ఆసియాకప్‌టోర్నీలో భారతమహిళల జట్టు జైత్రయాత్ర

**సిల్హెట్:** మహిళల ఆసియాకప్ టోర్నీలోభారత మహిళా క్రికెటర్ల జైత్ర యాత్ర కొనసాగుతోంది. హర్మన్‌ప్రీత్‌కౌర్ సారథ్యంలోని భారత మహిళలజట్టు వరుసగా మూడో విజయం నమోదుచేసింది. యుఎఇ మహిళలజట్టుతో మంగళవారంజరిగిన మ్యాచ్‌లో భారత అమ్మాయిలు సమిష్టిగా రాణించడంతో 104 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ఈ విజయంలో పాయింట్స్‌టేబుల్‌లోభారత్ తమ అగ్రస్థానం మరింతపదిలంచేసుకుంది. ముందుగా బ్యాటింగ్‌చేసిన భారత మహిళలు నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లకు 178 పరుగులుచేసారు. జెమీమారోడ్రిగ్స్ 45 బంతుల్లో 11ఫోర్లతో 75 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. అర్ధశతకం బాది అజేయంగా కొనసాగించింది. బ్యాటింగ్‌లో ప్రమోషన్ అందుకున్న దీప్తిశర్మ 49 బంతుల్లో ఐదుఫోర్లు, రెండు సిక్స్‌లతో 64 పరుగులుచేసి అర్ధసెంచరీకూడా నమోదుచేసింది. యుఎఇ బౌలర్లలో ఛాయ ముఘల్, మహికా గౌర్, ఇషా ఓజా, సురక్ష తలో వికెట్‌తీసారు. లక్ష్యఛేదనకు దిగిన యుఎఇ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 74 పరుగులుమాత్రమేచేసింది. భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్‌చేయడంతో పూర్తిగా డిఫెన్స్‌కే పరిమితం అయింది. కవిషా ఇగోడగే 54 బంతులోఓల మూడుఫోర్లతో 30 పరుగులు నాటౌట్‌గా నిలిచింది. ఖుషి శర్మ 50 బంతుల్లో 3 ఫోర్లతో 29 చేసింది. జిడ్డు బ్యాటింగ్ ఆలౌటవ్వకుండా జట్టుపరువును కాపాడారు. భారత బౌలర్లలో రాజేశ్వరి గైక్వాడ్ రెండు వికెట్లు తీయగా దయాలన్ హేమలత ఒక వికెట్‌తీసారు. భారత ఓపెనర్లు సబ్బినేని మేఘన 10, రిచాఘోష్ ఒక్కపరుగుకూడా లేకుండానే వెనుదిరిగారు. నాలుగో బ్యాటర్ హేమలత రెండుపరుగులకే ఔట్ అయి నిరాశపరిచింది. నాలుగో వికెట్‌కు 128 పరుగుల జోడించారు దీప్తిశర్మ, జెమీమారోడ్రిగ్స్. హర్మన్‌ప్రీత్‌కౌర్ రెస్ట్‌తీసుకోగా స్మృతి మంధాన జట్టును నడిపించింది. కానీ మంధాన బ్యాటింగ్‌చేయకుండా ఇతర బ్యాటర్లకు అవకాశం ఇచ్చింది. షెఫాలీవర్మకు కూడా ఈమ్యాచ్‌నుంచి రెస్ట్ ఇచ్చారు. తొలిమ్యాచ్‌లో శ్రీలంకను ఓడించిన భారత్ మలేసియాపై డక్‌వర్త్‌లూయిస్‌పద్ధతిలో గెలిచింది. ఇక మూడో మ్యాచ్‌యుఎఇపై గెలిచి తన సత్తాను చాటుకుంది.

# ఆసీస్ టి20కి ఎలైట్ అంపైర్ల ఎంపిక

## భారత్‌నుంచి ఒకే ఒక్కడు నితిన్‌మీనన్

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా వేదికగా టి20 ప్రపంచకప్ సంగ్రామానికి కొద్దిరోజులే ఉంది. 16నుంచి ప్రారంభం అవుతునన ఈ మెగా ఈవెంట్ తొలిరౌండ్‌మ్యాచ్‌లు జరగుతాయి. తొలిమ్యాచ్‌లో 16న నమీబియాతో శ్రీలంకతలపడుతుంది. 22నుంచి సూపర్12 మ్యాచ్‌లు జరగుతాయి. సూపర్12 మొదటిమ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో న్యూజిలాండ్ ఆడుతుంది. ఈ మెగా ఈవెంట్‌కోసం మ్యాచ్‌రిఫరీలు, అంపైర్లజాబితాను ఐసిసి మంగళవారం ప్రకటించింది. నలుగురు మ్యాచ్ రిఫరీలు, 16 మంది అంపైర్లు ఉన్నారు.

భారత్‌నుంచి ఐసిసి ఎలైట్ అంపైర్‌నితిన్‌మీనన్‌కు స్థానం లభించింది. యుఎఇ, ఒమన్ వేదికగా జరిగిన టి20 ప్రపంచకప్‌లో భాధ్యత వహించిన అదే 16 మంది అంపైర్లను ఐసిసి ఎంపికచేసింది. వారిలో నితిన్‌మీనన్, రిచర్డ్ కెటిల్‌బరో, కుమార ధర్మసేన,మరైస్ ఎరాస్మస్, ఆలీందార్ వంటి సీనియర్ అంపైర్లుఉన్నారు. మ్యాచ్ రిఫరీలుగా ఆండ్రూ పైక్రాఫ్ట్, క్రిస్టొపర్‌బ్రాడ్, డేవిడ్‌బూన్, రంజన్‌మడగుల్లెలు ఎంపికయ్యారు.



# ఐసిసి ర్యాంకుల్లో ముగ్గురు మహిళాక్రికెటర్లు



**న్యూఢిల్లీ:** భారత టాపార్డర్ బ్యాటర్ జెమీమారోడ్రిగ్స్ ప్రస్తుత ఆసియాకప్‌లో రాణిస్తుండటంతోఐసిసి మహిళల టి20 ర్యాంకింగ్స్‌లో టాప్‌పది ర్యాంకుల్లోకి చేరింది. బ్యాటర్లరాంకింగ్స్‌లో రోడ్రిగ్స్ నాలుగు స్థానాలు పెరిగి ఎనిమిదోస్థానానికి చేరింది. భారత జట్టు వైస్‌కెప్టెన్ స్మృతి మంధాన మూడో ర్యాంకులోను, షెఫాలివర్మ ఏడోర్యాంకులోను కొనసాగుతోంది. టాప్10లో మొత్తం ముగ్గరుభారత మహిళాక్రికెటర్లున్నారు. ఆసియా కప్‌లో భారత్ ఆడిన తొలిమ్యాచ్ సిల్హెట్‌లో శ్రీలంకతో జరిగింది. ఈ మ్యాచ్‌లో రోడ్రిగ్స్ 76 పరుగులుచేసింది. ఆస్ట్రేలియా ఓపెనర్ బెత్‌మూనీ బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచింది. ఆసీస్ కెప్టెన్ మెగ్‌లానింగ్ రెండోర్యాంకులో ఉంది. కామన్వెల్త్‌గేమ్స్‌లో ఆమెసారథ్యంలో ఆసీస్‌జట్టు గోల్డ్‌మెడల్‌సాధించింది. ఇక క్రికెట్‌కు కొంతకాలంగా విరామం ప్రకటిస్తున్నట్లు మెగ్‌లానింగ్‌నిర్ణయం తీసుకుంది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ ర్యాంకింగ్స్‌లో రెండుస్థానాలు ఎగబాకి 13వ స్థానంలో నిలిచింది. ఇక బౌలింగ్ ర్యాంకుల్లో ఆఫ్‌స్పిన్నర్ దీప్తివర్మ ఒకస్థానం దిగజారి ఆరోర్యాంకుకు పడిపోయింది. లార్డ్స్‌లోజరిగిన వన్డేమ్యాచ్‌లో ఇంగ్లండ్‌కు చెందిన చార్లీ డీన్‌ను నాన్‌స్ట్రైకర్ ఎండ్‌లో రనౌట్‌చేయడంతో దీప్తిశర్మ వెలుగులోకి వచ్చింది. చేతినుంచి బంతిని రిలీజ్‌చేయడానికి ముందే క్రీజును వదిలిన చార్లీ డీన్‌ను దీప్తిరనౌట్‌చేసింది. ఇక మహిళాక్రికెట్‌లో బౌలర్ల ర్యాంకుల్లో ఇంగ్లండ్ సోఫీ ఎక్లెస్టోన్ ఫస్ట్‌ప్లేస్‌లో ఉంది. ఆల్‌రౌండర్ల పరంగాచూస్తే న్యూజిలాండ్‌కెప్టెన్ సోఫీ డివైన్ అగ్రస్థానంలో ఉంది. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్లఓ దీప్తిశర్మ ఎప్పటిలాగే నాలుగోర్యాంకులో ఉంది. భారత మహిళలజట్టు ప్రస్తుతం ఆసియకప్‌టోర్నీలో అదరగొట్టింది. అక్టోబరు ఒకటినుంచి అక్టోబరు 15వరకూ బంగ్లాదేశ్‌లోని సిల్హెట్‌వేదికగా ఈమ్యాచ్‌లు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. భారత్‌జట్టు మొత్తంమూడు మ్యాచ్‌లు గెలిచింది.

# బులియన్ మార్కెట్‌కు దసరా శోభ

**ముంబై, అక్టోబరు 4:** దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు మంగళవారం భారీగా పెరిగాయి. మల్టీ కమోడిటీ ఎక్ఛేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో 22 క్యారెట్లు రూ.500, 24 క్యారెట్లు రూ.540 మేర పెరుగుదల చోటు చేసుకుంది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.47,750, 24 క్యారెట్ల ధర రూ.52,100గా నమోదయ్యాయి. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.47,350, 24 క్యారెట్ల ధర రూ.51,600, ఢిల్లీలో 22 క్యారెట్ల ధర రూ.47,500, 24 క్యారెట్ల ధర రూ.51,820గా నమోదయ్యాయి. కోల్‌కతాలో 22క్యారెట్ల ధర రూ.47,350, 24 క్యారెట్ల ధర రూ.51,600లుగా పలుకుతోంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.47,400, 24 క్యారెట్ల ధర రూ.51,710, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.47,350, 24 క్యారెట్ల ధర రూ.51,660లుగా నమోదైంది. తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.47,350, 24 క్యారెట్ల ధర రూ.51,600గా ఉంది. పుణెలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.47,380, 24 క్యారెట్ల ధర రూ.51,690ల మేర పలుకుతోంది. లక్నోలో 22 క్యారెట్ల ధర రూ.47,500, 24 క్యారెట్ల ధర రూ.51,820లుగా ఉంది. కోయంబత్తూరులో 22 క్యారెట్ల ధర రూ.47,750, 24 క్యారెట్ల ధర రూ.52,100 మేర ఉంటోంది. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.47,350, 24 క్యారెట్ల ధర రూ.51,660లుగా నమోదైంది. భువనేశ్వర్‌లో 22 క్యారెట్లు రూ.47,350, 24 క్యారెట్ల ధర రూ.51,660, మంగళూరులో



22 క్యారెట్ల ధర 47,400 రూపాయలు, 24 క్యారెట్ల ధర రూ.51,710, విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర రూ.47,350, 24 క్యారెట్ల ధర రూ.51,660లుగా నమోదయ్యాయి.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 4:** అంతర్జాతీయ మార్కెట్లోని బలమైన సంకేతాలు,రూపాయి పుంజుకోవడం వంటి అంశాలు మంగళవారం దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల ర్యాలీకి దోహదం చేశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు కూడా ఒకశాతానికిపైగా పెరిగాయి. ఈ నెల మొత్తం బుల్లిష్ సెంటిమెంట్ కొనసాగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గత దశాబ్ద కాలాన్ని పరిగణనలోకి తీసుకుంటే ఎనిమిది సంవత్సరాలు మార్కెట్లు ఈ నెలలో రాణించిన దాఖలాలు ఉన్నట్లు పేర్కొన్నారు. సెన్సెక్స్ ఉదయం 57,506.65 పాయింట్ల వద్ద భారీ లాభాలతో ప్రారంభమై, చివరికి 1276.66 పాయింట్లు పుంజుకొని 58,065.47 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 386.95 పాయింట్లు పెరిగి 17,287.30 పాయింట్ల వద్ద నిలిచింది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, డాక్టర్ రెడ్డీస్, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టపోయాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, టిసిఎస్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, టాటా స్టీల్, ఎల్‌అండ్‌టి, విప్రో, యాక్సిస్‌బ్యాంకు, ఐటిసి, ఇన్ఫోసిస్ వంటి షేర్లు పుంజుకున్నాయి. ఆసియా-పసిఫిక్ సూచీలు కూడా లాభపడ్డాయి. సంపన్నులపై పన్నును తొలగించాలన్న ప్రతిపాదనను ఉపసంహరించుకుంటున్నట్లు బ్రిటన్ ప్రభుత్వం ప్రకటించడమే ప్రపంచ మార్కెట్లు రాణించడానికి దోహదం చేసింది. గత కొన్నిరోజులుగా తీవ్రఒత్తిడి ఎదుర్కొంటున్న రూపాయి, సోమ, మంగళవారాల్లో గణనీయంగా పెరిగింది. మరోవైపు డాలర్ బలహీన పడడం కూడా ఇన్వెస్టర్ల సెంటిమెంటును పెంచింది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

| | | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 118 |
| డ్రెస్సడ్ | (Dressed) | 140 |
| విత్ స్కిన్ | (with skin) | 203 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 231 |

# ఒక్కరోజులోనే అదానీకి వేల కోట్ల నష్టం

**ముంబై, అక్టోబరు 4:** లక్షల కోట్ల సంపదతో ప్రపంచ కుబేరులుగా పేరొందిన పలు వురిని స్టాక్ మార్కెట్లు భారీగా ముంచేస్తున్నాయి. ఒక్క రోజులోనే 2 లక్షల కోట్లకుపైగా సంపదను ఆవిరిచేశాయి. బ్లూమ్ బెర్గ్ ప్రపంచ కుబేరుల జాబితాలో రెండో స్థానంలో నిలిచిన అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ, టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్‌లు ఒక్క రోజులోనే సుమారు 25 మిలియన్ డాలర్ల సంపద ను కోల్పోయారు. గౌతమ్ అదానీకి చెందిన అదానీ పవర్, అదానీ విల్మార్, అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ పోర్ట్స్, అదానీ గ్రీన్ అండ్ అదానీ టోటల్ గ్యాస్ వంటి షేర్లు క్రాష్ అవడంతో ఒక్క రోజే సుమారు రూ.78,913 కోట్ల నష్టం వాటిల్లింది. ఇండెక్స్ రిపోర్ట్ ప్రకారం ఎలాన్ మస్క్ సుమారు రూ.1.26 లక్షల కోట్లు నష్టపోయినట్లు తేలింది. టెస్లా షేర్ల పతనంతో కార్ల తయారీ సంస్థ మార్కెట్ విలువ 71 బిలియన్ డాలర్లు క్షీణించిందని రాయి టర్స్ నివేదించింది. భారీ నష్టాలు ఉన్నప్పటికీ, మస్క్ ప్రపంచం లోనే అత్యంత ధనవంతుడుగా కొనసాగుతున్నాడు. ప్రస్తుతం అమె జాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్, లూయిస్ విట్టన్ చైర్మన్ అర్నాల్ట్, తర్వాత అదానీ ప్రపంచంలోనే 4వ కుబేరుడిగా కొనసాగుతున్నారు. 2022లో ఇప్పటి వరకు బిలియనీర్ల జాబితాలో తొలి 500 మంది కుబేరుల సంపద 2022లో తొలి అర్ధభాగంలో 1.4 లక్షల కోట్ల డాలర్లు ఆవిరయింది. కొవిడ్ సంక్షోభ సమయంలో ఆర్థిక వ్యవస్థకు దన్నుగా నిలిచేందుకు ప్రపంచ దేశాలు భారీగా ఉద్దీపన పథకాల్ని ప్రకటించగా, టెక్ సంస్థలు భారీగా లాభాల్ని ఆర్జించాయి. ఈ నేపథ్యంలో ఆయా సంస్థల అధినేతల సంపద పెరిగింది. తాజాగా కొవిడ్ సంక్షోభం తగ్గు తుండడంతో ప్రభుత్వాలు ఉద్దీపనల్ని వెనక్కి తీసుకుంటున్నాయి.

# రిలయన్స్-సన్మినా డీల్ పూర్తి

**న్యూఢిల్లీ, అక్టోబరు 4:** ఎలక్ట్రానిక్స్ తయారీలోకి రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎంట్రీ ఇవ్వబోతోంది. అమెరికాకు చెందిన సన్మినా కార్పొరేషన్‌తో గతంలో రిలయన్స్ అనుబంధ సంస్థ స్ట్రాటజిక్ బిజినెస్ వెంచర్స్ లిమిటెడ్ (ఆర్ఎస్‌బివిఎల్) కుదుర్చుకున్న ఒప్పందం తాజాగా పూర్తయింది. ఈ మేరకు రెండు సంస్థలు మంగళవారం ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. ఈరెండు సంస్థలూ సంయుక్తంగా నెలకొల్పబోయే సంస్థ విలువ రూ.49.9 శాతం వాటా ఉండనుంది. ఇప్పటికే ఉన్నసన్మినా కార్పొరేషన్ ఇండియా విభాగంలో ఆర్ఎస్‌బివిఎల్ రూ.1670 కోట్లు పెట్టుబడి పెట్టడంద్వారా యాజమాన్య హక్కులను పొందనుంది. ఈ జాయింట్ వెంచర్ రోజువారీ వ్యాపార కార్యకలాపాలను చెన్నైలోని సన్మినా యాజమాన్య బృందమే నిర్వహిస్తుంది. ఈ రంగంలో 4 దశాబ్దాల అనుభవం కలిగిన సన్మినా కార్పొరేషన్ భాగస్వామ్యంతో కలిసి ఏర్పాటు చేస్తున్న ఈ జాయింట్ వెంచర్, భారత్‌ను ఎలక్ట్రానిక్ మానుఫాక్చరింగ్ తయారీ కేంద్రంగా నిలుపుతుందని సంయుక్త ప్రకటనలో ఇరు కంపెనీలు పేర్కొన్నాయి.




# బజాజ్ ఎలక్ట్రానిక్స్ ఐపిఒ షురూ

**ముంబై, అక్టోబరు 4:** బజాజ్ ఎలక్ట్రానిక్స్ పేరిట ఎలక్ట్రానిక్స్ గృహోపకరణాల విక్రయశాలలను నిర్వహిస్తున్న ఎలక్ట్రానిక్స్ మార్ట్ ఇండియా లిమిటెడ్ ఐపిఒ మంగళవారం ప్రారంభమైంది. శుక్రవారం ముగియనుంది. ఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా దాదాపు రూ.500 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇష్యూ ద్వారా వచ్చిన నిధుల్లో రూ.111.44 కోట్లు మూలధన వ్యయాలకు, రూ.220 కోట్లు వర్కింగ్ కేపిటల్ అవసరాలకు ఎలక్ట్రానిక్స్ మార్ట్ వినియోగించుకుంది. రూ.55 కోట్ల రుణభారాన్ని తగ్గించుకోనుంది. ఆనంద్ రాఠి అడ్వైజర్స్, ఐఐఎఫ్‌ఎల్ సెక్యూరిటీస్, జెఎం ఫైనాన్షియల్ ఈ ఐపిఒకు లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తు న్నాయి.

## వాణిజ్యం

# మీలో ఈ క్వాలిటీస్ ఉంటే ఆపిల్ ఉద్యోగం మీదే!

**ముంబై, అక్టోబరు 4:** ఆపిల్ సిఇఒ టిమ్ కుక్ ఇటీవల ఇటాలియన్ విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవ వేడుకకు అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆపిల్ విజయం కంపెనీ సంస్కృతితో ముడిపడి ఉందని అన్నారు. కంపెనీ నియమించుకునే నిపుణుల గురించి కూడా మాట్లాడారు. నియామక సమయంలో నాలుగు క్వాలిటీలను గమనిస్తున్నట్లు టిమ్ కుక్ తెలిపారు. ఆపిల్ ఉద్యోగులను నియమించుకునేటప్పుడు మొదట సహకరించే సామర్థ్యాన్ని గుర్తిస్తామని అన్నారు. రెండోది ఆలోచనను పంచుకున్నప్పుడు దానిని మెరుగు పరిచేందుకు ఆలోచించడాన్ని పరిగణలోకి తీసుకుంటామని అన్నారు. ఆ తర్వాత ఉద్యోగిలోని క్రియేటివిటీ, క్యూరియాసిటీలకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. పాత ఆలోచనలను మెరుగు పరచడానికి, కొత్త ఆలోచనలతో ముందుకు రావడానికి ఉద్యోగికి సహకారం, సృజనాత్మకత,ఉత్సుకత చాలా అవసరమైన లక్షణాలని టిమ్ కుక్ అభిప్రాయపడ్డారు. చివరగా ఉద్యోగికి అవసరమైన నాలుగో లక్షణం నైపుణ్యం అని అన్నారు. సిబ్బందిలోని ఈ లక్షణాలు ప్రతిష్టాత్మకమైన, సపోర్టివ్ వర్క్ కల్చర్‌కు కీలకమ న్నారు. ప్రపంచవ్యాప్తంగా చాలా మంది ఆపిల్ కంపెనీలో ఉద్యోగం చేయాలని ప్రయత్నిస్తుంటారు. అయితే అంతర్జాతీయ వృద్ధి మందగమనం కారణంగా ఇటీవలి కాలంలో కంపెనీ నియామకాలను తగ్గించింది. ఇతర టెక్ కంపెనీలు కూడా ఇదే పద్ధతిని పాటిస్తున్నాయి. తాజాగా ఆగస్టు నెలలో కంపెనీ చరాలా మంది కాంట్రాక్ట్ ఆధారిత రిక్రూటర్‌లను తొలగించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.